# లోకల్ గైడ్
జాతీయ దినపత్రిక
LOCAL NEWS GOBAL FOCUS
LGTV
తెలంగాణ www.localguidenews.com RNI No:APBIL/2013/50718 ఆంధ్రప్రదేశ్

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 12, | సంచిక 294, | పేజీలు -12 | శనివారం - 30 - ఆగష్టు - 2025 | వెల రూ.2/-

PUBLISHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal,




## జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే: టోక్యోలో మోదీ

టోక్యోలో ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగం



2లో

ప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపే చూస్తోందన్న ప్రధాని

త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ధీమా

## రామసేతుకు జాతీయ హోదా

కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు



2లో

- రామసేతుకు జాతీయ హోదాపై సుబ్రహ్మణ్యస్వామి పిటిషన్
- విచారణకు స్వీకరించిన సుప్రీంకోర్టు
- కేంద్ర సాంస్కృతిక శాఖ, పురావస్తు శాఖకు నోటీసులు
- తన విజ్ఞప్తిపై కేంద్రం నిర్ణయం తీసుకోవడం లేదని స్వామి ఆరోపణ

## నేతాజీ అస్థికలను భారత్‌కు తీసుకురావాలని ప్రధానికి అనితా బోస్ విజ్ఞప్తి

నాకు వయసు మీద పడుతోంది.. ఆ సమస్యకు ముగింపు పలకండి



2లో

జపాన్ లో ఉన్న మోదీకి సుభాష్ చంద్రబోస్ కుమార్తె విన్నపం

మోదీ జపాన్ పర్యటన నేపథ్యంలో అనితా బోస్ అభ్యర్థన

## హైడ్రా పనితీరుపై హైకోర్టు ప్రశంసల వర్షం

రాంనగర్‌లో రోడ్డును ఆక్రమించి కట్టిన వాణిజ్య భవనం కూల్చివేత

కూల్చివేతపై బిల్డర్ పిటిషన్.. విచారణలో కోర్టు కీలక వ్యాఖ్యలు

అక్రమ కట్టడాల తొలగింపులో హైడ్రా సేవలు అవసరమన్న న్యాయస్థానం

ప్రజా ప్రయోజనాలకే పెద్దపీట వేయాలని స్పష్టం చేసిన హైకోర్టు

హైదరాబాద్: నగరంలో రోడ్లపై ట్రాఫిక్‌కు అడ్డంకిగా ఉన్న అక్రమ కట్టడాలను తొలగించడంలో హైదరాబాద్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (హైడ్రా) కీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ హైకోర్టు ప్రశంసించింది. హైదరాబాద్‌ను పర్యావరణ మిగతా.. 2లో



# ప్రతిపక్ష నేతగా దూసుకెళుతున్న రాహుల్..

## ఇండియా టుడే సర్వేలో స్పష్టమైన ఆధిక్యం!

- ★ ప్రతిపక్ష కూటమికి నాయకుడిగా రాహుల్ గాంధీకే ప్రజా మద్దతు
- ★ ఇండియా టుడే-సీఓటర్ 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలో వెల్లడి
- ★ రాహుల్‌కు 28.2 శాతం మంది ఓటు, రెండో స్థానంలో మమతా బెనర్జీ
- ★ లోక్‌సభ ప్రతిపక్ష నేతగా రాహుల్ పనితీరు మెరుగుపడిందని వెల్లడి
- ★ ఆయన పనితీరు 'అద్భుతం' అన్న వారి సంఖ్య 28 శాతానికి పెరుగుదల
- ★ గత సర్వేతో పోలిస్తే రాహుల్‌పై వ్యతిరేకత గణనీయంగా తగ్గుదల






ఢిల్లీ: కేంద్రంలోని మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రతిపక్ష కూటమికి నాయకత్వం వహించడానికి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీయే అత్యంత సమర్థుడని తాజా సర్వేలో వెల్లడైంది. ఇండియా టుడే-సీఓటర్ నిర్వహించిన 'మూడ్ ఆఫ్ ది నేషన్' సర్వేలో అత్యధిక మంది ప్రజలు రాహుల్ వైపే మొగ్గు చూపారు. ప్రతిపక్షాలను సమర్థంగా నడిపించగల నేత ఎవరనే ప్రశ్నకు, సర్వేలో పాల్గొన్న వారిలో 28.2 శాతం మంది రాహుల్ గాంధీకి మద్దతు తెలిపారు. ఈ సర్వేలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ 7.7 శాతం ఓట్లతో మిగతా.. 2లో



2లో

## హైదరాబాద్‌లో సముద్రతీరం..

### 35 ఎకరాల్లో అద్భుత నిర్మాణం!

- రూపుదిద్దుకోనున్న ఆర్టిఫిషియల్ బీచ్
- రంగారెడ్డి జిల్లా కొత్వాల్‌గూడలో 35 ఎకరాల్లో నిర్మాణం
- రూ. 225 కోట్ల భారీ బడ్జెట్‌తో ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు
- డిసెంబర్ నుంచే పనులు ప్రారంభించే అవకాశం
- ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో అభివృద్ధి పనులు

## అల్పపీడనంకు అనుబంధంగా ఆవర్తనం..

ఏపీ, తెలంగాణకు మరో వారం రోజులపాటు భారీ వర్షాలే

ఛత్తీస్‌గఢ్‌లో అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా వర్షాలు



2లో

ఏపీలోని 6 ప్రధాన పోర్టుల్లో మూడో ప్రమాద సిగ్నల్ జారీ

ఉత్తర తెలంగాణ జిల్లాల్లో కుండపోత వానల అంచనా



## రేవంత్ రెడ్డిని కలిసి, కీలక విన్నపం చేసిన ఒవైసీ సోదరులు

- మిలాద్-ఉన్-నబీ వేడుకలపై సీఎంకు వినతిపత్రం అందజేత
- ప్రాచీన మసీదులు, దర్గాల అలంకరణకు ఉచిత విద్యుత్ కోరిన నేతలు
- సెప్టెంబర్ 14న రాష్ట్రవ్యాప్తంగా జులూస్‌కు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ సమావేశంలో, మిగతా.. 2లో



2లో

## ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉంది

- రుషికొండ ప్యాలెస్ లో బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లు చూసి విస్తుపోయిన పవన్ కల్యాణ్
- విశాఖ పర్యటనలో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండ ప్యాలెస్ ను పరిశీలించిన వైనం

### 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల

## ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

రాష్ట్ర ప్రగతిలో సీఏలు మార్గదర్శకులు కావాలి

రాష్ట్ర అభివృద్ధిలో చార్టర్డ్ అకౌంటెంట్లు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని వ్యాఖ్య

ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణకే కట్టుబడి ఉన్నాం

భోగాపురం ఎయిర్‌పోర్ట్‌తో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారతాయని వెల్లడి

విశాఖకు గూగుల్, టీసీఎస్ వంటి దిగ్గజ సంస్థలు వస్తున్నాయన్న మంత్రి

అమరావతి: 2047 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఈ బృహత్తర ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు (సీఏలు) కేవలం భాగస్వాములుగా కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. మిగతా.. 2లో



## మరావతి మీదుగా బుల్లెట్ రైలు..

### తెలుగు రాష్ట్రాల్లో రెండు కీలక కారిడార్లకు ఆమోదం!

ఏపీ మీదుగా రెండు బుల్లెట్ రైలు కారిడార్లకు ప్రాథమిక ఆమోదం

హైదరాబాద్-చెన్నై మార్గం రాజధాని అమరావతి మీదుగా నిర్మాణం



2లో

రాయలసీమ జిల్లాల గుండా హైదరాబాద్-బెంగళూరు మరో కారిడార్

సీమ కారిడార్‌లో కర్నూలు, అనంతపురం సహా 6 స్టేషన్లు

ప్రధాన నగరాల మధ్య భారీగా తగ్గనున్న ప్రయాణ సమయం

## ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఏపీకి

# లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యం

- ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సదస్సులో పాల్గొన్న సీఎం చంద్రబాబు
- దేశానికి ఫుడ్ కేపిటల్, ఆక్వా హబ్‌గా ఆంధ్రప్రదేశ్ ఉండాలన్న ముఖ్యమంత్రి
- రూ. 200 కోట్లు దాటిన ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇస్తామని వెల్లడి
- 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ప్రణాళిక చేస్తున్నామన్న సీఎం
- 'వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్' కింద ముందుకు రావాలని యువతకు పిలుపు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలబెట్టేందుకు పటిష్ఠమైన ప్రణాళికతో ముందుకెళ్తున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. రాబోయే ఐదేళ్లలో ఈ రంగంలో ఏకంగా లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన ప్రకటించారు. విశాఖలో జరిగిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సదస్సులో పాల్గొన్న ఆయన, రాష్ట్రంలో ఉన్న అపార అవకాశాలు, ప్రభుత్వ పాలసీల గురించి వివరించారు. ప్రస్తుతం దేశ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ 9 శాతం మిగతా.. 2లో

## అన్ని ఆధారాలున్నా దోషులకు శిక్ష పడటం లేదు

జగన్ కోసమే మోదీ సీబీఐ గొంతు నొక్కారు



2లో

వివేకా హత్య కేసుపై వైఎస్ షర్మిల సంచలన వ్యాఖ్యలు

మోదీకి జగన్ దత్తపుత్రుడంటూ తీవ్ర విమర్శలు

## మరావతి మీదుగా బుల్లెట్ రైలు..
# తెలుగు రాష్ట్రాల్లో రెండు కీలక కారిడార్లకు ఆమోదం!
### ఏపీ మీదుగా రెండు బుల్లెట్ రైలు కారిడార్లకు ప్రాథమిక ఆమోదం

అమరావతి/హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్‌లో బుల్లెట్ రైలు పరుగులు పెట్టేందుకు మార్గం సుగమమైంది. రాష్ట్రంలోని కీలక ప్రాంతాల మీదుగా రెండు హై-స్పీడ్ రైల్ కారిడార్ల నిర్మాణానికి కేంద్రం ప్రాథమికంగా ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతి మీదుగా హైదరాబాద్-చెన్నై కారిడార్, రాయలసీమ జిల్లాల గుండా హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌లను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులతో రాష్ట్ర రవాణా వ్యవస్థ రూపురేఖలు పూర్తిగా మారనున్నాయని అంచనా వేస్తున్నారు.

రాజధానిని తాకనున్న హైదరాబాద్-చెన్నై మార్గం

హైదరాబాద్-చెన్నై మధ్య నిర్మించే బుల్లెట్ రైలు మార్గం రాజధాని అమరావతి (సీఆర్‌డీఏ) మీదుగా వెళ్లనుంది. మొత్తం 744.5 కిలోమీటర్ల పొడవైన ఈ అలైన్‌మెంట్‌కు ప్రాథమిక ఆమోదం లభించింది. ఈ కారిడార్‌లో ఆంధ్రప్రదేశ్‌లోనే అత్యధికంగా 448.11 కిలోమీటర్ల మేర ట్రాక్ ఉంటుంది. ఏపీ పరిధిలో అమరావతి, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, నాయుడుపేట, తడ వద్ద మొత్తం ఎనిమిది స్టేషన్లను నిర్మించనున్నారు. తెలంగాణలో ఆరు స్టేషన్లు ఉంటాయి. ఈ మార్గం శంషాబాద్ నుంచి నార్కట్‌పల్లి, సూర్యాపేట, ఖమ్మం మీదుగా ఏపీలోకి ప్రవేశించి సీఆర్‌డీఏ గుండా వెళ్తుంది.

రాయలసీమ మీదుగా బెంగళూరుకు బుల్లెట్ ప్రయాణం

మరోవైపు, రాయలసీమ వాసులకు ప్రయోజనం చేకూర్చేలా హైదరాబాద్-బెంగళూరు కారిడార్‌ను రూపొందించారు. 576.6 కిలోమీటర్ల పొడవైన ఈ మార్గం ఎక్కువగా ప్రస్తుత జాతీయ రహదారికి సమాంతరంగా సాగుతుంది. ఈ మార్గంలో ఏపీ పరిధిలో కర్నూలు, డోన్, గుత్తి, అనంతపురం, హిందూపురం స్టేషన్లతో పాటు, కియా పరిశ్రమను దృష్టిలో ఉంచుకుని శ్రీ సత్యసాయి జిల్లా దుద్దేబండ వద్ద మరో స్టేషన్‌ను ప్రతిపాదించారు. ఈ కారిడార్‌లో ఏపీలో 263.3 కిలోమీటర్ల మేర రైలు మార్గం ఉంటుంది. ఈ రెండు కారిడార్లు పూర్తికావడంతో పాటు, ఇప్పటికే ప్రతిపాదనలో ఉన్న బెంగళూరు-చెన్నై ప్రాజెక్టు కూడా అందుబాటులోకి వస్తే... హైదరాబాద్, అమరావతి, చెన్నై, బెంగళూరు నగరాల మధ్య ఒక బుల్లెట్ రైలు చతుర్భుజి ఏర్పడుతుంది. దీనివల్ల ఈ మహానగరాల మధ్య ప్రయాణ సమయం కేవలం ఒకటి రెండు గంటలకు తగ్గిపోనుంది. ఇది వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని నిపుణులు భావిస్తున్నారు.

# ఈ ప్యాలెస్ పై అసెంబ్లీలో చర్చ జరగాల్సిన అవసరం ఉంది

అమరావతి: జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గత ప్రభుత్వ హయాంలో రుషికొండపై నిర్మించిన ప్యాలెస్ ను పరిశీలించి తీవ్ర ఆశ్చర్యం వ్యక్తం చేశారు. విశాఖపట్నం పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్... మంత్రులు, జనసేన ఎమ్మెల్యేలతో కలిసి రుషికొండకు చేరుకున్నారు. భవనాల లోపల ఉన్న అత్యంత విలాసవంతమైన బెడ్ రూమ్‌లు, బాత్ రూమ్‌లను చూసి విస్తుపోయారు. ప్రజాధనంతో ఇలాంటి ప్యాలెస్ లు అవసరమా? అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ రుషికొండ ప్రస్తుత ఆర్థిక పరిస్థితిని పవన్ కల్యాణ్‌కు వివరించారు. గతంలో ఇక్కడ హరిత రిసార్ట్స్ ఉన్నప్పుడు ప్రభుత్వానికి ఏటా సుమారు ఏడు కోట్ల రూపాయల ఆదాయం వచ్చేదని తెలిపారు. కానీ, ఇప్పుడు ఈ కొత్త భవనాల నిర్వహణకే దాదాపు కోటి రూపాయల బిల్లులు బకాయి పడిన దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ భవనాల నిర్మాణంపై ఇప్పటికే గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు నడుస్తోందని అధికారులు పవన్‌కు తెలిపారు. పరిస్థితిని సమీక్షించిన అనంతరం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ "ప్రకృతితో పెట్టుకుంటే ఉన్నది కూడా పోతుంది" అని వ్యాఖ్యానించారు. రుషికొండ భవనాల నిర్మాణం, ఖర్చు, పర్యావరణ విధ్వంసం వంటి అన్ని అంశాలపై శాసనసభ వేదికగా చర్చ జరగాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఈ నిర్మాణాలను పరిశీలించడానికి ప్రయత్నిస్తే పోలీసులు అడ్డుకున్నారని గుర్తుచేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా, వాస్తవ పరిస్థితులను ప్రజల ముందు ఉంచేందుకు వచ్చానని తెలిపారు. పాడైపోతున్న భవనాలకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

# అన్ని ఆధారాలున్నా దోషులకు శిక్ష పడటం లేదు

అమరావతి: తన చిన్నాన్న, మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు విషయంలో ఏపీ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిల సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి జగన్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రధాని మోదీకి జగన్ దత్తపుత్రుడని, అందుకే జగన్‌ను, ఆయన సోదరుడు అవినాశ్ రెడ్డిని కాపాడటం కోసం మోదీ సీబీఐ గొంతు నొక్కుతున్నారని ఆరోపించారు. వివేకా హత్య కేసు దర్యాప్తును ప్రస్తావిస్తూ, ఈ కేసులో మళ్లీ విచారణ ఎందుకు చేపట్టరని ప్రభుత్వాన్ని షర్మిల సూటిగా ప్రశ్నించారు. "వై నాట్?" అంటూ నిలదీశారు. ఇన్నేళ్లుగా న్యాయం కోసం పోరాటం చేస్తున్నా ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. వివేకా కుమార్తె సునీత చేస్తున్న పోరాటంలో పూర్తి న్యాయం ఉందని, ఆమెకు తన మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ పనితీరుపై షర్మిల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "సీబీఐ అనేది మోదీ చేతిలో ఒక కీలుబొమ్మగా మారిపోయింది. నిజంగా సీబీఐ చిత్తశుద్ధితో పనిచేసి ఉంటే ఈపాటికే దోషులకు శిక్ష పడేది" అని అన్నారు. హత్య జరిగినప్పుడు సంఘటనా స్థలంలో అవినాశ్ రెడ్డి ఉన్నారని చెప్పడానికి గూగుల్ మ్యాప్ లొకేషన్లతో సహా బలమైన ఆధారాలు ఉన్నాయని గుర్తుచేశారు. ఇన్ని సాక్ష్యాధారాలు ఉన్నప్పటికీ, అవినాశ్ రెడ్డిని కాపాడటానికే దర్యాప్తును నీరుగారుస్తున్నారని ఆమె ఆరోపించారు. సీబీఐ దర్యాప్తు సరిగ్గా జరగడం లేదని సునీత చేస్తున్న ఆరోపణల్లో నిజం ఉందని షర్మిల పేర్కొన్నారు.

# హైడ్రా పనితీరుపై హైకోర్టు ప్రశంసల వర్షం

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్‌ను పర్యావరణ అనుకూల నగరంగా తీర్చిదిద్దేందుకు హైడ్రా చేస్తున్న కృషిని అభినందించింది. అక్రమ నిర్మాణాల తొలగింపు విషయంలో హైడ్రా సేవలు ఎంతో అవసరమని జస్టిస్ బి. విజయ్‌సేన్‌రెడ్డి నేతృత్వంలోని ధర్మాసనం గురువారం అభిప్రాయపడింది. హైదరాబాద్‌లోని రాంనగర్ మణెమ్మ వీధిలో రోడ్డును ఆక్రమించి ఒక వాణిజ్య సముదాయాన్ని నిర్మించారు. దీనిపై స్థానిక రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ జీహెచ్‌ఎంసీకి ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదుపై స్పందించిన జీహెచ్‌ఎంసీ, హైడ్రా సహకారం తీసుకుంది. జమిస్తాన్‌పూర్ రాంనగర్ క్రాస్‌రోడ్ వద్ద రోడ్డుపై అక్రమంగా నిర్మించిన ఆ వాణిజ్య భవనాన్ని అధికారులు తొలగించారు. దీంతో రాంనగర్ ప్రధాన రహదారికి అడ్డంకి తొలగిపోయింది. అయితే, తన భవనాన్ని కూల్చివేయడాన్ని సవాలు చేస్తూ ఆ వాణిజ్య సముదాయ నిర్మాణదారు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ సందర్భంగా ధర్మాసనం పై వ్యాఖ్యలు చేసింది. ప్రైవేటు ప్రయోజనాల కంటే ప్రజా ప్రయోజనాలకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసులో తదుపరి విచారణను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది.

# ఫుడ్ ప్రాసెసింగ్‌లో ఏపీకి లక్ష కోట్ల పెట్టుబడులే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ప్రస్తుతం దేశ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ఆంధ్రప్రదేశ్ 9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర జీఎస్‌డీపీలో వ్యవసాయ, అనుబంధ రంగాల వాటా 35 శాతంగా ఉందని, ఇది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తోందని అన్నారు. ఇప్పటికే 'ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియా'గా పేరుగాంచిన ఏపీ, దేశానికే 'ఆక్వా హబ్'గా కూడా నిలుస్తోందని ఆయన గుర్తుచేశారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు తమ ప్రభుత్వం 'ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0'ను అమలు చేస్తోందని చంద్రబాబు వివరించారు. రూ. 200 కోట్లకు పైబడిన పెట్టుబడులను 'మెగా ప్రాజెక్టు'లుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లోనూ పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేసి, పరిశ్రమలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటికే 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్ సామర్థ్యం ఉందని పేర్కొన్నారు. కేవలం పెట్టుబడులే కాకుండా, ఆవిష్కరణలకు కూడా పెద్దపీట వేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అగ్రిటెక్ రంగంలో బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో, ఆవిష్కరణల కోసం రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో కలిసి పనిచేయనున్నట్లు వెల్లడించారు. 'వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్' కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తి సహకారం అందిస్తాయని భరోసా ఇచ్చారు. మారుతున్న ప్రజల ఆహారపు అలవాట్లను అందిపుచ్చుకుంటూ, ప్రపంచస్థాయి బ్రాండ్లను భారతదేశం నుంచి తయారు చేయాలన్నదే తమ ఆశయమని చంద్రబాబు పేర్కొన్నారు. వ్యవసాయాన్ని లాభదాయకంగా, సుస్థిరంగా మార్చడమే తన లక్ష్యమని పునరుద్ఘాటించారు. అమరావతిలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఏపీ చాప్టర్ ఏర్పాటు కానుండటం సంతోషకరమని అన్నారు.

## 2047 నాటికి 2.4 ట్రిలియన్ డాలర్ల
# ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. విశాఖపట్నంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా (ఐసీఏఐ) నిర్వహించిన 'అర్థసమృద్ధి%-%2025' సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జ్ఞాన ఆధారిత ఆర్థిక వ్యవస్థను నిర్మించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ తెలిపారు. సీఏలు కేవలం ఖాతా పుస్తకాలు సరిచూసే ఆడిటర్లు మాత్రమే కాదని, బాధ్యతకు, జవాబుదారీతనానికి ప్రతిరూపాలని అన్నారు. రాష్ట్రాభివృద్ధికి బ్రాండ్ అంబాసడర్లుగా మారి, ప్రభుత్వ విధానాల రూపకల్పనలో నైతిక సలహాలు అందించాలని కోరారు. విశాఖపట్నంలో అకౌంటింగ్, ఆడిటింగ్ రంగంలో ఒక 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటుకు ఐసీఏఐ చొరవ చూపాలని సూచించారు.

ఒకే రాజధాని.. ప్రాంతీయ అభివృద్ధి

'ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ' అనే నినాదంతో తాము ముందుకెళ్తున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేశామని వివరించారు. అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో పునరుత్పాదక ఇంధనం, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ఉత్తరాంధ్రలో ఐటీ, ఫార్మా రంగాలకు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. మరో ఏడాదిలో భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తయితే విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల స్వరూపం పూర్తిగా మారిపోతుందని ధీమా వ్యక్తం చేశారు.

పాలనలో సాంకేతికతకు పెద్దపీట

పరిపాలనలో కృత్రిమ మేధస్సు (ఏఐ) వినియోగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని మంత్రి తెలిపారు. ఏఐ ఆధారిత పాలన ద్వారా ప్రజలకు మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్‌తో ఒప్పందం చేసుకున్నామన్నారు. ఇప్పటికే 'మనమిత్ర' ద్వారా 700 రకాల పౌర సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నామని గుర్తుచేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ విధానాల వల్లే గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి దిగ్గజ సంస్థలు విశాఖకు వస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, ఐసీఏఐ ఉపాధ్యక్షుడు ప్రసన్నకుమార్, ఇతర ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

# ప్రతిపక్ష నేతగా దూసుకెళుతున్న రాహుల్..

మొదటి పేజీ తరువాయి



ఈ సర్వేలో తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) అధినేత్రి మమతా బెనర్జీ 7.7 శాతం ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. ఆ తర్వాత సమాజ్‌వాదీ పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ (6.7 శాతం), ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ (6.4శాతం), కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ (4.4 శాతం) వరుస స్థానాల్లో ఉన్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన సర్వేతో పోలిస్తే రాహుల్ గాంధీ ఆదరణ పెరగడం గమనార్హం. అప్పుడు ఆయనకు 23.9 శాతం మద్దతు లభించగా, ఇప్పుడు అది 28.2 శాతానికి చేరింది. అయితే, గత ఏడాది ఆగస్టులో వచ్చిన 32.3 శాతంతో పోలిస్తే ఇది కొంత తక్కువే.

ప్రతిపక్ష నేతగా పనితీరు మెరుగుదల

లోక్‌సభ ప్రతిపక్ష నేతగా రాహుల్ గాంధీ పనితీరుపై కూడా ప్రజల అభిప్రాయం సానుకూలంగా ఉన్నట్లు సర్వేలో తేలింది. ఆయన పనితీరు 'అద్భుతంగా' ఉందని చెప్పిన వారి సంఖ్య ఫిబ్రవరిలో 25 శాతం ఉండగా, ఇప్పుడు 28 శాతానికి పెరిగింది. అదే సమయంలో, ఆయన పనితీరు 'బాగాలేదు' (పూర్) అని చెప్పిన వారి సంఖ్య 27 శాతం నుంచి 15 శాతానికి గణనీయంగా తగ్గింది. మరో 22 శాతం మంది 'బాగుంది' అని, 16 శాతం మంది 'సాధారణం' అని అభిప్రాయపడ్డారు. ఇండియా టుడే-సీఓటర్ ఈ సర్వేను 2025, జులై 1 నుంచి ఆగస్టు 14 మధ్య దేశవ్యాప్తంగా అన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లో నిర్వహించింది. మొత్తం 2,06,826 మంది అభిప్రాయాలను సేకరించి ఈ నివేదికను రూపొందించింది.

# జపాన్, భారత్ కలిస్తే అద్భుతాలే: టోక్యోలో మోదీ

ఢిల్లీ: భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవలం వ్యూహాత్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఈ రెండు దేశాల కలయిక ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు. సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమాలు చేపట్టింది. జపాన్ సాంకేతికత, భారత ప్రతిభావంతుల మేధస్సు కలిస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించవచ్చు" అని మోదీ తెలిపారు. ఈ రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఉమ్మడి శ్రేయస్సుగా మారాయని, జపాన్ వ్యాపారాలకు భారత్ ఒక మంచి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

# రామసేతుకు జాతీయ హోదా
## కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు

ఢిల్లీ: రామసేతువును జాతీయ వారసత్వ కట్టడంగా ప్రకటించాలన్న డిమాండ్‌పై సుప్రీంకోర్టు కీలక ముందడుగు వేసింది. ఈ అంశంపై బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్యస్వామి దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం, కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. నిర్దిష్ట సమయంలోగా దీనిపై నిర్ణయం తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించాలని కోరుతూ స్వామి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టింది. కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ, భారత పురావస్తు శాఖ (ఏఎస్ఐ) డైరెక్టర్, ఏఎస్ఐ తమిళనాడు ప్రాంతీయ డైరెక్టర్ ఈ నోటీసులకు సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. స్వామి తరపున సీనియర్ న్యాయవాది విభా దత్తా మఖిజా, న్యాయవాది సత్య సబర్వాల్ వాదనలు వినిపించారు. రామసేతువును జాతీయ స్మారక చిహ్నంగా ప్రకటించే విషయంలో తన విజ్ఞప్తిపై కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని సుబ్రహ్మణ్యస్వామి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రామసేతువుకు సంబంధించిన మతపరమైన, చారిత్రక ప్రాముఖ్యతను గుర్తించి, దాని పరిరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు. ఈ విషయంపై గత ఏడాది జనవరిలోనే సుప్రీంకోర్టును ఆశ్రయించగా, ప్రభుత్వానికి మరిన్ని పత్రాలు సమర్పించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. అయినా ప్రభుత్వం స్పందించకపోవడంతో, మే 13న మళ్లీ కేంద్ర సాంస్కృతిక మంత్రికి విజ్ఞప్తి చేసి, తాజాగా సుప్రీంకోర్టులో ఈ పిటిషన్ వేశారు.

## నేతాజీ అస్థికలను భారత్‌కు తీసుకురావాలని
# ప్రధానికి అనితా బోస్ విజ్ఞప్తి

ఢిల్లీ: స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అస్థికలను భారతదేశానికి తీసుకురావాలని ఆయన కుమార్తె అనితా బోస్ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞప్తి చేశారు. ప్రధాని మోదీ ప్రస్తుతం జపాన్ పర్యటనలో ఉన్న నేపథ్యంలో ఆమె ఈ అభ్యర్థన చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. తన వయసు మీద పడుతున్నందున, ఈ సమస్యకు త్వరగా ఒక ముగింపు పలకాలని ఆమె విన్నవించారు. ప్రస్తుతం జర్మనీలో నివసిస్తున్న 82 ఏళ్ల అనితా బోస్ ఈరోజు ఓ జాతీయ మీడియా సంస్థతో మాట్లాడారు. ప్రధాని మోదీతో నేరుగా మాట్లాడే అవకాశం లభిస్తే, తన తండ్రి అస్థికలను స్వదేశానికి తీసుకురావాలని కచ్చితంగా కోరతానని ఆమె స్పష్టం చేశారు. "గతంలో పీవీ నరసింహారావు ప్రభుత్వం నా తండ్రి అస్థికలను తీసుకురావడానికి ప్రయత్నించింది. ఆ ప్రయత్నాన్ని ఇప్పుడు మోదీ ప్రభుత్వం కొనసాగించాలి. నా వయసు రీత్యా ఈ విషయం నాకు మరింత అత్యవసరంగా మారింది" అని ఆమె భావోద్వేగంగా అన్నారు. "ఈ సమస్యకు ఒక ముగింపు కావాలని నేను కోరుకుంటున్నాను. ఈ బాధ్యతను నా కొడుక్కి వారసత్వంగా ఇవ్వాలని నేను అనుకోవడం లేదు" అని అనితా బోస్ చెప్పారు. ఇది కేవలం తన వ్యక్తిగత విషయం కాదని, తన తండ్రి యావత్ దేశానికి చెందిన వ్యక్తి అని ఆమె గుర్తుచేశారు. 1945 ఆగస్టు 18న తైవాన్‌లో జరిగిన విమాన ప్రమాదంలో నేతాజీ మరణించినట్లు పలు జాతీయ, అంతర్జాతీయ విచారణలు నిర్ధారించాయి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయన, అక్కడి సైనిక ఆసుపత్రిలో కన్నుమూశారని నివేదికలు తెలిపాయి. ఆయన అస్థికలను జపాన్‌లోని టోక్యోలో ఉన్న రెంకోజీ బౌద్ధ ఆలయంలోని ఒక కలశంలో భద్రపరిచినట్లు బలంగా విశ్వసిస్తున్నారు.

# హైదరాబాద్‌లో సముద్రతీరం..
## 35 ఎకరాల్లో అద్భుత నిర్మాణం!

హైదరాబాద్: భాగ్యనగర వాసులకు, పర్యాటకులకు శుభవార్త. సముద్రపు అలల సవ్వడి వినాలన్నా, ఇసుక తిన్నెలపై సేద తీరాలన్నా ఇకపై ఆంధ్రప్రదేశ్, తమిళనాడు వంటి పొరుగు రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. త్వరలోనే ఆ అద్భుతమైన అనుభూతిని హైదరాబాద్ నగరంలోనే పొందే అవకాశం కలగనుంది. భూపరివేష్టిత రాష్ట్రమైన తెలంగాణలో సముద్ర తీర లోటును తీర్చేందుకు ప్రభుత్వం ఒక భారీ ప్రాజెక్టుకు శ్రీకారం చుడుతోంది. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని కొత్వాల్‌గూడలో సుమారు 35 ఎకరాల విస్తీర్ణంలో ఒక కృత్రిమ సముద్ర తీరాన్ని (ఆర్టిఫిషియల్ బీచ్) నిర్మించబోతున్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 225 కోట్లు వెచ్చించనుంది. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో (పీపీపీ) చేపట్టనున్న ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు నిర్మాణ పనులు ఈ ఏడాది డిసెంబర్‌లోనే ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఈ ప్రాజెక్టులో కేవలం బీచ్ మాత్రమే కాకుండా పర్యాటకులను ఆకట్టుకునేలా అనేక ప్రత్యేకతలు ఉండనున్నాయి. చిన్నారులు, యువత కోసం స్పోర్ట్స్, వినోద కార్యక్రమాలు, పెద్దలు ప్రశాంతంగా గడిపేందుకు అనువైన వాతావరణం ఏర్పాటు చేయనున్నారు. ప్రాజెక్టులో భాగంగా పెద్ద సరస్సు, ఇసుక తిన్నెలు, వేవ్ పూల్స్, ఫౌంటెన్లు, లగ్జరీ హోటళ్లు, ఫ్లోటింగ్ విల్లాలు, ఫుడ్ కోర్టులు, థియేటర్లు, సైక్లింగ్ ట్రాక్‌లు వంటివి కూడా అభివృద్ధి చేయాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఈ ఆర్టిఫిషియల్ బీచ్ హైదరాబాద్ పర్యాటక రంగంలో ఒక సరికొత్త ఆకర్షణగా నిలవనుందని భావిస్తున్నారు.

# అల్పపీడనంకు అనుబంధంగా ఆవర్తనం..

హైదరాబాద్: తెలుగు రాష్ట్రాలను వర్షాలు ఇప్పట్లో వీడేలా కనిపించడం లేదు. ఛత్తీస్‌గఢ్ పరిసర ప్రాంతాల్లో కేంద్రీకృతమైన అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మరో వారం రోజుల పాటు వర్షాలు కొనసాగుతాయని వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. ఈ అల్పపీడనానికి అనుబంధంగా ఉపరితల ఆవర్తనం, రుతుపవన ద్రోణి కూడా కొనసాగుతుండటంతో పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. ఆంధ్రప్రదేశ్‌లోని ఆరు జిల్లాల్లో దీని ప్రభావం అధికంగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముందుజాగ్రత్త చర్యగా రాష్ట్రంలోని ఆరు ప్రధాన ఓడరేవుల్లో మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు గట్టిగా హెచ్చరించారు. మరోవైపు, తెలంగాణలోనూ వర్షాలు విస్తారంగా కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాలైన ఆదిలాబాద్, కొమురంభీం, మంచిర్యాల, భూపాలపల్లి, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో అతి భారీ వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో 20 సెంటీమీటర్ల వరకు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసింది.

# చంద్రబాబు మోసాలతో అక్క చెల్లెమ్మలకూ వెన్నుపోటు పొడిచారు

అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరోసారి తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. చంద్రబాబు మోసాలతో అక్కచెల్లెమ్మలకు వెన్నుపోటు పొడిచారని ఆరోపించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పేరిట హామీ ఇచ్చి, ఆ చిన్న హామీని కూడా చెప్పిన విధంగా అమలు చేయడం లేదని విమర్శించారు. ఎన్నికలకు ముందు సూపర్-6, సూపర్-7 అంటూ అద్భుత సన్నివేశాలతో సినిమాలు, సీరియళ్లను మించిన వీడియో ప్రకటనలతో మహిళలందరినీ నమ్మించారని దుయ్యబట్టారు. అధికారంలోకి వస్తే జూన్ నుంచే హామీలు అమలు చేస్తామని ఇంటింటా బాండ్లు పంచి, 14 నెలల పాటు ఆ ఊసే ఎత్తలేదని, తీరా ఇప్పుడు అతి చిన్న హామీ అయిన ఉచిత బస్సు ప్రయాణం కూడా అన్ని బస్సుల్లో కాదని, కొన్ని బస్సుల్లోనే ఉచితం అంటున్నారని విమర్శించారు. ఆ కొన్ని బస్సుల్లో కూడా సవాలక్ష ఆంక్షలు పెట్టారని, రాష్ట్రం అంతా కాకుండా కొన్ని చోట్లకే పరిమితం చేశారని విమర్శించారు. ఆర్టీసీలో 16 కేటగిరీల బస్సులు ఉంటే అందులో కేవలం 5 రకాల బస్సుల్లోనూ, మొత్తం 11,256 బస్సులు ఉంటే అందులో కేవలం 6,700 బస్సుల్లో మాత్రమే ఉచిత ప్రయాణాన్ని పరిమితం చేశారన్నారు. ఈ బస్సుల్లో కూడా ఆంక్షలు విధించారని, 1,560 ఎక్స్‌ప్రెస్ బస్సులు ఉంటే, అందులో 950 నాన్ స్టాప్ బస్సులకు ఈ పథకం వర్తించదంటూ ఏకంగా బోర్డులు పెడుతున్నారని ఆరోపించారు. ఇది అక్కచెల్లెమ్మలకు చేసిన మోసం కాదా? దగా కాదా? అని జగన్ నిలదీశారు.



చంద్రబాబు ఇంత మోసం చేసి కూడా చేస్తున్న ప్రచారాలు చూస్తుంటే విడ్డూరంగా ఉన్నాయని జగన్ అన్నారు. బస్సు ఎక్కితే చాలు మహిళలంతా లక్షాధికారులు అయిపోయినట్టుగా ఆయన చేస్తున్న ప్రకటనలు విని మహిళలంతా నివ్వెరపోతున్నారని తెలిపారు. 2014-19 మధ్య డ్వాక్రా రుణాల మాఫీ పేరిట మాయ చేసి, చివరికి వడ్డీ సైతం ఎగరగొట్టి, తర్వాత వెన్నుపోటు పొడిచిన రోజులను కూడా మహిళలంతా మరోసారి గుర్తు చేసుకుంటున్నారని చెప్పారు. వైకాపా ఐదేళ్ల కాలంలో చేసిన మంచిని కూడా ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో దేశంలో తొలిసారిగా ప్రవేశపెట్టిన అమ్మఒడి పథకాన్ని మొదటి ఏడాది చంద్రబాబు ఎగ్గొట్టారని జగన్ ఆరోపించారు. ఒక్కో ఏడాది ఒక్కో పిల్లాడికి రెండేళ్లకు గాను రూ.30 వేలు ఇవ్వాల్సి ఉండగా రూ.13 వేలే ఇచ్చారని, చాలా మంది పిల్లలకు అది కూడా అందలేదని విమర్శించారు. మొత్తం 87 లక్షల మంది పిల్లలకు ఇవ్వాల్సి ఉంటే, 30 లక్షల మంది పిల్లలకు కోత పెట్టారని ఆరోపించారు. మహిళల స్వయం సాధికారత కోసం, వారి కాళ్ల మీద వారు నిలబడేలా తాము హామీ ఇచ్చిన విధంగా ఆసరా కింద రూ.25,571 కోట్లు వారి చేతికే అందించామని జగన్ అన్నారు. సున్నా వడ్డీ కింద మరో రూ.5 వేల కోట్లు అదనంగా ఇచ్చామని, ఇది గతంలో ఎప్పుడూ జరగలేదని తెలిపారు. మహిళల స్వయం ఉపాధి కోసం చేయూత కింద ప్రతి ఏటా ఆ అక్కచెల్లెమ్మలకు రూ.18,750 చొప్పున 33,14,901 మందికి రూ.19,189.59 కోట్లు నేరుగా వారి చేతికే ఇచ్చి, అముల్, పీ అండ్ జీ, హిందుస్థాన్ లీవర్, మహీంద్రా, ఐటీసీ లాంటి ప్రఖ్యాత సంస్థలను బ్యాంకులతో అనుసంధానం చేస్తూ, వారి కాళ్లమీద వాళ్లు నిలబడేలా ప్రోత్సహిస్తూ, బ్రహ్మాండంగా అమలు చేశామని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కాపు నేస్తం కింద 4,62,878 మంది కాపు అక్కచెల్లెమ్మలకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున రూ.2,029 కోట్లు, మేనిఫెస్టోలో పెట్టకపోయినా అగ్రకులాల్లోని పేదలైన అక్కచెల్లెమ్మలకు ఒక్కొక్కరికి రూ.15 వేల చొప్పున ఈబీసీ నేస్తం కింద మరో 4,95,269 మందికి రూ.1,876 కోట్లు ఇచ్చామని తెలిపారు. 1.05 కోట్ల మంది మహిళలకు సున్నా వడ్డీ పథకాన్ని అమలు చేసి, డ్వాక్రా రుణాలపై వారు కట్టాల్సిన వడ్డీని తమ ప్రభుత్వమే భరిస్తూ రూ.4,969 కోట్లు చెల్లించామని తెలిపారు. 31 లక్షలకు పైగా ఇళ్ల పట్టాలు అక్కచెల్లెమ్మలకే ఇస్తూ వారి పేరు మీదే రిజిస్ట్రేషన్ చేశామని, ఇందులో ఏకంగా 22 లక్షల ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని జగన్ పేర్కొన్నారు. మహిళా సాధికారతలో తమ పరిపాలనా కాలం ఒక స్వర్ణయుగమని, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఒక గొప్ప అధ్యాయమని, తమ చిత్తశుద్ధికి నిదర్శనమని ఆయన అన్నారు. కొనసాగుతున్న ఈ పథకాలన్నింటినీ చంద్రబాబు నిర్దాక్షిణ్యంగా రద్దు చేసి, మహిళలను మళ్లీ పేదరికంలోకి నెట్టి, లక్షలాది కుటుంబాలను దెబ్బతీశారని జగన్ ఆరోపించారు. చేయకూడని ద్రోహం చేస్తూ, పైగా ఇచ్చిన అరకొర బస్సుల్లో ప్రయాణిస్తే లక్షాధికారులు అయిపోతారంటూ మోసపుచ్చే మాటలు మాట్లాడుతున్నారని, చంద్రబాబు చేస్తున్నది మోసం కాదా? దగా కాదా? అని ప్రశ్నించారు. అంతేకాదు, మీరు ఏడాదికి ఇస్తానన్న 3 ఉచిత సిలిండర్ల పథకం కూడా ఈ మాదిరిగానే అఘోరించిందని విమర్శించారు. గత ఏడాది మూడు సిలిండర్లకు గాను మీరు ఇచ్చింది ఒక్కటేనని, రాష్ట్రంలో 1.59 కోట్ల కనెక్షన్లు ఉంటే, ఏడాదికి మూడు సిలిండర్లకు గాను రూ.4,100 కోట్లు అవసరం అవుతాయని తెలిపారు. మొదటి ఏడాది ఇచ్చింది ఒక్క సిలిండర్ మాత్రమేనని, అది కూడా అందరికీ ఇవ్వలేదని, ఖర్చు చేసింది కూడా కేవలం రూ.764 కోట్లు మాత్రమేనని, మిగిలిన 2 సిలిండర్లు ఎగ్గొట్టారని ఆరోపించారు. ఇప్పుడు రెండో ఏడాది కూడా అదే పరిస్థితి నెలకొందని, మూడు సిలిండర్ల కోసం రూ.4,100 కోట్లకు గాను ఇప్పటికి ఇచ్చింది కేవలం రూ.747 కోట్లు మాత్రమేనని విమర్శించారు. ఇది మోసం కాదా? దగా కాదా? అని ప్రశ్నించారు. అందుకే బాబు ష్యూరిటీ... మోసం గ్యారెంటీ కార్యక్రమం వైకాపా నిర్వహిస్తోందని జగన్ అన్నారు.

# రేవంత్ రెడ్డిని కలిసి, కీలక విన్నపం చేసిన ఒవైసీ సోదరులు



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, ఆ పార్టీ శాసనసభాపక్ష నేత అక్బరుద్దీన్ ఒవైసీ భేటీ అయ్యారు. మర్యాదపూర్వకంగా జరిగిన ఈ సమావేశంలో, త్వరలో జరగనున్న మిలాద్-ఉన్-నబీ పర్వదినం ఏర్పాట్లకు సంబంధించి పలు కీలక విజ్ఞప్తులతో కూడిన వినతిపత్రాన్ని వారు సీఎంకు అందజేశారు. మర్కజీ మిలాద్ జులూస్ కమిటీ సభ్యులతో కలిసి సీఎంను కలిసిన ఒవైసీ సోదరులు, పండుగ సందర్భంగా ప్రభుత్వం తరపున సహకారం అందించాలని కోరారు. ముఖ్యంగా, హైదరాబాద్‌లోని ప్రాచీన మసీదులు, దర్గాలను విద్యుద్దీపాలతో అలంకరించేందుకు అవసరమైన విద్యుత్‌ను ఉచితంగా సరఫరా చేయాలని తమ వినతిపత్రంలో వారు విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా, రాష్ట్రవ్యాప్తంగా మిలాద్-ఉన్-నబీ జులూస్ (శోభాయాత్ర) శాంతియుతంగా నిర్వహించుకునేందుకు అవసరమైన అనుమతులు మంజూరు చేయాలని వారు ముఖ్యమంత్రిని కోరారు. కమిటీ సభ్యులు చేసిన విజ్ఞప్తుల పట్ల రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్టు సమాచారం.

## ఖిలా వరంగల్ తహసిల్దార్ ఇండ్లపై ఏసీబీ దాడులు

- ఏకకాలంలో హనుమకొండ, ఖమ్మం జిల్లా కేంద్రాలలో సోదాలు

- తహసిల్దార్ కార్యాలయంలోనూ తనిఖీలు నిర్వహిస్తున్న బృందాలు

- ఉమ్మడి వరంగల్ జిల్లా రెవెన్యూ శాఖలో కలకలం




వరంగల్ (లోకల్ గైడ్ ) : వరంగల్ జిల్లా ఖిలా వరంగల్ తహసిల్దార్ బండి నాగేశ్వరరావు ఇండ్లపై ఏసీబీ దాడులు నిర్వహిస్తోంది. హన్మకొండ లోని చైతన్యపురి, ఆయన స్వస్థలం ఖమ్మం జిల్లా కేంద్రంలోని ఇండ్లపై ఏకకాలంలో ఏసీబీ బృందాలు దాడులు నిర్వహించాయి. శుక్రవారం ఉదయం ఈ దాడులు మొదలుకగా ఖిలా వరంగల్ మండలం తహసిల్దార్ కార్యాలయంలోనూ సోదాల నిర్వహిస్తున్నారు. కార్యాలయంలోని సిబ్బందిని విచారించడంతోపాటు రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఉమ్మడి వరంగల్ జిల్లాలో సుదీర్ఘకాలంగా పనిచేస్తున్న బండి నాగేశ్వరరావు పై ఏసీబీ దాడులు నిర్వహించడం రెవిన్యూ శాఖలో కలకలం రేపుతుంది. ఖిలా వరంగల్ తాసిల్దార్ గా పనిచేస్తున్న బండి నాగేశ్వరరావు గతంలో హాసన్ పర్తి,కాజీపేట తాసిల్దార్ గాను పనిచేశారు ఏసీబీ తనిఖీలకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

## జలమయమైన పాలజ్ గణేష్ మందిరం
## వరద నీటితో నిండిపోయిన ఆలయ పరిసరాలు

దర్శనం కోసం పడరాని పాట్లు పడుతున్న భక్తజనం



నిర్మల్ : లోకల్ గైడ్ : భారీ వర్షాల నేపథ్యంలో మహారాష్ట్రంలోని పాలజ్ గణేష్ మందిరం జలమయమైంది. ఆలయ ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాలన్నీ వరద నీటితో నిండుకపోయాయి. మోకాలిలోతు కంటే పై బాగంలో వరద నీరు నిలిచిపోవడంతో భక్తులు అవస్థలు పడుతున్నారు. దర్శనం కోసం వేళ్లేందుకు గాను పడరాని పాట్లు పడుతున్నారు. శుక్రవారం వేకువ జామున పాలజ్ తో పాటు అక్కడి ప్రాంతంలో భారీ వర్షం కురిసింది. దీంతో ఆలయానికి ఎగువ భాగంలోనున్న కీని గుట్ట ప్రాంతం నుంచి వర్షపు నీరు ఉధృతితో పాలజ్ వైపు ప్రవహించింది. ఈ క్రమంలో లోతట్టు ప్రాంతంగానున్న పాలజ్ గణేష్ మందిరం వైపు అధిక మొత్తంలో వరద నీరు వచ్చి చేరింది. వరద నీరు ఆలయ పరిసరాలన్నింటిని ముంచెత్తింది. ఆలయ ప్రవేశ మార్గంతో పాటు ఇతర ప్రాంతాలన్నీ మోకాలిలోతు కంటే పై భాగంలో వదర నీరు నిలిచింది. దీంతో ఆలయంలోకి వెళ్లి పాలజ్ గణేషుని దర్శనం కోసం భక్తజనం పడుతున్న తిప్పలు వర్ణణాతీతంగా ఉన్నాయి. పిల్ల,పాపలు, వృద్ధులతో వచ్చిన భక్తులు ఆగచాట్ల పాలవుతున్నారు. ఇక అక్కడి వ్యాపారస్తులు తమ విక్రయ సామాగ్రి తడిసిపోకుండా,వరద నీటి ప్రవహంలో కొట్టుకపోకుండా కాపాడుకునేందుకు అవస్థలు పడుతున్నారు.



## భైంసా సబ్ డివిజన్ లోని పలు ప్రాంతాల్లో
## ముమ్మర సహాయక చర్యలు చేపడుతున్న నిర్మల్ పోలీసులు

బాసర గోదావరి నది ఘాట్ల వద్ద పోలీసుల నిరంతర గస్తీ

నీటి నిల్వలో చిక్కుకున్న ప్రజలను వేగంగా స్పందించి రక్షణ కల్పిస్తున్న పోలీసులు

24 గంటలు పోలీసు అధికారులు సిబ్బంది

, ప్రజల భద్రత కొరకు క్షేత్రస్థాయిలో పని చేయాలి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల



నిర్మల్ : లోకల్ గైడ్ : భైంసా సబ్ డివిజన్ పరిధిలోని బాసర నీట మునిగిన పలు ప్రాంతాలను జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల స్వయంగా పరిశీలించారు.ముఖ్యంగా బాసరలో గోదావరి నది తీరాన ఉన్న మూడు లాడ్జిల్లో ఇరుక్కున్న కుటుంబాలను, భక్తులను శుక్రవారం జిల్లా ఎస్పీ జానకి షర్మిల స్వయంగా ట్రాక్టర్ పై వెళ్లి పరామర్శించారు. వరదల వల్ల ఇండ్లలో ఇరుక్కున్న కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు లేవని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తక్షణ సహాయంగా ఆహారం, మంచినీటిని అందించాలని ఆదేశించారు. గోదావరి నది వద్ద గంగా పుత్రులు గజ ఈతగాళ్లు అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి సమయంలో సహాయం అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు.భారీ వర్షాల కారణంగా భైంసా సబ్ డివిజన్ ప్రాంతాలైన బాసర, తానూర్, భైంసా గ్రామీణ ప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలు నీటిలో మునిగిపోయాయి.ఎక్కడెక్కడ అయితే వర్షపు నీరు రోడ్ల మీదకు వచ్చిందో అక్కడ అంతా పోలీసులు ముమ్మర సహాయక చర్యలు చేపడుతున్నారు.ముఖ్యంగా బాసర లోని పలు ప్రాంతాల్లో వర్షపు నీటిలో చిక్కుకున్న వృద్ధులు, మహిళలు, చిన్నారులను సురక్షిత ప్రదేశాలకు తరలించి వారి ప్రాణాలను రక్షించారు. రోడ్లపై నిలిచిన నీటిలో వాహనదారులు సురక్షితంగా వెళ్లేలా మార్గనిర్దేశం చేశారు.అంతేకాక బాసర గోదావరి నది ఘాట్ల వద్ద వరద ప్రవాహం పెరుగుతున్న దృష్ట్యా పోలీసులు నిరంతర గస్తీ నిర్వహిస్తున్నారు. ఘాట్ వద్దకు వచ్చే ప్రజలను అప్రమత్తం చేస్తూ, భద్రత కోసం అవసరమైన సూచనలు అందిస్తున్నారు.వాహనదారులు పాదచారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న తరుణంలో నిర్మల్ పోలీసులు తక్షణమే రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు.అదే సమయంలో ట్రాఫిక్ స్తంభించకుండా అవసరమైన చోట ట్రాఫిక్ డైవర్షన్లు చేస్తున్నారు. ఈ సందర్భంగాజిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ ఆదేశాల మేరకు పోలీసులు 24 గంటలు క్షేత్రస్థాయిలో ప్రజలతోనే ఉంటూ, "ప్రజల భద్రతే లక్ష్యంగా సహాయక చర్యలు చేపట్టాలనిబు కోరారు.ఈ పర్యవేక్షణలో భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ ఐపిఎస్, ముధోల్ ఇన్స్పెక్టర్ మల్లేష్, ఎస్ఐ శ్రీనివాస్ ఉన్నారు.




## బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో
## ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు విస్తృత స్థాయి సమావేశం

-రాజకీయ వ్యూహారచన పై బిజెపి నేతలు మంతనాలు

-ప్రజా సమస్యల పరిష్కారమే బిజెపి ధ్యేయం



హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు అధ్యక్షతన బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో శాసనసభ, శాసనమండలి సభ్యుల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. పార్టీ శక్తి విస్తరణ, ప్రజా సమస్యలు, రాబోయే రాజకీయ వ్యూహారచనపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్, నిజామాబాద్, కరీంనగర్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ అంజిరెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా బీజేపీ శాసనసభ పక్ష నాయకులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, బీజేపీ శాసనమండలి పక్ష నాయకులు ఎవిఎన్ రెడ్డి, రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారి హాజరై ముఖ్యమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యేలు, ఎంఎల్సీ లు పాల్గొని తమ అభిప్రాయాల ను వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతం దిశగా, ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ కట్టుబడి ఉందని నేతలు ఈ సమావేశంలో స్పష్టం చేశారు.

## మిరియాల ప్రీతం
## ఆధ్వర్యంలో ఘనంగా వినాయక పూజలు



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): వినాయక చవితి సందర్భంగా చందానగర్ డివిజన్‌లోని రాజీవ్ నగర్ లో గణపతి పూజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, మిర్యాల రాఘవ చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ మిరియాల ప్రీతం దంపతుల ఆధ్వర్యంలో ఉత్సవాలు వైభవంగా జరిగాయి. ఉత్స వాలలో స్థానిక కాలనీ వాసులు, శ్రీ గంగమ్మతల్లి యూత్ అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందోత్సాహాలతో గణపతిని ఆరాధించారు. భక్తులు వినాయకుని ఆశీర్వాదం కోసం ప్రార్థనలు చేసి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ..గణపతి ఉత్సవాలు సమాజంలో ఐక్యత, సత్సంగం, సానుకూల ఆలోచనలను పెంపొందిస్తాయి. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా మట్టి విగ్రహాలను వినియోగించడం ఎంతో అవసరం అని, ఇది నీటి కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా, భవిష్యత్ తరాలకు శుభ్రమైన వాతావరణాన్ని అందిస్తుంది అని అన్నారు.ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు మిరియాల ప్రీతం దంపతుల సేవా భావాన్ని అభినందిస్తూ, ఇలాంటి ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాలు సమాజ సమగ్రాభివృద్ధికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## పఠాన్ చేరు ప్రజలకు కార్మికులకు శుభవార్త
## -అతి త్వరలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు పట్టణంలో నిర్మాణంలో ఉన్న 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు తుది దశకు చేరుకున్నాయి. లక్ష చదరపు అడుగుల విస్తీర్ణంలో, జిం2 అంతస్తులతో నిర్మించిన ఈ ఆధునిక ఆసుపత్రి కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నే సదుపాయాలతో సిద్ధమవుతోంది. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శుక్రవారం ఆస్పత్రి నిర్మాణాన్ని పరిశీలించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పఠాన్ చేరు పారిశ్రామిక వాడలో కాలుష్యంతో బాధపడుతున్న ప్రజలకు, కార్మికులకు ఆధునిక వైద్య సదుపాయాలు అందించడమే ఈ ఆసుపత్రి ప్రధాన ఉద్దేశ్యం. అతి త్వరలో సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా దీన్ని ప్రారంభించనున్నాం అని అన్నారు. ఆస్పత్రిలో అందుబాటులో ఉండే విభాగాలు ఇలా ఉన్నాయి, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, కార్డియాలజీ, నెఫ్రాలజీ, యూరాలజీ, పల్మనాలజీ ప్లాస్టిక్, సిటీ సర్జరీ, డెర్మటాల జీ, పీడియాట్రిక్స్. కార్డియాక్ ఐసీయూ, ఎంఐసీయూ, న్యూరో, ఎన్ఐసీయూ, ఎన్ఎస్ఐసీయూ, డయాలసి స్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, సర్జరీ వార్డులు నిమించానున్నారు. మైక్రో బయాలజీ, బయో కెమిస్ట్రీ, పథాలజీ ల్యాబ్‌లు, బ్లడ్ బ్యాంక్, క్యాత్ ల్యాబ్‌ఈ ఆసుపత్రి నిర్వహణను తెలంగాణ వైద్య విధాన పరిషత్ పర్యవేక్షించనుంది. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో నిధులు సమకూరుస్తూ ప్రత్యేక నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..పారిశ్రామిక ప్రాంతంలో జరిగే ప్రమాదాలు, కాలుష్యం కారణంగా వచ్చే వ్యాధుల చికిత్స కోసం అవసరమైన అన్ని ప్రత్యేక విభాగాలు ఈ ఆసుపత్రిలో ఉండనున్నాయి. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఈ కల సాకారం అవుతోంది అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు




## తండ్రి అడుగు జాడలలోనే
## ప్రజాసేవలో ముందుకు దూసుకు వెళ్లచున్న
## యువ నాయకుడు బాలగౌని..సాయిచరణ్ గౌడ్



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని మాత్రమే కాదు సంగారెడ్డి వరకు తన సేవాతత్వాన్ని విస్తరించి, ప్రజల గుండెలలో చోటు సంపాదించుకుంటున్న పేరు బాలగౌని సాయిచరణ్ గౌడ్. తన తండ్రి బాలగౌని రాములు గౌడ్ చూపించిన మార్గం ఆయనకు మార్గదర్శనం. చిన్ననాటి నుంచే తండ్రి రాజకీయాలు, ప్రజాసేవ పట్ల చూపిన నిబద్ధతను దగ్గరగా చూసి నాయకుడంటే ప్రజలతో కలిసిపడి, వారి కష్టాలలో అండగా నిలబడి, వారికి ఆశ్రయం ఇచ్చే వాడే అని సాయిచరణ్ తన మనసులో నమ్మకం ఏర్పరుచుకున్నారు.ప్రజల సమస్యలు వింటూ అవి పరిష్కారం కావడానికి ముందుండి కృషి చేస్తూ ఎవరైనా కుటుంబంలో విషాదం ఎదురైతే వారితో పాటు నిలబడి ధైర్యం చెప్పి, ఆర్థిక సహాయం అందిస్తూ అంత్యక్రియలలో వ్యక్తిగతంగా పాల్గొని సంకట సమయంలో మన నాయకుడు మనతోనే ఉన్నాడు అనే భావన కలిగిస్తున్నారు. ప్రజలతో కలసి మెలసి తిరుగుతూ చిన్న సమస్యలకైనా వెంటనే స్పందిస్తూ అభివృద్ధి కోసం కృషి చేస్తూ సాయిచరణ్ గౌడ్ తనదైన ముద్ర వేసుకుంటు న్నారు. పఠాన్ చేరు, నియోజకవర్గంలోని ప్రాంతాల ప్రజలు ఒకే స్వరంతో చెప్పేది ఇదే నిజమైన ప్రజానాయకత్వం అని ప్రజల కోరిక.

## వరుస బైక్ దొంగతనాలను
## చేదించిన చందానగర్ పోలీసులు

-అభినందించిన..ఏసిపి శ్రీనివాస్ కుమార్



శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరుగుతున్న వరుస బైక్ దొంగతనాలను చందానగర్ పోలీస్ స్టేషన్ నేర పరిశోధన సిబ్బంది చేదించారు. చంద్రయాన్ గుట్టకు చెందిన పాత నేరస్థుడు షేక్ అబ్దుల్ నయీమ్ ను సిసి కెమెరాలు, ఆధారాల సహాయంతో పట్టుకున్నారు. విచారణలో అతను రెండు మోటార్ సైకిళ్లు (ఫాషన్ ప్రో, హీరో గ్లామర్), ఒక ట్రాలి ఆటో దొంగిలించి నట్లు ఒప్పుకున్నాడు.నిందితుడు గతంలోనూ శంషాబాద్, చంద్రయాన్ గుట్ట, శాలిబండ, షాహినాయత్ గంజ్, బాలాపూర్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో దొంగతన కేసులలో రిమాండు అయినట్లు తెలుసుకున్నారు. నిందితుడిని ఆగస్టు 28న అరెస్టు చేసి రిమాండుకు తరలించారు. ఈ కేసులో సిసి కెమెరాలను పరిశీలించిన డిటెక్టివ్ ఇన్స్ పెక్టర్ ఎన్. భాస్కర్ ఆధ్వర్యంలో ఎస్ఐ నరసింహారెడ్డి, బుచ్చిరెడ్డి, ప్రభాకర్, విఠలయ్య లతో కలిసి నిందితుడిని పట్టుకున్నారు.

### గౌతంనగర్ లో కోటి రూపాయలతో
## కమ్యూనిటీ హాల్ శంకుస్థాపన





పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): పఠాన్ చేరు నియోజకవర్గంలోని పఠాన్ చేరు డివిజన్ పరిధిలోని గౌతమ్ నగర్ కాలనీలో కోటి రూపాయల అంచనా వ్యయంతో నిర్మించ తలపెట్టిన కమ్యూనిటీ హాల్ పనులకు శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కాలనీల్లో సదుపాయాలు కల్పించడం మా ప్రధాన కర్తవ్యంగా భావిస్తున్నాం. ప్రతి కాలనీలో ప్రజలకు ఉపయోగపడే కమ్యూనిటీ హాళ్లు, పార్క్ లు, డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి వంటి పనులను ప్రాధాన్యతనిస్తూ చేస్తున్నాం. గౌతమ్ నగర్ కమ్యూనిటీ హాల్ ప్రజలకు వివిధ రకాల కార్యక్రమాలకు ఉపయోగపడుతుంది. ఈ ప్రాజెక్ట్ కోసం ఒక కోటి రూపాయలు కేటాయించాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. కాలనీలో చాలా కాలంగా కమ్యూనిటీ హాల్ అవసరం ఉంది. మా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రజల డిమాండ్‌ను వెంటనే గుర్తించి నిధులు మంజూరు చేయడం అభినందనీయం అని, ఈ హాల్ వల్ల కాలనీ ప్రజలకు చాలా సౌకర్యం లభిస్తుంది అని అన్నారు. స్థానిక కాలనీ వాసులు కూడా సంతోషం వ్యక్తం చేశారు. మా కాలనీలో ఇప్పటివరకు చిన్న సమావేశాలు, సామాజిక కార్యక్రమాలకు సరైన ప్రదేశం లేక ఇబ్బంది పడేవాళ్లం. ఇప్పుడు కమ్యూనిటీ హాల్ రావడం వల్ల మాకు చాలా ఉపశమనం లభించింది అని గౌతమ్ నగర్ నివాసులు తెలిపారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పార్టీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

## అగర్వాల్ పరిశ్రమలో
## మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి

-60 లక్షల నష్టపరిహారం చెక్కులు అందజేసిన

-కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

కృతజ్ఞతలు తెలిపిన మృతుడి కుటుంబ సభ్యులు



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): హామీ ఇస్తే అమలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న పఠాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి. ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచి వారి భవిష్యత్తుకు ఆర్థిక భరోసా కల్పించారు. గత నెల రోజుల క్రితం బీహార్ రాష్ట్రానికి చెందిన సురేష్ సింగ్ యాదవ్ (34) పటం చేరు డివిజన్ పరిధిలోని అగర్వాల్ రబ్బర్స్ పరిశ్రమలో కాంటాక్ట్ కార్మికుడిగా పనిచేస్తూ విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ స్థానిక కార్మికులు, కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని ఆశ్రయించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే పరిశ్రమ యాజమాన్యంతో చర్చించి 65 లక్షల రూపాయల నష్టపరిహారం అందించేలా ఒప్పించారు. అనంతరం బంధువుల సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులతో అంగీకార పత్రాన్ని అందించారు. ఒప్పందానికి అనుగుణంగా గురువారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పరిశ్రమ ప్రతినిధులు, కార్మిక సంఘాల ప్రతినిధులు, ఇతర భారతీయ సంక్షేమ సంఘం ప్రతినిధుల సమక్షంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి చేతుల మీదుగా మృతుడి కుటుంబ సభ్యులకు 60 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ..ప్రతి పరిశ్రమ భద్రత ప్రమాణాలను పాటిస్తూ కార్మికుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. సేఫ్టీ నిబంధనలు పాటించకుండా పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల జీవితాలను ప్రమాదాల్లోకి నెట్టి వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమలలో పనిచేస్తున్న క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికులకు పని ప్రదేశాల వద్ద పూర్తి స్థాయి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. నష్టపరిహారం డబ్బుని మృతుని భార్యతో పాటు వారి పిల్లల పేర్లపై ఫిక్స్ డ్ డిపాజిట్లు చేసి వారి భవిష్యత్తుకు భరోసా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సి నవీన్ రెడ్డి ఆర్థిక సహాయంతో
## నూతన టాయిలెట్ రూములకు శంకుస్థాపన

**నిడదవెల్లి పాఠశాలలో తీరనున్న విద్యార్థుల కష్టాలు**

**శంకస్థాపన చేసిన కేశంపేట మండల నాయకులు**

**సంతోషం వ్యక్తం చేసిన పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు గ్రామస్తులు**



( లోకల్ గైడ్ కేశంపేట్) షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని నిడదవెల్లి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టాయిలెట్ రూములు లేవని ఆ పాఠశాల విద్యార్థులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని కోరగా స్పందించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి తన సొంత నిధులతో టాయిలెట్ రూముల నిర్మాణం చేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా స్థానిక మండల నాయకులు మరియు పాఠశాల యాజమాన్యం ఆధ్వర్యంలో టాయిలెట్ రూముల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మరియు విద్యార్థులు గ్రామస్తులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి కృతజ్ఞత తెలిపుతు సంతోషం వ్యక్తం చేశారు తమ సమస్యల పట్ల సత్వరమే స్పందించి తగు సౌకర్యాలను ఏర్పాటు చేయడం పట్ల ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ వైస్ ఎంపిపి సురేందర్,నిడదవెల్లి మాజీ సర్పంచులు బడుక వెంకటయ్య,జంగయ్య, పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాంద్ర విష్ణు వర్ధన్ రెడ్డి,కాకునూర్ మాజీ సర్పంచ్ యారం శేఖర్ రెడ్డి,పోమాల్ పల్లి మాజీ సర్పంచ్ భూపాల్ రెడ్డి,తొమ్మిది రేకుల మాజీ సర్పంచ్ బాలరాజ్ గౌడ్,మాజీ ఎంపిటిసి యాదయ్య,సింగిల్ విండో డైరెక్టర్ పల్లాటి కృష్ణయ్య,నాయకులు నాగిళ్ల వెంకట్, మాజీ విద్యా కమిటీ అధ్యక్షులు నాగరాజు,కొత్తపేట జగన్ రెడ్డి, యాదయ్య గౌడ్ మరియు ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి విద్యా కమిటీ చైర్మన్ అనిత గారు నిరదవేల్లి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉమాపతి మరియు మాజీ వార్డ్ మెంబర్లు బండ నిరంజన్ ఫైజాన్ ఖాన్,సత్యనారాయణ శ్రీనివాస్ పద్మ జి విక్య నాయక్ రమేష్ నాయక్ చందు నాయక్ బీఆర్ఎస్ నాయకులు ఆంజనేయులు, బద్రి నాయక్ గ్రామస్థులు తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు.



నిర్మల్ : లోకల్ గైడ్ : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా (మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి) జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం యన్.టి.ఆర్ మినీ స్టేడియంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గత సంవత్సరం రాష్ట్ర స్థాయిలో జరిగిన సీయం కప్ పోటీల్లో ప్రతిభ కనబరిచి పథకాలు సాధించిన క్రీడాకారులను అధికారులు, క్రీడా సంఘాల ప్రతినిధులు సన్మానించారు. ఈ సందర్భంగా డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, మేజర్ ధ్యాన్‌చంద్ భారత క్రీడలకు చేసిన సేవలు అమోఘమని, ఆయన స్ఫూర్తితో ప్రతి క్రీడాకారుడు కృషి చేస్తే అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించడం సాధ్యమని అన్నారు. జిల్లాలో క్రీడా మౌలిక వసతుల అభివృద్ధికి క్రీడల శాఖ కృషి చేస్తుందని తెలిపారు. మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ, క్రీడల వల్ల శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని, యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. హాకీ అసోసియేషన్ అధ్యక్షుడు పాకాల రాంచందర్, ఒలింపిక్ అసోసియేషన్ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పద్మనాభ గౌడ్, సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ అన్నపూర్ణ గౌడ్, ట్రస్మా అధ్యక్షులు చంద్ర గౌడ్, పెటా సెక్రటరీ భోజన్న, పెటా అధ్యక్షుడు భూక్యా రమేష్ తదితరులు క్రీడల ప్రాధాన్యాన్ని వివరించారు. జిల్లా వ్యాప్తంగా పీడీలు, పీఈటీలు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

## సోలార్..స్వచ్ఛమైన ఇంధనం, అద్భుతమైన శక్తి వనరు,

### పునరుత్పాదక ఇంధన రంగానికి కొత్త ఊపిరి,

### కరెంట్ ఆదా, పర్యావరణ పరిరక్షణ

### , తక్కువ నిర్వహణ ఖర్చులు, దీర్ఘ కాలిక ప్రయోజనం,టీజీ రెడ్‌కో చైర్మన్ ఏ శరత్




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సౌరశక్తి వినియోగాన్ని విస్తృతం చేయాలని కృతనిశ్చయంతో ముందడుగు వేస్తోంది. ఈ క్రమంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొండారెడ్డిపల్లి గ్రామాన్ని పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయడం ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. రాష్ట్రంలోని భవిష్యత్తు విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన విద్యుత్ సరఫరా నిరంతరాయంగా అందుబాటులో ఉండేలా పలు చర్యలు చేపడుతుందని టీజీ రెడ్‌కో చైర్మన్ ఏ శరత్ తెలిపారు.శుక్రవారం నాగర్ కర్నూల్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో టీజీ రెడ్కో చైర్మన్ ఏ. శరత్, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అదనపు కలెక్టర్ దేవ సహాయం, విద్యుత్ శాఖాధికారులు, రెడ్కో అధికారి మనోహర్‌తో సమావేశమయ్యారు. జిల్లాలో జరుగుతున్న సౌర విద్యుత్ పనులపై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్రాబాద్ మండలం మాచారం గ్రామంలో అమలు జరుగుతున్న ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం వివరాలను కలెక్టర్ వివరించారు. అలాగే కొండారెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న సౌర విద్యుత్ ప్లాంట్ పురోగతిని కూడా సమీక్షించారు.ఈ సందర్భంగా రెడ్‌కో చైర్మన్ ఏ శరత్ మాట్లాడుతూ.... రాష్ట్రాన్ని సౌరశక్తి వినియోగంలో అగ్రగామిగా నిలబెట్టడం ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలన్నింటి మీదా సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, గ్రామ పంచాయతీ భవనాల నుండి జిల్లా కలెక్టరేట్ వరకు సౌరశక్తి వినియోగం విస్తరించాలనే సంకల్పాన్ని వివరించారు. ప్రారంభ పెట్టుబడి తప్ప మరిన్ని ఖర్చులు లేకుండా సౌరశక్తి దీర్ఘకాలిక లాభాలు అందిస్తుందని, దీనివల్ల శబ్ద కాలుష్యం లేదా వ్యర్థాల సమస్యలు రాకుండా పర్యావరణానికి మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే ప్రభుత్వం అందించే సబ్సిడీలు, పన్ను రాయితీలు వంటి ప్రోత్సాహకాలను రైతులు మరియు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో విద్యుత్ డిమాండ్‌ను తీర్చే విధంగా సౌర విద్యుత్ ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటికే అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలు, గురుకులాలపై సౌర ఫలకాలు ఏర్పాటు చేసే ప్రణాళికలు సిద్ధం చేశామని ఆయన చెప్పారు. నీటి పారుదల శాఖ, మిషన్ భగీరథ శాఖకు చెందిన ఖాళీ స్థలాలలో కూడా సౌర ప్లాంట్లను ఏర్పాటు చేయాలని సంకల్పించామని, దీనికి అనుగుణంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. ప్లాంట్ ఏర్పాటుకు కావలసిన భూవైశాల్యం, నెలవారీ విద్యుత్ వినియోగ వివరాలను మండల స్థాయిలో సేకరించి నివేదికలు సమర్పించనున్నట్లు కూడా తెలియజేశారు

## సెప్టెంబర్ రెండో తేదీన ఓటర్ల తుది జాబితా జిల్లా కలెక్టర్,

### స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీలో రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అందించాలి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



నాగర్ కర్నూల్ జిల్లా,**లోకల్ గైడ్** :రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నాగర్ కర్నూలు జిల్లాలోని 460 గ్రామ పంచాయతీల వారిగా ఫోటోలతో కూడిన ఓటర్ జాబితాను సిద్ధం చేసి 4102 వార్డుల వారీగా గురువారం ప్రచురించడం జరిగిందని, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారీతో పాటు అవసరమైన పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు సహకారం అందించాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు.శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా షెడ్యూల్ అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ...... రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ను కలెక్టర్ వివరిస్తూ ఈనెల 29న జిల్లా స్థాయి రాజకీయ పార్టీ నేతలతో భేటీ, 30న మండల స్థాయి రాజకీయ పార్టీ నేతలతో ల భేటీ, ఈనెల 28 నుంచి 30 వరకు అభ్యంతరాల స్వీకరణ, సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితా విడుదల చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఎన్నికల సమయంలోనే కాకుండా అంతకు ముందుగా కూడా ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ, క్లెయిములు, అభ్యంతరాల పరిష్కారం వంటి అంశాలపై తగిన సలహాలు, సూచనలు తీసుకొని అందుకు అనుగుణంగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశించిందన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు చురుగ్గా ఉండి వారి దృష్టికి వచ్చిన ఎన్నికల అంశాలు ఏమైనా ఉంటే వాటిని సమావేశంలో తెలియజేయాలన్నారు.ఓటర్ల జాబితాను ఎప్పటికప్పుడు సరిదిద్దడం వలన స్వచ్ఛమైన ఓటర్ల జాబితా తయారవుతుందని తద్వారా రాజకీయ పార్టీలకు ఓటర్ల జాబితా పై విశ్వాసం కలుగుతుందన్నారు. ఎన్నికల సమయంలో హడావుడి చేయకుండా ముందుగానే ఓటర్ల జాబితా అభ్యంతరాలను నేటి నుంచి 31వ తేదీ వరకు అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలన్నారు. ఓటర్ల జాబితాను పూర్తిస్థాయిలో రాష్ట్ర వెబ్సైట్లో పొందుపరచడం జరిగిందని ప్రతి ఓటర్ తన ఓటు హక్కును జాబితాలో ఉందో లేదో తెలుసుకునే అవకాశం రాష్ట్ర ఎన్నికల సంఘం కల్పించిందని కలెక్టర్ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లాలో 460 గ్రామపంచాయతీలు, 4102 వార్డులు, 4102 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లా వ్యాప్తంగా ఓటర్ల జాబితా ప్రకారం 6,47,342 ఓటర్లు ఉన్నారని, అందులో 3,23,015 మంది పురుషులు, 3,24316 మంది మహిళా ఓటర్లు, 11 మంది ఇతరులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. సెప్టెంబర్ రెండో తేదీన ఓటర్ల తుది జాబితాను విడుదల చేయనున్నట్లు కలెక్టర్ సందర్భంగా తెలిపారు.

## జపాన్ -భారత్ కలిస్తే అద్భుతాలే

### టోక్యోలో మోదీ




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):టోక్యోలోఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రధాని మోదీ ప్రసంగంప్రపంచమంతా ఇప్పుడు భారత్ వైపే చూస్తోందన్న ప్రధానిత్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతామని ధీమాభారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ప్రపంచ దేశాలు కేవలం మన వృద్ధిని గమనించడమే కాకుండా మనపై గట్టి నమ్మకంతో ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. జపాన్ పర్యటనలో ఉన్న మోదీ... టోక్యోలో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ ఫోరంలో ప్రసంగించారు.ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం భారతదేశంలో రాజకీయ స్థిరత్వం, ఆర్థిక స్థిరత్వం, పారదర్శక విధానాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థ మనదే" అని స్పష్టం చేశారు. దేశంలో పెట్టుబడులు కేవలం పెరగడమే కాకుండా, అవి రెట్టింపు అవుతున్నాయని ఆయన వివరించారు. భారత్, జపాన్ మధ్య భాగస్వామ్యం కేవలం వ్యూహాత్మకమే కాదని, అదొక స్మార్ట్ బంధమని ప్రధాని అభివర్ణించారు. ఈ రెండు దేశాల కలయిక ఆసియా శతాబ్దంలో స్థిరత్వం, వృద్ధి, శ్రేయస్సును నిర్దేశిస్తుందని ఆయన అన్నారు.సాంకేతిక రంగంలో భారత్, జపాన్ కలిసి పనిచేసే అవకాశాలపై మోదీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. "ఏఐ, సెమీకండక్టర్లు, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్, అంతరిక్ష రంగాల్లో భారత్ ఎంతో ధైర్యమైన, ప్రతిష్టాత్మకమైన కార్యక్రమాలు చేపట్టింది. జపాన్ సాంకేతికత, భారత ప్రతిభావంతుల మేధస్సు కలిస్తే ఈ శతాబ్దపు సాంకేతిక విప్లవానికి నాయకత్వం వహించవచ్చు" అని మోదీ తెలిపారు. ఈ రెండు దేశాల ఉమ్మడి ప్రయోజనాలు ఉమ్మడి శ్రేయస్సుగా మారాయని, జపాన్ వ్యాపారాలకు భారత్ ఒక మంచి వేదిక అని ఆయన పేర్కొన్నారు.

## కడవెండి లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి కోటి రూపాయలునిధులు.



పాలకుర్తి (లోకల్ గైడ్) దేవరుప్పుల మండలం కడవెండి గ్రామంలోని వానకొండయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులపై శుక్రవారం రోజు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే నివాసంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి అధ్యక్షత వహించారు.ఆలయ అభివృద్ధి కోసం ఇప్పటికే ఒకకోటి నిధులు మంజూరయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ నిధులతో చేపట్టబోయే పనులను కళ్యాణ మండపము, అన్నదాన సత్రం, పనులను తక్షణమే ప్రారంభించి, ఆలయాన్ని భక్తుల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని ఎండోమెంట్స్ శాఖ అధికారులను ఆదేశించారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ వానకొండయ్య శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయం కడవెండి గ్రామ ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీక. భక్తులు అధిక సంఖ్యలో దర్శనానికి వచ్చే దృష్ట్యా ఆలయ ప్రాంగణంలో మౌలిక వసతులను త్వరగా పూర్తి చేయాలి. రహదారి సౌకర్యాలు, దీపాలంకరణ, తాగునీటి సౌకర్యం వంటి పనులను ప్రాధాన్యతతో చేపట్టాలి అని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్స్ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం నిధులు మంజూరైనందుకు గ్రామ ప్రజలు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు

## కంటాయాపాలెంస్కూల్ కి వాటర్ ప్లాంట్ బహుకరణ.



తొర్రూర్ (లోకల్ గైడ్)కాంటాయపాలెం గ్రామంలోజడ్.పి.హెచ్.ఎస్. కాంటాయపాలెం పాఠశాలలో కమ్యూనిటీ ప్యూర్ వాటర్ ప్లాంట్ ను శుక్రవారం రోజు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తండా ప్రభాకర్ , దాత ప్రభాకర్ రావు ప్లాంట్‌ను ప్రారంభించారు.కార్యక్రమానికి సీ.డి.ఎఫ్. ఆపరేషనల్ మేనేజర్ శ్రీ ఎం.రమేశ్, సీ.డి.ఎఫ్. ఆపరేషనల్ ఎగ్జిక్యూటివ్ శ్రీ చి. శ్రీనివాస్, ఏ.ఏ.పి.సి. చైర్మన్ శ్రీమతి నల్లం ఉర్మిళ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే సీ.డి.ఎఫ్. టెక్నీషియన్లు నాగరాజు, సంపత్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు జనార్ధన్, అశోక్, సుధాకర్, రహమాన్, అరుకోండ శ్రీనివాస్, స్వామి, మెరుగు రమేష్, లక్ష్మీనరసమ్మ, మొమీన్ అలీ, నర్మద, శ్రీనివాస చార్యులు, అనామల శ్రీనివాస్, కురపాటి రమేశ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు చదువుతున్న 121 మంది విద్యార్థులకు సీ.డి.ఎఫ్. తరఫున స్టీల్ వాటర్ బాటిల్స్ ను పంపిణీ చేశారు.పిల్లల ఆరోగ్య పరిరక్షణ, స్వచ్ఛమైన తాగునీటి సరఫరా కోసం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం విజయవంతమైంది. గ్రామ ప్రజలు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు ఈ సందర్భంలో సీ.డి.ఎఫ్. ప్రతినిధులు, దాత ప్రభాకర్ రావుకి కృతజ్ఞతలు తెలిపారు.



## గత నాలుగేళ్లుగా అర్హత ఉన్న వారికి పెన్షన్లు ఇవ్వకపోవడం అన్యాయం అధ్వాన్నంగా మారిన రోడ్లు బాగు చేయాలి సిపిఎం సర్వేలో వెల్లడి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . (లోకల్ గైడ్ ).తెలంగాణ రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా అర్హత కలిగిన పెన్షన్ దారులకు పెన్షన్లు ఇవ్వకపోవడం అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు పాలడుగు ప్రభావతి అన్నారు సిపిఎం ఆధ్వర్యంలో కనగల్ మండలంలో ధర్వేశిపురం చర్ల గౌరారం గ్రామాలలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా ప్రభావతీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి ఎన్నికల్లో అనేక వాగ్దానాలు చేసి అమలు పరచకపోవడం ఏమిటని ప్రశ్నించారు భర్త చనిపోయిన మహిళలకు ఒంటరి స్త్రీలకు నాలుగు సంవత్సరాలుగా పెన్షన్ రాకపోవడం వలన ఎంతో మనోవేదనకు గురి అవుతారని తెలిపారు వృద్ధులు కూడా పెన్షన్ రాక ఎదురుచూస్తున్నారని సర్వేలో ప్రజలు తమ అభిప్రాయాలను చెప్పారు గ్రామాలలో రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయని కనీసం నడవలేని పరిస్థితుల్లో బురదమయంగా మారాయని అన్నారు గ్రామాలలో రోడ్లపై పర్మినెంట్ గా సిసి రోడ్లను వేయాలని కోరారు. వచ్చే నెల ఒకటో తారీఖున ఎమ్మార్వో కార్యాలయాల ముందు పెద్ద ఎత్తున ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ముత్యాలు బ్రహ్మానంద రెడ్డి బిక్షం ఎస్ కే సుల్తానా బోగారి బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకోండి: కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి



మల్కాజిగిరి, ఆగస్ట్ 29,( లోకల్ గైడ్) : వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని బండచెరువులోవినాయక విగ్రహాల నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ క్యానం రాజ్యలక్ష్మి కోరారు. ఆమె,అధికారులతో కలిసిబండచెరువును సందర్శించారు. విగ్రహాలు నిమజ్జనం కోసం చేసిన ఏర్పాట్లును ఆమె పరిశీలించారు. పరిసరాలను పరిశుభ్రం చేయించారు. విగ్రహాల నిమజ్జనం కోసం చేపట్టిన ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.భక్తులకు అవసరమైన నీటి వసతి, బారికేడింగ్ పాయింట్లు, పార్కింగ్ స్థలాలను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం ఇక్కడికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ నవీన్ కుమార్, సూపర్ వైజర్ వెంకటేష్, బీజేపీ నాయకులు ఓం ప్రకాష్, నరేష్, భాస్కర్, ప్రవీణ్ పాల్గొన్నారు

## వ్యాపారం అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం సహకారం అందిస్తుంది

### - గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి.



గద్వాల, లోకల్ గైడ్ :మహిళల చేతి నైపుణ్యాలతో రూపుదిద్దుకున్న వ్యాపారం అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అన్ని విధాల సహకారం అందిస్తుందని గద్వాల్ శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అనంత కన్వెన్షన్ హాల్ లో నీతి ఆయోగ్-ఆస్పిరేషనల్ బ్లాక్స్ ప్రోగ్రాంలో భాగంగా స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో "ఆకాంక్ష హాట్ %-% ఎగ్జిబిషన్, సేల్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గద్వాల్ శాసన సభ్యులు మాట్లాడుతూ మహిళల స్వహస్తాలతో రూపొందించిన హ్యాండ్లూమ్ వస్త్రాలు, గద్వాల పట్టు చీరలు, సేంద్రీయ ఉత్పత్తులు, పర్యావరణహిత వస్తువులు, చేతిపనుల క్రాఫ్ట్, ఆహార పదార్థాలు అన్నీ విశిష్ట నాణ్యతతో తయారై ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయని అభినందించారు. మహిళల ప్రతిభ, సృజనాత్మకత ఎంత అద్భుతమైనదో వర్ణించ లేనిదని, ఇంత మంచి నైపుణ్యం ఒక్క గద్వాలలోనే పరిమితం కాకుండా మరింత విస్తృతంగా ప్రాచుర్యం పొందాలని సూచించారు. మహిళల నైపుణ్యాలు, వ్యాపారం అభివృద్ధి కోసం వారు ఎక్కడ స్టాళ్లు ఏర్పాటు చేయాలనుకున్నా, అక్కడ ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. అభివృద్ధి కోసం అవసరమైన రుణాలు డీఆర్డీఏ శాఖ ద్వారా అందించబడతాయని తెలిపారు. గద్వాలలో మాత్రమే కాకుండా హైదరాబాద్‌లో స్టాళ్లు ఏర్పాటు చేసి ఉత్పత్తులను విక్రయించే అవకాశం కల్పిస్తామని తెలిపారు. మహిళలు ఆర్థికంగా బలపడితే,సమాజం మొత్తం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అనంతరం గద్వాల ఎమ్మెల్యే వివిధ స్టాళ్లను సందర్శించి, మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. మహిళల కృషిని అభినందిస్తూ, మహిళలు కేవలం కుటుంబానికే పరిమితం కాకుండా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి కూడా పెద్ద స్థాయిలో తోడ్పడుతున్నారు. వారి కృషి ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని అన్నారు.మహిళల వ్యాపార అభివృద్ధికి అవసరమైన అన్ని రకాల సహకారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ రావు, మున్సిపల్ కమిషనర్ జానకి రామ్, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, జి.యం ఇండస్ట్రీస్ రామ లింగేశ్వర్ గౌడ్, మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి,అన్ని మున్సిపాలిటీల మహిళా సంఘాలు, నాలుగు మున్సిపాలిటీల మెప్మా సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



## శుక్రవారం సభలతో మహిళల్లో చైతన్యం

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



కరీంనగర్ ఆగష్టు 29:లోకల్ గైడ్ : ప్రతి పల్లెలో శుక్రవారం సభలు నిర్వహించి మహిళా సంక్షేమంపై అవగాహన కల్పించడం ద్వారా మహిళల్లో చైతన్యం నిండుతోందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శంకరపట్నం మండలం వంకాయగూడెం ప్రాథమిక పాఠశాల ఆవరణలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలోని గ్రామాలలో చిన్న చిన్న వేదికలు ఏర్పాటు చేసి శుక్రవారం సభ ప్రారంభించామని తెలిపారు. ఈ సభల ద్వారా గ్రామస్థాయిలో ప్రతి మహిళకు పోషణ, ఆరోగ్యం తదితర విషయాల పట్ల అవగాహన వస్తోందని అన్నారు. మహిళ తనతో పాటు తన పిల్లల పోషణ ఎలా ఉందో తెలుసుకోగలుగుతుందని వివరించారు. మహిళలకు చదువు కూడా ఎంతో అవసరమని, చదువు ఆపేసిన మహిళ 10వ తరగతి ఇంటర్ ఓపెన్ స్కూల్లో చేరాలని సూచించారు. తద్వారా తమ పిల్లల క్రమశిక్షణకు మార్గదర్శకం చేయవచ్చని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అక్కడ అన్ని వసతులు ఉంటాయని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బీపీ షుగర్ వంటి అన్ని వ్యాధులకు పరీక్షలతో పాటు గోలీలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. నెల నెల మందులు వాడేవారు ఆరోగ్య సిబ్బందికి తెలియజేస్తే ఇంటి వద్దకే మాత్రలు అందజేస్తారని అన్నారు. గ్రామంలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ అయిన మహిళకు చీర బహుకరించారు. ఈ సందర్భంగా కూరగాయలతో చేసిన పోషణ విఘ్నేషునికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్య అధికారి వెంకటరమణ, సిడిపిఓ శ్రీమతి, ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ సనా, మెడికల్ ఆఫీసర్ శ్రవణ్ పాల్గొన్నారు.

## స్కూల్ ట్రాన్స్‌పోర్టేషన్‌పై ట్రాఫిక్ పోలీసుల సమన్వయ సమావేశం

### -జాయింట్ సీపీ ట్రాఫిక్ గజారావు భూపాల్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): సైబరాబాద్ పరిధిలో స్కూల్ వాహనాల వినియోగం పెంచి, ప్రైవేట్ కార్ల వినియోగం తగ్గించాల్సిందిగా యాజ మాన్యాలకు సూచించిన సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ గజారావు భూపాల్ శుక్రవారం సైబరాబాద్ కమిషనరేట్‌లో మాదాపూర్ జోన్ పరిధిలోని స్కూల్ యాజమాన్యాలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..రద్దీ సమయాలలో ట్రాన్స్‌పోర్టేషన్ ప్రణాళికలు సిద్ధం చేయాలి.స్కూల్ సమయాలలో వ్యత్యాసం పాటించాలి. కార్ పూలింగ్‌కు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి అని అన్నారు. బస్సు డ్రైవర్లకు నిరంతర ఆల్కహాల్ పరీక్షలు చేయాలి, ట్రాఫిక్ పోలీసులు, యాజమాన్యం, తల్లిదండ్రులు సమన్వయంతో పని చేయాలి. ఈ సమావేశంలో ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఎస్సీ ఎస్సీ సీఈఓ నావేద్ ఖాన్‌తో పాటు పలు ప్రముఖ పాఠశాలల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# కాజీరామారంలో తెగిన కొత్త కుంట గండిని వెంటనే పూడ్చాలి

.సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున డిమాండ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).నల్లగొండ మండలం కాజీరామారం గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కొత్త కుంట కట్ట తెగిపోవడంతో రైతుల పొలాలకు ఇసుకమేట చేరి తీవ్ర నష్టం జరిగింది. ఈ గండిని వెంటనే పూడ్చాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు



నాగార్జున ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం ఆధ్వర్యంలో స్థానిక సమస్యలపై సర్వే నిర్వహించగా, గ్రామంలో తెగిన కుంట కట్టను పరిశీలించారు. ఈ సందర్భంగా పాలడుగు నాగార్జున మాట్లాడుతూ %-% "ఇరిగేషన్ అధికారులు వెంటనే స్పందించి కట్టను పూడ్చాలి. రైతుల పంటలు, భూములు రక్షణ పొందేలా చర్యలు తీసుకోవాలి" అని కోరారు.గ్రామ ప్రజలు వెల్లడించిన సమస్యలను ఆయన వివరించారు.అనేకమంది మహిళలు సంవత్సరాలుగా పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని భర్త చనిపోయినప్పటికీ పెన్షన్లు ఇవ్వడం లేదని వాపోయారని తెలిపారు.కోతుల బెడద వల్ల ఇళ్లలో వస్తువులు ధ్వంసం అవుతున్నాయి, పంటలు నాశనం అవుతున్నాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కోతులను పట్టించి అడవుల్లో వదిలివేయాలని డిమాండ్ చేశారు.రామాం గ్రామందగ్గరగా చెత్త డంపింగ్ యార్డ్ ఉండడం కారణంగా పొగలు, దుర్వాసనలు వ్యాపించి ప్రజలు ఊపిరి పీల్చలేని పరిస్థితి ఏర్పడిందని, అనేకమంది జబ్బులు పాలవుతున్నారని తెలిపారు. ఈగలు, దోమలు, కుక్కల వల్ల ఇబ్బందులు పెరిగాయని, చెత్త డంపింగ్ యార్డ్‌ను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.ఎన్నికల ముందు నల్లగొండఎమ్మెల్యే, రోడ్లు-భవనాల మంత్రి కోమటి రెడ్డి వెంకట రెడ్డి చెత్త డంపింగ్ యార్డ్ తొలగిస్తామని హామీ ఇచ్చినా, నేటికి రెండు సంవత్సరాలు గడిచినా చర్యలు తీసుకోలేదని సిపిఎం నాయకులు తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పుచ్చకాయల నర్సిరెడ్డి, కొండ అనురాధ, మండల కార్యదర్శి నలుపరాజు సైదులు, మండల కమిటీ సభ్యులు కొండ వెంకన్న, బొల్లు రవీందర్, కండె యాదగిరి, గ్రామ నాయకులు కుందారపు సైదులు, కొత్త సైదులు, మేడబోయిన లింగయ్య తదితరులు పాల్గొన్నారు

# ఓటర్ల జాబితా లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల వ తేదీ లోపు సంబంధిత అధికారులకు తెలుపండి



రంగారెడ్డి జిల్లా బ్యూరో, (లోకల్ గైడ్): స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వత తేదీ వరకు తెలియజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 2025, జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి ఓటరు జాబితాననుసరించి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయటం జరిగిందని, వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 వరకు సరిచేసుకోవచ్చని వెల్లడించారు. అలాగే పోలింగ్ బూత్ ల జాబితాలో అభ్యంతరాలున్నా తెలియజేయవచ్చునన్నారు. ఈ నెల 30న ఆయా మండలాల్లో ఎంపీడీఓలు నిర్వహించే రాజకీయ పార్టీల సమావేశంలో కూడా అభ్యంతరాలు తెలుపవచ్చని తెలిపారు. దీని ఆధారంగా ఈ నెల 31న ఆయా అభ్యంతరాలను జిల్లాలోని జిల్లా పంచాయితీ అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. ఈ నెల 2న గ్రామ పంచాయితీలలో వార్డుల వారిగా ఫోటోలతో కూడిన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కొన్ని తాండాలలో పోలింగ్ బూత్ లు దాదాపు 5 కిలో మీటర్ల పరిధిలో వున్నాయని, కొత్తూరు తదితర ప్రాంతాలలో పరిశ్రమలలో పనిచేస్తున్న వారికి దగ్గరనే పోలింగ్ బూత్ లు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ సమావేశంలో డీపీఓ సురేష్ మోహన్, జెడ్పీ సీఈవో కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహరెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్రెడ్డి, బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి, సీపీఐ నాయకులు పాలమాకుల జంగయ్య, సీపీఎం నాయకులు పగడాల యాదయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు రామేశ్వరరావు, ఎంఐఎం నాయకులు తౌసిఫ్ మొహమ్మద్, ఇతర నాయకులు బి.సుధాకర్రెడ్డి, సత్తు వెంకటరమణారెడ్డి, నిట్టు జగదీశ్ పాల్గొన్నారు.

# నది అగ్రహారంలో గణేష్ నిమజ్జనం ప్రాంతాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు



గద్వాల, లోకల్ గైడ్ :ఈ రోజు నుండి (మూడవ రోజు నుండి) గణేష్ నిమజ్జనం జరుగుటకు ఎక్కువ అవకాశం ఉన్నందున జిల్లా ఎస్పీ టి. శ్రీనివాస రావు నది అగ్రహారం దగ్గర కృష్ణ నదిలో గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రదేశంను, పరిశీలించి అక్కడ ఏర్పాటు చేయాల్సిన భద్రత చర్యలను, పోలీస్ బందోబస్తు గురించి గద్వాల సర్కిల్ ఆఫీసర్ శ్రీనుని, గద్వాల టౌన్ ఎస్ఐ కళ్యాణ్ ని ఆదేశించారు. క్రేన్స్ ఏర్పాటు చేయాల్సిన స్థలాన్ని పరిశీలించారు. నది ప్రవాహానికి దగ్గరలో భద్రత కోసం, ఎలాంటి ప్రమాదాలు జరగకుండా బారికేడ్స్ ఏర్పాటు చేయాలని అధికారులకు తగు సూచనలు చేశారు, నదిలో నిమజ్జనం సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గజ ఈతగాళ్లను ఏర్పాటు చేసి పర్యవేక్షించాలి అని ఎస్పీ తెలిపారు. నదిలో నీటి ప్రవాహం ఎంతవరకు రావచ్చు, ప్రస్తుత నీటి మట్టం, వారు ఎలాంటి ఏర్పట్లు చేసుకున్నారు. తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన పాయింట్ దగ్గర మెడికల్ ఎమర్జెన్సీ సదుపాయాన్ని సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులకు సూచించారు. అనంతరం అయా శాఖల అధికారుల సమన్వయంతో గణేష్ నిమజ్జనం ఎలాంటి ఇబ్బందులు ఆటంకాలు లేకుండా శాంతియుతంగా జరిగేలా చూడాలని గద్వాల సి.ఐ కి ఎస్పీ సూచించారు. ఆయన వెంట గద్వాల సిఐ శ్రీను, గద్వాల ఎస్సై కళ్యాణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# చిన్న వెంకటరెడ్డి మరణం తీరని లోటు. వారెన్నో సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు.

విద్యావేత్తగా సాహితీ అభిలాషకుడిగా సమాజానికి ఎనలేని సేవలు అందించారు.

మాజీ మంత్రి సూర్యపేట శాసనసభ్యులు గుంత కండ్లజగదీశ్ రెడ్డి.



నల్లగొండ జిల్లా ప్రతినిధిలోకల్ గైడ్ :స్థానిక చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన దివంగత కొండకింది చిన్న వెంకటరెడ్డి దశదినకర్మ లో మాజీ మంత్రి ,సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి ,మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, కంచర్ల భూపాల్ రెడ్డి తో కలిసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ చిన వెంకట్ రెడ్డి మరణం.. తీరనిలోటని.. వారెన్నో... సామాజిక కార్యక్రమాల్లో, పాలుపంచుకున్నారని, విద్యావేత్తగా, సాహితి అభిలాషకుడిగా... ఎనలేని సేవలందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ మాజీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, అభిమన్యు శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్.. నల్గొండ మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకటరెడ్డి,మాజీ కౌన్సిలర్4 మారగోని గణేష్, రావుల శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ మండలం పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్ మాజీ సర్పంచ్ నాగుల నరసింహ, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయన నాగార్జున గాదె వివేక్ రెడ్డి మెండు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

# రైతులను వెంటనే ఆదుకోవాలి యూరియా అందుబాటులో ఉంచాలి

బా జా పా జిల్లా ప్రధాన కార్యదర్శి పంజూగుల నాగేందర్ గౌడ్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా:భారతీయ జనతా పార్టీ కార్యాలయం నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లిన నాయకులు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం తాసిల్దార్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేందర్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతకుముందు మండల కేంద్రంలోని కార్యాలయం నుండి బిజెపి నాయకులు జండాలతో నినాదాలు చేస్తూ ర్యాలీగా తాసిల్దార్ కార్యాలయం వరకు వచ్చారు. సన్న వడ్ల పై కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ 500 రూపాయల బోనస్ వెంటనే రైతులకు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని రోడ్లన్నీ వర్షానికి దెబ్బతిని గుంతల మయంగా మారి రాకపోకలకు ప్రయాణికు లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా రైతులకు యూరియా అందరికి అందుబాటులో కి తేవాలని యూరియా కొరకు రైతులు ఆందోళన చేద్దతున్న ప్రభుత్వం నిమ్మకు నీరు ఎంతిన విదంగా వ్యవహారస్తు%శీ%దని వెంటనే రైతుల ను ఆదుకోవాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అకాల వర్షాలకు పంట దెబ్బతిన్న రైతులకు పంట నష్ట పరిహారం వెంటనే చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి ఇచ్చిన 6గ్యారంటీ లలో భాగంగా వృద్యాప్య మరియు వితంతు పింఛను 2000నుండి 4000వెంటనే పెంచి ఇవ్వాలని అలాగే మహాలక్ష్మి పథకం క్రింద రాష్ట్రము లో ఉన్న ప్రతి మహిళా మణులకు 2500వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు యువతీ యువతులకు నిరుద్యోగ భృతి 4000 వెంటనే ఇవ్వాలి. రైతులకు రైతు భరోసా క్రింద 15000 రూపాయలు ఇస్తామని ఇప్పటి వరకు ఇవ్వకపోవడం దారుణం అని అయన ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాకుండా నియోజకవర్గం లోఅభివృద్ధి లో భాగంగా చేపట్టదలచిన పనులు శంకుస్థాపనలకే పరిమితం కాకుండా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్య వర్గ సభ్యులు బుసిరెడ్డి సుబ్బారెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాయని శ్రీశైలం సీనియర్ నాయకులు పోల్దాస్ రాము మండల ప్రధాన కార్యదర్శులు గోపాల బాలమల్లయ్య కొమ్ముల సత్యనారాయణ పట్టణ అధ్యక్షులు చెవ్వ ప్రమోద్ కుమార్ కార్యదర్శి బొట్టు శ్రీను నాయకులు శ్రీనివాస్ గౌడ్ శివప్రసాద్ పెద్ద బాబు చందు రాజా రమేశ్వరరావు బలిజ శేఖర్ శివ చిలుక రాము తదితరులు పాల్గొన్నారు

# వాటర్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ టౌన్ షిప్ లో అమృత్ స్కీం లో భాగంగా 76 లక్షల రూపాయల లతో వేసే పైప్ లైన్ పనులను షాద్ నగర్ ఎమ్మెల్యే,ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బాలాజీ



టౌన్ షిప్ లో విద్యుత్,డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించుటకు హామీ ఇచ్చారు. అదేవిధంగా అవసరమైన సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,నేతల చెంది తిరుపతి రెడ్డి, రఘు నాయక్, శివ శంకర్ గౌడ్,కొప్పునూరి ప్రవీణ్,శ్రీకాంత్ రెడ్డి, ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, మురళీమోహన్(అప్పి),జ జయప్రకాష్, మాధవులు,కరుణాకర్, రవితేజ,దిలీప్,నల్లమోని శ్రీధర్, శంకర్, కాలనీ వాసులు,మండవ మురళీధర్ రావు, రాజిరెడ్డి, శ్రీనివాస్,బాలు నాయక్, రాజు,శ్రీకాంత్, రవి, మున్సిపల్ కమిషనర్ సునీత,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరేష్, ఏఈ సాయి కిరణ్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజారోగ్యం - వైద్య సదుపాయాల మీద సమీక్షించిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే.



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లాశుక్రవారం నాగర్ కర్నూల్ పట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రజారోగ్యం - ఆరోగ్య సదుపాయాల మీద సమీక్ష ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి .నిర్వహించారు ఈ సందర్భంగా హాస్పిటల్ ప్రాంగణం లో ప్రతిష్టించిన గణనాథుని సందర్శించిపూజలు చేసిన అనంతరం హాస్పిటల్ ఆవరణలో మొక్కలు నాటారుతర్వాత ఆసుపత్రిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల మీద ఆరా తీయడం జరిగింది. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధులు జ్వరాలు వాటి మీద తీసుకుంటున్న జాగ్రత్తలు రోగులకు అందిస్తున్న వైద్యం గురించి తెలుసుకొని డాక్టర్స్ కు తగు సూచనలు చేయడం జరిగింది.హాస్పిటల్ లో రోగులు మరియు డాక్టర్స్ ఎదుర్కుంటున్న సమస్యల గురించి వారు ఎమ్మెల్యే కు డాక్టర్ లు వివరించారు వెంటనే శాసనసభ్యులు. ఫోన్లో వైద్య శాఖ మంత్రి దామోదర రాజ నరసింహ తో మాట్లాడి పెండింగ్ లో ఉన్న హాస్పిటల్ కు రావాల్సిన బిల్లులు, మందులు స్టాఫ్ కొరత గురించి చర్చించారు మంత్రి సానుకూలంగా స్పందించారు అని తెలిపారుహాస్పిటల్ లో కొత్తగా రెండు ఆపరేషన్ థియేటర్ లను వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని వారికి ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు ఎండీ డా. ఫణీంద్ర రెడ్డి తో ఫోన్లో మాట్లాడి హాస్పిటల్ కు రావాల్సిన ఎక్విప్మెంట్, వైద్య సామాగ్రి మరియు సిబ్బంది సమస్యలు వివరించిన ఎమ్మెల్యేసానుకూలంగా స్పందించిన ఎండి తొందరలోనే సమస్యలు పరిష్కరిస్తానని చెప్పడం జరిగిందని తెలియజేయడం జరిగిందిస్టాఫ్ నర్స్ లు, డ్యూటీ డాక్టర్స్, హాస్పిటల్ స్టాఫ్ ను ఎక్కడా కూడా డబ్బులు వసూలు చేయకూడదని,హెచ్చరించారు ప్రజలు ఏ రాత్రి వచ్చిన ఇక్కడ చేయవలసిన చికిత్స చేయాల్సిందే అని ఆదేశించారు.డాక్టర్స్ కూడా సమయపాలన పాటించాల్సిందే అని అయన అన్నారు ఎవ్వరు కూడా విధుల పట్ల నిర్లక్ష్యం వ్యవహించరాదు అలాంటివి ఏం అయినా నా దృష్టికి వస్తె కఠిన చర్యలు తప్పవని వారిని హెచ్చరించారు.ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలలో పని చేస్తున్న శానిటేషన్ సెక్యూరిటీ సిబ్బంది కూడా హాస్పిటల్ ను పరిశుభ్రంగా ఉంచాలని, టాయిలెట్స్ ను హాస్పిటల్ పరిసరాలను ఎప్పటికప్పుడు క్లీన్ గా ఉండేలా వారితో పని చేయించాలని యాజమాన్యాన్ని హెచ్చరించడం జరిగింది.అందరూ కూడా అంకిత భావంతో పనిచేయాలని, రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరు కూడా పని చేయాలనీ, మీకు ఎప్పుడూ కూడా నా నుంచి కానీ, ప్రభుత్వం నుంచి కానీ పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే వారికి హామీ ఇవ్వడం జరిగింది.ఇట్టి సమీక్ష సమావేశంలో హాస్పిటల్ సూపరింటెండెంట్ డా. ఉషారాణి మరియు %ణవీ ఙూ% వివిధ డిపార్ట్మెంట్ ల ఔట్ సోర్సింగ్ యాజమాన్యాలు పాల్గొనడం జరిగింది.

# రోడ్డు ప్రమాద బాధితుడికి ఎమ్మెల్సీ మల్లన్న ఆర్థిక సహాయం



హైదరాబాద్, లోకల్ గైడ్ (ప్రతినిధి): ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స అనంతరం డిశ్చార్జ్ అయిన కవి, రచయిత పాపని నాగరాజుకు వైద్య ఖర్చుల నిమిత్తం లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అందజేశారు.ఈ సహాయాన్ని తెలంగాణ బీసీ పొలిటికల్ జెఏసి తరపున అందజేశారు. బాధితుడిని పరామర్శించిన మల్లన్న ధైర్యం చెబుతూ, భవిష్యత్తులోనూ అన్ని విధాలా సహకారం అందిస్తా మని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ పొలిటికల్ జెఏసి కోఆర్డినేషన్ కమిటీ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్, సమన్వయ కర్తలు వట్టె జానయ్య యాదయ్య, బందారపు నర్సయ్య గౌడ్, ఎలబోయన ఓదేలు యాదవ్, నాయకులు లింగాల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు సమానంగా యూరియా అందేలా అధికారుల చర్యలు,తీసుకోవాలి

ాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్,




లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లాయూరియాను ఎంఆర్పీ కంటే ఎక్కువ ధరలకు అమ్మితే చర్యలు తప్పవుయూరియా బ్లాక్ మార్కెటింగ్ జరిగితే కఠిన చర్యలునాగర్ కర్నూల్ నియోజకవర్గం లో వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా ప్రతి రైతు వ్యవసాయ అవసరాలకు రైతులకు చేరేలా వ్యవసాయ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి లు పేర్కొన్నారు.శుక్రవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలోని బిజినపల్లి, తాడూరు, నాగర్ కర్నూల్, తెలకపల్లి, తిమ్మాజిపేట మండలాల పరిధిలోని మండల వ్యవసాయ అధికారులు, విస్తరణ అధికారులు, సింగిల్ విండో చైర్మన్లు, సింగిల్ విండో సీఈఓ లు, వ్యవసాయ ఎరువుల విక్రయ డీలర్లు లతో నియోజకవర్గంలో యూరియా సరఫరా పై నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.... నాగర్ కర్నూల్ నియోజకవర్గ పరిధిలో వ్యవసాయ రైతులందరికీ యూరియా పంపిణీ సరఫరాను ప్రతి ఒక్కరికి అందేలా అన్ని మండలాల పరిధిలోని ఎరువుల దుకాణాల్లో అందుబాటులో ఉంచేలా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ప్రైవేట్ డీలర్లు రైతులకు యూరియా తోపాటు అదనంగా ఇతర క్రిమిసంహారక మందులను



అందజేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతు వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా యూరియాను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. అదే తరహాలో క్షేత్రస్థాయిలో అధికారులు డీలర్లు తప్పనిసరిగా స్టాక్ అందుబాటులో ఉంచుకునేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గం పరిధిలో ఎక్కడ యూరియాను బ్లాకుల్లో అమ్మకుండా, ఎక్కడైనా బ్లాక్లో అమ్ముతే కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రతి రైతులకు అవసరమైన ఎరువుల సరఫరాకు చేస్తున్నారని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. అదే స్థాయిలో క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులు, వ్యవసాయ ఎరువుల డీలర్లు రైతులకు అవసరమైన మేరకు యూరియా నందించేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.... యూరియాను ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు, యూరియా తోపాటు ఇతర ఎరువులను రైతులకు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. నాగర్ కర్నూల్ నియోజకవర్గంలో ప్రస్తుతం 120 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని, నేటి రాత్రి వరకు మరో 100 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు కలెక్టరి సందర్భంగా తెలిపారు. యూరియా సరఫరా చేసేటప్పుడు ప్రతి రైతు యొక్క పాస్ పుస్తకం ఆధార్ కార్డ్ జిరాక్స్ తప్పనిసరిగా తీసుకోవాలని, రైతు పాస్ బుక్ ఆధారంగానే యూరియాను, ప్రతి రైతుకు రోజుకు రెండు బస్తాల కంటే అదనంగా అందజేయరాదని తెలిపారు. జిల్లాలో యూరియా కోసం వచ్చే రైతులకు అవసరం మేరకే ఇవ్వాలని అదనంగా ఇవ్వడానికి వీల్లేదని సూచించారు. ఎకరానికి కేవలం ఒక బస్తా మాత్రమే ఇవ్వాలని, అది కూడా పట్టాదార్ పాస్ పుస్తకం తనిఖీ చేసిన తర్వాతే ఇవ్వాలని అదనంగా ఇస్తే చర్యలు తప్పవని కలెక్టర్ సూచించారు. రైతులు ఎక్కువమంది వచ్చి లైన్లో ఉంటే వారికి మొదటిసారి ఎంత ఇచ్చారు అనే వివరాలను చెక్ చేయాలని సూచించారు. ఏఈవోలు దగ్గర ఉండి పర్యవేక్షించాలని సూచించారు.ఈ సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు,తాడూరు పిఏసిఎస్ చైర్మన్ రామచంద్రారెడ్డి ,నాగర్ కర్నూల్ పిఏసిఎస్ చైర్మన్ బండారు శ్రీనివాస్ రెడ్డి తెలకపల్లి పిఏసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, నాగర్ కర్నూల్ నియోజకవర్గం వ్యవసాయ అధికారి పూర్ణచందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశ్నిస్తే నోటీసులా ? ప్రజల గొంతు నొక్కే ప్రయత్నం

## -మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ ఆగ్రహం



పఠాన్ చేరు, (లోకల్ గైడ్ ప్రతినిధి): బొల్లారం మున్సిపాల్ మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ మున్సిపల్ పాలనపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీల అభివృద్ధి కోసం ప్రజల తరపున గొంతెత్తితే, అణచివేసే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు.ఎన్నో ఏళ్లుగా నివాసముంటు న్న 40 గజాల ఇంటికి అక్రమ నిర్మాణమని మున్సిపల్ కమిషనర్ కిషన్ నోటీసులు జారీ చేయడం విడ్డూరమని ఆమె ఎద్దేవా చేశారు. ఈ వ్యవహారంపై శు క్రవారం మీడియాకు లేఖ ద్వారా స్పందించారు. ఈ సందర్భంగా గోపాలమ్మ మాట్లాడుతూ.. బొల్లారం మున్సిపల్ కమిషనర్ మాజీ చైర్మన్ రోజా రాణి భర్త బాల్ రెడ్డి కనుసన్నలలో తొత్తులా వ్యవహరిస్తున్నారని,ప్రభుత్వం మారినా బీఆర్ఎస్ నేతల పెత్తనం బొల్లారంలో కొనసాగుతోందని, ప్రశ్నించే వారి గొంతు నొక్కే ప్రయత్నం జరుగుతోందని మండిపడ్డారు.మా ఇంటిపై చర్యలు తీసుకోవడాన్ని స్వాగతి స్తున్నాం. కానీ ముందుగా బడా నాయకుల కబ్జాలు, అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలి. దమ్ముంటే ముందుగా ఆ అక్రమాలపై పోరాడాలి అని సవాల్ విసిరారు. అక్రమ నిర్మాణాల జాబితా తాను స్వయంగా కమిషనర్‌కు అందిస్తానని గోపాలమ్మ ప్రకటించారు. బెదిరింపులకు తలొగ్గేది లేదని, బొల్లారం అభివృద్ధి కోసం పోరాటం కొనసాగు తుందన్నారు. మాజీ కౌన్సిలర్ గోపాలమ్మ మాట్లాడుతూ.. బాల్ రెడ్డి చెప్పు చేతులలో పనిచేస్తున్న కమిషనర్ వ్యవహారంపై రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రి దామోదరా నాజనర్సింహ దృష్టికి తీసుకెళ్లనున్నట్టు వెల్లడించారు.

# 7న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి




గద్వాల, లోకల్ గైడ్:సెప్టెంబర్ 7న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ ఆదర్శ గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ తరపున ఐఎఫ్ టియు జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచేడు కార్తీక్ కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఐఎఫ్ టియు కార్యాలయంలో పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ 2024 జనాభా ప్రకారం ఉద్యోగ కార్మికుల సంఖ్యను పెంచి పని భారం తగ్గించాలన్నారు. కార్మికులకు చెప్పులు, బూట్లు, బ్లౌజులు, పరికరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయమని రాష్ట్ర శాసనసభ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తామన్నారు. కార్మికులు, దళిత, మైనార్టీలు, పేదలకు ఇందిరమ్మ పథకంలో ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇల్లు నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతామని తెలిపారు. కార్మికులు ప్రమాదవ శాత్తు మరణిస్తే రూ.20 లక్షలు, సాధారణ మరణానికి రూ.10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బజారమ్మ, శ్రావణి, రాముడు, బుడ్డన్న, తిమ్మన్న, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి పౌరుడికి మౌలిక సదుపాయాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం...

## రూ.1 కోటి 50 లక్షల జి డబ్ల్యూ ఎం సి సాధారణ నిధులతో నిర్మించబోయే బి.టీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే నాగరాజు ...



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):ప్రజలందరూ అభివృద్ధికి భాగస్వాములై అధికారులకు, అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు,హన్మకొండ జిల్లా...వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా నేడు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 2వ డివిజన్ పరిధిలోని రెడ్డిపురం గ్రామంలో విజయలక్ష్మి కాలనీ నుంచి సాయి కృప కాలనీ వరకు సాయి కృప కాలనీ నుండి ఎస్సారెస్పీ కెనాల్ వరకు సుమారు రూ.1 కోటి 50 లక్షల జి డబ్ల్యూ ఎం సి సాధారణ నిధులతో నిర్మించబోయే బీ.టీ రోడ్డుకు గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శంకుస్థాపన చేశారు...తొలుత ఎమ్మెల్యే నాగరాజు కి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికిన డివిజన్ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, మహిళలు



అధికారులు...ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:-ప్రతి పౌరుడికి మౌలిక సదుపాయాలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. గత కొన్ని సంవత్సరాలుగా రెడ్డిపురం గ్రామంలోని పలు కాలనీల ప్రజలు ఎదుర్కొంటున్న రోడ్డు, డ్రైనేజ్ సమస్యకు ఇది శాశ్వత పరిష్కారం అవుతుంది. నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని, పనులు వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించాను. గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇలాంటి ప్రాజెక్టులు మరిన్ని తీసుకురావడానికి మీ అందరి సహకారం అవసరం. అంతేకాక కాకుండా గ్రామ ప్రజల అభ్యర్థనలు, సమస్యలను పరిగణలోకి తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలు అభివృద్ధికి భాగస్వాములై ముందుకు రావాలని పిలుపునిచ్చారు..ప్రజల సౌకర్యం కోసమే ప్రభుత్వం ప్రతి ఇంటి ఎదుట మంచి రోడ్లు, డ్రైనేజ్ సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తోంది. ఈ బీటీ రోడ్ పనులు పూర్తయిన తర్వాత గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగవుతాయి. అభివృద్ధి అంటే కేవలం మాటలకే పరిమితం కాకుండా, కార్యరూపంలో కనబడాలి. అందుకే ఈ రోజు రూ. 1కోటి 50 లక్షల నిధులతో ఈ రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్నాం. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడం, వృద్ధి సాధించడమే నా ధ్యేయం అన్నారు...ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లావుడ్య రవి నాయక్, మాజీ కార్పొరేటర్ బానోతు కల్పన సింగలాల్, ఏనుమాముల ఏ ఎం సి డైరెక్టర్ రైతు రాజు, హన్మకొండ మండల అధ్యక్షుడు మాదాసి అజయ్, డివిజన్ అధ్యక్షుడు సొన్నా రఘు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పుట్ట తిరుపతి, జవహర్ నాయక్ తో పాటు డివిజన్, గ్రామ స్థాయి నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# ఉనికి కోసమే బిజెపి ఆరాటం...

## హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):తెలంగాణలో బిజెపి ఉనికి కోసమే ఆరట పడుతుందని హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బంక సరళ సంపత్ యాదవ్ దుయ్యబట్టారు. శుక్రవారం హనుమకొండ 57వ డివిజన్లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లతో కలిసి విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సరళ సంపత్ యాదవ్ మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లా ఏళ్లలు పైతం తెలియని బిజెపి వరంగల్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, కొలను సంతోష్ రెడ్డి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ని విమర్శించడం విడ్డూరంగా ఉందని అన్నారు. గత పది సంవత్సరాలలో జిల్లాలో జరిగిన అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే జరిగిందని అన్నారు.అభివృద్ధి జరుగుతుంటే బిజెపి నేతలు కళ్ళులేని కబోదులుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. వరంగల్ హనుమకొండ జిల్లాల్లో మామునూరు ఎయిర్పోర్ట్, నయం నగర్ బ్రిడ్జ్, కాజీపేట ఫ్లైఓవర్ బ్రిడ్జ్ కాళోజీ కళాక్షేత్రం,అండర్ గ్రౌండ్ డ్రైనేజ్,గ్రేటర్ వరంగల్ రోడ్ల నిర్మాణాలు జరుగుతుంటే, బిజెపి నాయకులకు కనిపించట్లేదా అని ప్రశ్నించారు.బిజెపి రాష్ట్ర కార్యదర్శి సభ్యులు రావుల కిషన్ కు అవగాహన లేకుండా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డిని విమర్శించడం దుర్మార్గమని దుయ్యబట్టారు. రావుల కిషన్ చరిత్ర ప్రజలందరికీ తెలుసునని బంక సరళ సంపత్ యాదవ్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని చిన్నచిన్న చితక్క సభలను ఉంటాయని జనహిత పాదయాత్రలో కొండ సురేఖ మురళీధర్ రావుతో కలిసి నిర్వహించారని సంగతి బిజెపి నేతలకు తెలియదా అని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మహిళా నాయకురాలు దువ్వ రేవతి, కొంటే సుధన్య, తాళ్లపల్లి మేరీ, బొంత సుజాత, శేఖ్ సుగుణ, అల్లం మున్నీ, కేసరి ఇందిరా, బొల్లు లలిత,ఎస్ కవిత,సునీత, రమ్య,అను, రజిత పాల్గొన్నారు.

# హిమాలయ వెల్‌నెస్ 'వరల్డ్ ఆఫ్ నీమ్' ఆవిష్కరణ

## నిజమైన చర్మ సౌందర్యం, ఇన్ఫ్లూయెన్సర్ వాయిస్, శతాబ్దాల నీమ్ శక్తి సమ్మేళనం




హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):హిమాలయ వెల్‌నెస్ గత ఇరవై ఐదు ఏళ్లుగా నీమ్ శక్తితో మొటిమలు, మొటిమలతో పోరాడుతున్న యువ భారతీయులకు నమ్మకమైన తోడుగా ఉంది. ఆ వారసత్వాన్ని కొనసాగిస్తూ చర్మ సంరక్షణపై అవగాహన కల్పించేందుకు మొదటిసారిగా 'ది వరల్డ్ ఆఫ్ నీమ్' ఈవెంట్‌ను తాజ్ లాండ్స్ ఎండ్‌లో నిర్వహించింది. భారతదేశంలో సుమారు ఇరవై కోట్ల యువత మొటిమలతో బాధపడుతున్నారు. ప్రతి ఐదుగురిలో నలుగురు యువతీ యువకులు మొటిమల కారణంగా ఆత్మవిశ్వాసం కోల్పోతున్నారని నివేదికలు చెబుతున్నాయి. ఈ సమస్యపై ఉన్న అపోహలను తొలగించడం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, మొటిమల సమస్యలకు సమర్థవంతమైన పరిష్కారాలపై అవగాహన కల్పించడం లక్ష్యం. ఈ కార్యక్రమం ఆధునిక యువత మనస్సులకు దగ్గర కావడానికి రూపకల్పన చేయబడింది. చర్మ సంరక్షణ ఎంత సులభం, సమర్థవంతం, సంపూర్ణమైనదో చూపించడమే కాకుండా మొటిమలు, మొటిమల సమస్యలపై ఉన్న దృక్పథాన్ని మార్చడం లక్ష్యంగా పెట్టుకుంది. చర్మ నిపుణులు, సినీ ప్రముఖులు, ఇన్ఫ్లూయెన్సర్లు, బ్రాండ్ ప్రతినిధులు కలసి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు మొటిమలపై ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రయత్నం చేయనున్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా మొటిమలు, ఆత్మవిశ్వాసంపై ఇంటరాక్టివ్ ప్యానెల్ చర్చ నిర్వహించారు. ఈ చర్చను ప్రముఖ డెర్మటాలజిస్ట్, కాస్మెటాలజిస్ట్, వైద్య నిపుణురాలు డాక్టర్ రష్మి శెట్టి నడిపించారు. ఆమె సాధారణంగా ఉన్న అపోహలను నివృత్తి చేస్తూ, సంపూర్ణమైన చర్మ సంరక్షణ ప్రాముఖ్యతను వివరించారు. 'లపటా లేడీస్' చిత్రంలో ప్రధాన పాత్ర పోషించిన సెలబ్రిటీ నితాన్షి గోయల్ తన వ్యక్తిగత చర్మ అనుభవాలను పంచుకున్నారు. 'పింపుల్స్ అనేవి ఎదుగుదలలో భాగం మాత్రమే, దాచుకోవాల్సినవి కావు' అని చెప్పారు. యువతలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించారు. వీరిద్దరూ కలిసి యువ ప్రేక్షకులను తమ చర్మాన్ని గర్వంగా, పాజిటివ్‌గా స్వీకరించేందుకు ప్రేరేపించారు. హిమాలయ తన ప్రసిద్ధ నీమ్ ఫేస్‌వాష్ ను కూడా ఈ వేదికలో ప్రదర్శించింది. ఇప్పుడు ఇది ప్రత్యేకమైన 5 పార్ట్ ఆఫ్ నీమ్ ఫార్ములేషన్‌తో కలదు. ఇది మొటిమలను సమస్యను మరింత సమర్థవంతంగా నియంత్రించనుంది. ఈ కొత్త ఆవిష్కరణతో హిమాలయ మొటిమల సమస్యకు సొల్యూషన్‌గా ప్రత్యేకమైన మృదువైన సంరక్షణతో

భారతదేశ నెంబర్ వన్ ఫేస్‌వాష్ బ్రాండ్‌గా ఎందుకు కొనసాగుతోందో మళ్లీ రుజువు చేసింది.ఈ సందర్భంలో హిమాలయ వెల్‌నెస్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డివిజన్ బిజినెస్ డైరెక్టర్ రాజేష్ కృష్ణమూర్తి మాట్లాడుతూ హిమాలయ వెల్‌నెస్‌లో మేము నమ్మేది ఒక్కటేనన్నారు. అది చర్మ సంరక్షణ మృదువుగా, సమర్థవంతంగా ఉండాలన్నదేనన్నారు. గత 25 ఏళ్లుగా మా నీమ్ ఫేస్‌వాష్ రోజువారీ చర్మ సంరక్షణకు ప్రతీకగా నిలిచిందన్నారు. ఇప్పుడు కొత్త 5 పార్ట్ నీమ్ ఫార్ములేషన్‌తో ఈ వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. ముఖ్యంగా యువత తమ చర్మం పై ఆత్మవిశ్వాసంతో ఉండేందుకు శక్తినివ్వనున్నామని తెలిపారు.ఈ సందర్భంగా హిమాలయ వెల్‌నెస్ బ్యూటీ %ఎ% పర్సనల్ కేర్ మార్కెటింగ్ డైరెక్టర్ రాగిణి హరిహరన్ మాట్లాడుతూ ఈ రోజుల్లో వినియోగదారులు ఆలోచనలో మార్పు వచ్చిందన్నారు. ముఖ్యంగా జెన్ జెడ్ తరం ప్రకృతి ప్రేరణతో పాటు సైన్స్ ఆధారిత పరిష్కారాల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారన్నారు.ఈ కార్యక్రమం అదే విషయాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. తరతరాలుగా నమ్మకం పొందిన నీమ్ ఇప్పటికీ బ్యూటీ, పర్సనల్ కేర్‌లో అర్థవంతమైన మార్పును తీసుకురావడంలో ఎంత బలంగా ఉందో తెలియజేస్తుందన్నారు. ఈ ఈవెంట్ ద్వారా ప్రతి ఒక్కరి చర్మం.. మృదువుగా, సమర్థవంతంగా, ప్రేమతో నిండినదిగా ఉండే వాతావరణాన్ని సృష్టిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా హిమాలయ వెల్‌నెస్ ఫేస్ కేర్ కేటగిరీ జనరల్ మేనేజర్ అభిషేక్ అసాట్ మాట్లాడుతూ హిమాలయ ఎప్పుడూ ప్రకృతితో కూడిన చర్మ సంరక్షణ పరిష్కారాలు అందించడానికే కట్టుబడి ఉన్నారు. గత రెండు దశాబ్దాలుగా నీమ్ మా సిగ్నేచర్

ప్రయాణానికి గుండెకాయలా ఉందన్నారు. మొటిమలు, మొటిమలతో కూడిన సాధారణ సమస్యల కోసం కోట్లాది వినియోగదారులు మమ్మల్ని నమ్మేలా చేసిందన్నారు. కొత్త 5 పార్ట్ నీమ్ ఫార్ములేషన్ ఈ నమ్మకాన్ని మరింత బలపరుస్తుందన్నారు. చర్మ సంరక్షణ అనేది కేవలం మొటిమలను నియంత్రించడమే కాకుండా, మొత్తం చర్మ ఆరోగ్యాన్ని సంపూర్ణంగా సంరక్షించే దిశగా ఉన్నదని నిర్ధారిస్తోందని వివరించారు.ఈ సందర్భంగా బాలీవుడ్ స్టార్ నితాన్షి గోయల్ మాట్లాడుతూ పూర్తిగా లోపరహితంగా కనిపించాలనే ఒత్తిడి ఎక్కువగా ఉండే తరంలో నిజమైన చర్మమే అందమైనది అని మనం గుర్తుచుకోవాలన్నారు. హిమాలయ 'వరల్డ్ ఆఫ్ నీమ్' మనందరికీ కావాల్సిన ఒక కీలక సందేశాన్ని ఇస్తుందన్నారు. తమ చర్మాన్ని దాచుకోవాల్సిన అవసరం లేకుండా, నిస్సందేహంగా స్వీకరించి, ఆత్మవిశ్వాసంతో జీవించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా ప్రముఖ చర్మ నిపుణురాలు, సెలబ్రిటీ డెర్మటాలజిస్ట్ డాక్టర్ రష్మి శెట్టి ప్యానెల్‌లో రోజువారీ చర్మ సంరక్షణలో నీమ్ పాత్రను వివరించారు. మొటిమలు అత్యంత సాధారణమైన చర్మ సమస్యల్లో ఒకటన్నారు. ఇది సహజమైనదే అయినా, దానిపై ఉన్న అపోహ, మనుషులపై ఎక్కువగా ప్రభావం చూపిస్తుందన్నారు. నీమ్ శక్తివంతమైన యాంటీబాక్టీరియల్ లక్షణాలతో భారతదేశంలో శతాబ్దాలుగా నమ్మకాన్ని పొందిందన్నారు. సరైన విధంగా ఉపయోగిస్తే ఇది చర్మంతో సామరస్యంగా పని చేసి, మృదువైన, సమర్థవంతమైన, సైన్స్ ఆధారిత సంరక్షణను అందిస్తుందన్నారు. ఇది కేవలం మొటిమలను నియంత్రించడమే కాకుండా, ప్రజలు తమ చర్మం గురించి గర్వపడేలా, ఆత్మవిశ్వాసం పొందేలా చేస్తుందన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమం ద్వారా హిమాలయ వెల్‌నెస్ చర్మ సంరక్షణపై ఉన్న దృక్పథాన్ని తొలగించేందుకు యువత ఆరోగ్యకరమైన, సంపూర్ణమైన చర్మ సంరక్షణ విధానాన్ని స్వీకరించేందుకు దేశవ్యాప్తంగా చర్మ ప్రారంభించడమే లక్ష్యంగా పెట్టుకుంది. 'వరల్డ్ ఆఫ్ నీమ్' కేవలం ఒక ఈవెంట్ మాత్రమే కాదు, అది ఒక ఉద్యమం. పింపుల్ యాక్నే పాజిటివిటీ దే ద్వారా స్వీయ స్వీకారం, ఆత్మవిశ్వాసం, ప్రకృతి శక్తితో కూడిన సంరక్షణ అనే సందేశాన్ని వ్యాప్తి చేయడం దీని ఉద్దేశ్యం. ఈ సందర్భంలో హిమాలయ, దేశవ్యాప్తంగా ఐదు లక్షలకు పైగా విద్యార్థులను చేరుకునే పాఠశాల స్థాయి కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఇందులో విద్యార్థులకు పింపుల్ పాజిటివిటీ గురించి, పింపుల్స్‌ను సమర్థవంతంగా ఎదుర్కొనే విధానాల గురించి అవగాహన కల్పించనున్నారు.

# పంట కోత ప్రయోగాలు, డిజిటల్ క్రాప్ బుకింగ్ సమర్థవంతంగా నిర్వహించాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్.




గద్వాల, లోకల్ గైడ్ :ప్రతి గ్రామంలో పంట కోత ప్రయోగాలు, డిజిటల్ క్రాప్ బుకింగ్, యూరియా సరఫరా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ సమావేశ హాల్ అందు భారత ప్రభుత్వం రూపొందించిన డిజిటల్ యాప్ ద్వారా పంట కోత ప్రయోగాలను నిర్వహించే విధానంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డిజిటల్ యాప్ ద్వారా పంట కోత ప్రయోగాలను సరిగా నిర్వహించడం ఎంత ముఖ్యమో వివరించారు. ప్రతి ప్రాథమిక కార్యకర్త (ఎంపిఎస్ఓలు, ఎ.ఈ.ఓ లు) వారికి కేటాయించిన గ్రామాల్లో ఎటువంటి పొరపాట్లు లేకుండా పంట కోత ప్రయోగాలు నిర్వహించి, ఫలితాలను యాప్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని సూచించారు. అదేవిధంగా డిజిటల్ క్రాప్ బుకింగ్ సౌకర్యం ద్వారా రైతుల అవసరాలను తీర్చడం, ప్రతి గ్రామంలో అవసరమైన యూరియా సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి యోగానంద్, జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, సహాయ వ్యవసాయ అధికారి సంగీత లక్ష్మి, ఉప గణాంక అధికారులు నాగార్జునుడు, హరికృష్ణ, హైమవతి, మండల వ్యవసాయ అధికారులు, మండల ప్రణాళిక అధికారులు వ్యవసాయ విస్తరణ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నార్కట్ పల్లి చెరువు ను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు

## నకిరేకల్ శాసనసభ్యులువేముల వీరేశం



నార్కట్ పల్లి, ఆగస్టు 29 ( లోకల్ గైడ్): పెద్ద చెరువు ని అన్ని విధాల అభివృద్ధి చేసి ప్రజలకు ఉపయోగపడే విధంగా కృషి చేస్తున్నట్లు నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తెలిపారు. శుక్రవారం నకిరేకల్ క్యాంప్ కార్యాలయంలో నీటి పారుదల శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి కేవలం నార్కట్ పల్లి పెద్ద చెరువుని పూర్తి చేసేందుకు వివిధ అధికారులతో చర్చించారు. చెరువును వెడల్పు పెంచి, లైటింగ్, గార్డెన్, ప్రజలు వాకింగ్ చేసేందుకు ఉపయోగపడే విధంగా ఇంటర్ లైటింగ్ ఏర్పాటు చేయాలని, బతుకమ్మ పండక్కి కట్టమైసమ్మ దేవాలయం ఇరువైపులా ఘాటు ఏర్పాటు చేసి బతుకమ్మలను చెరువులో వేసేందుకు ప్రత్యేక స్థలం ఏర్పాటు చేయాలని, చెరువు వద్దకు వెళ్లేందుకు ప్రజలకు రోడ్డు మార్గం సులువుగా ఉండే విధంగా రోడ్డును ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. బతుకమ్మ పండుగ వరకు చెరువు వైశాల్యం పెంచి ప్రజలు అక్కడే బతుకమ్మ సమర్పించే విధంగా ఉండాలని ప్రత్యేకంగా సూచించారు

# మహిళల ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పడాలి

## - జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :గ్రామీణ మహిళా స్వయం సహాయక సంఘాలచే తయారు చేసిన ఉత్పత్తులను కొనుగోలు చేసి, మహిళల ఆర్థికంగా ఎదగడానికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అనంత కన్వెన్షన్ హాల్‌లో స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన "ఆకాంక్ష హాట్ %-% ఎగ్జిబిషన్ %-% సేల్"లో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా గద్వాల్ పట్టు చీరల స్టాల్‌ను పరిశీలించి గద్వాల్ చీరల ప్రాధాన్యతను విస్తృతంగా తెలియ జేయడానికి రాష్ట్ర ఉత్సవాల్లో హైదరాబాద్ శిల్పారామంలో ప్రత్యేక స్టాల్లు ఏర్పాటు చేస్తామని తెలిపారు. మహిళలు ప్లాస్టిక్ వినియోగం లేకుండా చెంగ పొట్టుతో తయారు చేసిన టీ కప్పులు, పేపర్ ప్లేట్లు, పర్యావరణహిత వినాయక విగ్రహాలను పరిశీలించి అభినందించారు. ఈ రంగం అభివృద్ధికి ఇంక్యుబేషన్ పార్క్ లో స్థలం కేటాయిస్తామని, బ్యాంకుల సబ్సిడీ రుణ సౌకర్యాలను కల్పిస్తామని అన్నారు. స్టాల్స్ లో ప్రదర్శించబడిన అన్ని ఉత్పత్తులను పరిశీలించి, అవసరమైన రుణాలను బ్యాంకు లింకేజీ ద్వారా అందిస్తామని తెలిపారు. మహిళలు నాణ్యమైన ఉత్పత్తులు తయారు చేసి మార్కెట్‌లో విక్రయించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగ్ రావు, పీడీ శ్రీనివాస్, గట్టు ఎంపీడీఓ చెన్నయ్య, అన్ని మున్సిపాలిటీల మహిళా సంఘాలు, మెప్మా సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వెంకటరెడ్డి మరణం తీరని లోటు.

## వారెన్నో సామాజిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారు.

### విద్యావేత్తగా సాహితీ అభిలాషకుడిగా సమాజానికి ఎనలేని సేవలు అందించారు.

### మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్ రెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్).స్థానిక చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన దివంగత కొండకింది చిన్న వెంకటరెడ్డి దశదినకర్మ లో మాజీ మంత్రి ,సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీష్ రెడ్డి ,మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, కంచర్ల భూపాల్ రెడ్డి తో కలిసి నివాళు లర్పించారు.. ఈ సందర్భంగా జగదీష్ రెడ్డి మాట్లాడుతూ చిన వెంకట్ రెడ్డి మరణం.. తీరనిలోటని.. వారెన్నో... సామాజిక కార్యక్రమాల్లో, పాలుపంచుకున్నారని, విద్యావేత్తగా, సాహితీ అభిలాషకుడిగా... ఎనలేని సేవలందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ మాజీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, అభిమన్యు శ్రీనివాస్ పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్.. నల్గొండ మండల పార్టీ అధ్యక్షుడు దేప వెంకటరెడ్డి,మాజీ కౌన్సిలర్4 మారగోని గణేష్, రావుల శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ మండలం పార్టీ కార్యదర్శి బడుపుల శంకర్ మాజీ సర్పంచ్ నాగుల నరసింహ, విద్యార్థి నాయకుడు బొమ్మరబోయిన నాగార్జున గాదె వివేక్ రెడ్డి మెండు చంద్రశేఖర్ రెడ్డి తదితరులు వెంట ఉన్నారు.

# నల్లగొండ కొత్త కలెక్టర్ కార్యాలయ భవనం గ్రౌండ్ డిసెంబర్ లోగా, మొత్తం భవనాన్ని వచ్చే సంవత్సరం జూన్ రెండు నాటికి పూర్తి చేయాలి.

## రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి.( లోకల్ గైడ్)నల్గొండ కొత్త కలెక్టర్ కార్యాలయ భవనం గ్రౌండ్ ఫ్లోర్ ను డిసెంబర్ లోగా, మొత్తం భవనాన్ని వచ్చే సంవత్సరం జూన్ 2 నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు.శుక్రవారం ఆయన పాత కలెక్టర్ కార్యాలయం వెనకవైపు నిర్మిస్తున్న నూతన కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ పనులను అకస్మికంగా తనిఖీ చేశారు. 82 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో మూడు అంతస్తులతో నిర్మిస్తున్న ఈ భవనంలో పూర్తిగా రెవెన్యూ విభాగం, జిల్లా కలెక్టర్ ,అదనపు కలెక్టర్ల ఛాంబర్లు, మంత్రి ఛాంబర్, ఉండేలా ఏర్పాటు చేయాలని, పాత కలెక్టర్ కార్యాలయంలో పూర్తిగా జిల్లాలోని అన్ని శాఖల అధిపతుల కార్యాలయాలు ఏర్పాటు చేయాలని, ఇందుకుగాను పాత కలెక్టర్ కార్యాలయాన్ని పూర్తిగా ఆధునీకరించాలని ఆదేశాలు జారీ చేశారు. కొత్త కలెక్టర్ కార్యాలయంలో మీటింగ్ హాల్ ను ఫాల్ సీలింగ్,ఎల్ ఈ డి స్క్రీన్లు, అన్ని సౌకర్యాలతో నిర్మించాలని చెప్పారు. కొత్త కలెక్టర్ కార్యాలయ భవన నిర్మాణ అంచనాలను ఎట్టి పరిస్థితుల్లో మార్చకూడదని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. గ్రౌండ్ ఫ్లోర్ ను డిసెంబర్ నాటికి పూర్తి చేసి ఇవ్వాలని, కార్యాలయ భవనం మొత్తాన్ని జూన్ 2 నాటికి పూర్తి చేసి అప్పగించాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. భవన నిర్మాణ పనులు, నాణ్యత పై ప్రత్యేక దృష్టి



నిలిపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కి కోరారు. నల్గొండ కొత్త కలెక్టర్ కార్యాలయ నిర్మాణం ఆయా జిల్లాలలో ఉన్న సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవనాల కన్నా బాగుండాలని అన్నారు. ఈ కార్యాలయం మొత్తం పూర్తి అయితే బయట ఉన్న డీఈఓ ,డీఎంహెచ్ఓ కార్యాలయాలను ఇక్కడికి తీసుకురావడం జరుగుతుందని మంత్రి వెల్లడించారు.ఈ సందర్భంగా మంత్రి బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాహెబ్ దర్గా గుట్టలపై నిర్మిస్తున్న ఘాట్ రోడ్ల నిర్మాణ పనులపై ఆర్ అండ్ బి అధికారులతో సమీక్షించారు. రెండు గుట్టలపై నిర్మిస్తున్న ఘాట్ రోడ్లకు సంబంధించి ఇప్పటివరకు 5 కిలోమీటర్ల రోడ్డు పూర్తయిందని ఆర్ అండ్ బి అధికారులు మంత్రికి తెలిపారు. సాధ్యమైనంత త్వరగా ఘాట్ రోడ్ల నిర్మాణాలను పూర్తిచేయాలని మంత్రి ఆదేశించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్ అండ్ బి సూపరింటెండెంట్ ఇంజనీర్ వెంకటేశ్వరరావు, ఆర్ అండ్ బి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రెడ్డి , నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, కాంట్రాక్టర్ రామ్ ప్రసాద్, ఇతర అధికారులు, తదితరులు ఉన్నారు

## సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైన పర్వతాలు, జంగయ్యకు సన్మానం

షాద్ నగర్ సీపీఐ ఏఐఎస్ఎఫ్ నాయకుల సమక్షంలో సన్మానం



( లోకల్ గైడ్ షాద్ నగర్ )భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నాలుగో మహాసభలలో షాద్నగర్ నియోజకవర్గం చెందిన నాయకులు కామ్రేడ్ పానుగంటి పర్వతాలు 3వ సారి రాష్ట్ర సమితి సభ్యునిగా ఎన్నికయ్యారు మొదటిసారిగా ఈ నియోజకవర్గానికి చెందిన కామ్రేడ్ బుద్ధుల జంగయ్య రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన సందర్భంగా వారికి ఈరోజు షాద్నగర్ పట్టణంలో ఘనంగా శాలువాలతో సన్మానం చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ నాయకులు జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం శ్రీను మండల కార్యదర్శిలు ఎండి వెంకటేష్ గడ్డం జంగయ్య శకీల్ నర్సింలు ఎం గోవింద నాయక్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ తదితరులు కామ్రేడ్ పర్వతాలుకి కామ్రేడ్ బుద్ధుల జంగయ్య కి సన్మానం చేశారు ఈ సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పనుగంటి పర్వతాలు మాట్లాడుతూ... ఖిల భారత మాజీ ప్రధాన కార్యదర్శి మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మరణం యావత్ కమ్యూనిస్టు ఉద్యమానికి ప్రజలకు తీవ్రమైన నష్టం కలిగించే బాధాకరమైన విషయం అని ఆయన సంస్మరణ సభ ఆగస్టు 30న రవీంద్రభారతిలో జరుగుతున్నందున ఈ నియోజకవర్గంలో ఉంటే పెద్ద ఎత్తున కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

## విద్యాసంస్థల ను నెలకొల్పి, లాభ పేక్ష లేని విద్యను అందించిన విద్యావేత్త చిన్న వెంకటరెడ్డి

మంత్రి కోమటిరెడ్డి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్)స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ విద్యావేత్త కొండకింది చిన వెంకట్ రెడ్డి దశదిన కర్మ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చి , ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు."విద్య ప్రతి పౌరుని ప్రాథమిక హక్కు" అన్న నమ్మకంతో విద్యా సంస్థలు నెలకొల్పి, లాభాపేక్ష లేని విద్యను అందించారు. విద్యావేత్తగా ఆయన చేసిన కృషి అపారమైనది అని వారి ఆశయాలు, స్ఫూర్తిని కొనసాగిస్తూ ముందుకు సాగడం మా బాధ్యతగా భావిస్తున్నాను అని మంత్రి అన్నారు

## సత్ప్రవర్తన క్రమశిక్షణ క్రీడలతోనే సాధ్యం

ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):క్రీడలతోనే సత్ప్రవర్తన సాధ్యమని జనగామ సోషల్ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం జనగామ కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ బాయ్స్ జూనియర్ కాలేజీ లో నెహ్రూ యువ కేంద్రం మై భారత్ ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని భారత హాకీ దిగ్గజం మాంత్రికుడు శ్రీ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా ఆయన స్ఫూర్తితో మనం క్రీడాకారులమంతా విశ్వవేదికలపై భారత ఖ్యాతిని చాటాలని కోరుకుంటూ జాతీయ క్రీడ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి క్రీడా పోటీలను ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా సన్మార్గంలో ప్రయాణించేందుకు క్రీడలు ఎంతో దోహదపడతాయని ఆయన అన్నారు. ప్రస్తుతం యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ జీవితాలను దుర్భరం చేసుకుంటున్నారని అన్నారు. పూర్వం తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన పై దృష్టి మళ్లించి మందలించే ప్రయత్నం చేయలన్నారు. పాఠశాలల్లో గురువులు విద్యార్థుల పట్ల కొంత భయం చెప్పి అవసరమైతే దండించి సన్మార్గంలో పెట్టి పెద్దల పట్ల గౌరవభావంగా మెలిగేందుకు కృషి చేసేవారన్నారు. ప్రస్తుతం ఆ పరిస్థితులు తల్లిదండ్రులు కల్పించకపోవడం వల్ల చిన్నతనం నుండి క్రమశిక్షణ కొరవడి సమాజానికి విఘాతం కలిగించే యువ శక్తులుగా తయారవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా తల్లిదండ్రులు తమ పిల్లలను సత్ప్రవర్తన కలిగిన యువకులుగా తీర్చిదిద్దేందుకు గురువులతో సమన్వయం చేసుకునేవిధంగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్రం పూర్వపు క్రీడోత్సవాల ఆర్గనైజర్ మంద రాజేష్,పిడి కిషన్, వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు, జూనియర్ ప్రిన్సిపల్ రవీందర్,స్టాఫ్ ప్రెసిడెంట్ కే.వేణుమాధవ్ రావు, ఫుట్బాల్ కోచ్ లింగయ్య నాయక్, పిటి వేణు తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ పార్టీ జిపి కార్మికులకు ఇచ్చిన ఎన్నికల వాగ్దానాలు అమలు చేయాలి

**మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి పెండింగ్ వేతనాలు వెంటనే ఇవ్వాలి.లేదంటే నిరవధిక సమ్మె తప్పదు.**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ.**



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .(లోకల్ గైడ్). గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం డిపిఓ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ హాజరైన ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందర మేము అధికారంలోకి వస్తే కార్మికులందరికీ కనీస వేతనాలు అమలు చేస్తామని, మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేస్తామని, అర్హత కలిగిన కార్మికులను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు.అధికారంలోకి వచ్చి 19 నెలలు గడుస్తున్నా ఏ ఒక్క సమస్య పరిష్కరించలేదని విమర్శించారు.వేతనాలు కూడా సకాలంలో రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పోరాడితేనే వేతనాలు వచ్చే పరిస్థితి వచ్చిందని అన్నారు. గతంలో గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మెలు చేసినప్పుడు తమ మద్దతు ఇచ్చి మేము అధికారంలోకి వస్తే సమస్యలన్నీ తీరుస్తామని చెప్పిన వారు నేడు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికులకు సెలవు ఇవ్వకుండా అధిక పనిగంటలతో స్పెషల్ ఆఫీసర్ల వేధిస్తున్నారని ఆరోపించారు.సెలవుల పేరుతో వేతనాలు అడ్డగోలుగా కోత విధిస్తున్నారని అన్నారు. బట్టలు సబ్బులు చెప్పులు నూనెలు, పోస్టల్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని ఆదేశాలు ఉన్న నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 2న ఎంపీడీవో ఆఫీస్ ల ముందు ధర్నాలు చేస్తామని అప్పటికి పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, యూనియన్ జిల్లా అధ్యక్షుడు పోలే సాంబయ్య, జిల్లా నాయకులు అవుతా రవీందర్,పోలే సత్యనారాయణ, వరికుప్పల ముత్యాలు, యూనియన్ నాయకులు పొన్న అంజయ్య,పి సర్వయ్య,ఎండి జహీర్, ఎర్ర అరుణ, జానయ్య, రామలింగయ్య, ఇరిగి ఎల్లేష్, పెద్దమ్మ, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ నియోజకవర్గంలో మంత్రి జూపల్లి సుడిగాలి పర్యటన

ఉదయం నుంచి సాయంత్రం వరకు విస్తృత పర్యటన,

పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు

పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లా,కొల్లాపూర్ నియోజకవర్గంలో పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు సుడిగాలి పర్యటన చేశారు. వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో ఉదయం నుంచి సాయంత్రం దాకా విస్తృతంగా పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.

**రైతులు విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరగక్కర్లేదు,..**

**వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను వెంటనే ఇవ్వాలి,**



వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల కోసం రైతులు విద్యుత్ కార్యాలయాల చుట్టూ తిరగక్కర్లేదని, డీడీలు కడితే సరిపోతుందని, విద్యుత్ స్తంభాలు, వైర్లు మోయాల్సిన అవసరం లేదని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. డీ.డీ. కట్టిన 60 రోజుల్లో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ ఇవ్వాల్సిన బాధ్యత విద్యుత్ శాఖ అధికారులపై ఉందని చెప్పారు. శుక్రవారం వనపర్తి జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని పానగల్, చిన్నంబావి మండలాల్లో మంత్రి జూపల్లి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పానగల్ మండలం దావాజిపల్లి గ్రామంలో రూ. 1.96 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ కు ఆయన శంఖుస్థాపన చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంత్రి భూమిపూజ చేశారు. అదేవిధంగా చిన్నంబావి మండలం అయ్యవారి పల్లి గ్రామ పరిధిలో ఒక 33/11 కెవి సబ్ స్టేషన్ ను శంఖుస్థాపన చేశారు. ఇందిరమ్మ ఇంటికి భూమి పూజ సైతం చేశారు. అయ్యవారి పల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రానికి భూమి పూజ చేశారు. అనంతరం చిన్నంబావి మండల కేంద్రంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 23 మంది మహిళా లబ్ధిదారులకు ఉచిత కుట్టు మిషన్లను మంత్రి పంపిణీ చేశారు. ఆయా గ్రామాల్లో లబ్ధిదారులకు సి.యం. రిలీఫ్ ఫండ్ చెక్కులను సైతం అందజేసారు. అర్హులైనప్పటికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కాకపోతే వారికి ప్రత్యేకంగా ఇండ్లు కేటాయిస్తామని భరోసానిచ్చారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... వ్యవసాయ బోరు బావికి విద్యుత్ కనెక్షన్ ఇవ్వడానికి విద్యుత్ శాఖ ద్వారా ట్రాన్స్ఫార్మర్, సరిపడ విద్యుత్ స్తంభాలు, కాసారాలు, ఇతర సామాగ్రిని కాంట్రాక్టర్లకు ఇచ్చి పని చేసినందుకు డబ్బులు కూడా మంజూరు చేయడం జరుగుతుందని కానీ క్షేత్ర స్థాయిలో చూస్తే రైతు స్తంభాలు, వైర్లు, ఇతర పనిముట్లు కొని స్తంబాలు సైతం మోస్తున్నారని అన్నారు. ఇక నుండి ఇలా జరగడానికి వీల్లేదని రైతు డి.డి కట్టి దరఖాస్తు చేసుకుంటే నిర్ణీత గడువు 60 రోజుల్లో ట్రాన్స్ఫార్మర్ బిగించి కనెక్షన్ ఇచ్చే బాధ్యత విద్యుత్ శాఖదే అని కరాఖండిగా తేల్చిచెప్పారు.పారదర్శకంగా ఇందిరమ్మ లబ్ధిదారులు ఎంపిక, %ా%.. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేయాలని, రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే మంజూరు చేయాలని స్పష్టం చేశారు. అనర్హులకు ఇండ్లను మంజూరు చేస్తే సంబంధిత అధికారులపై క్రిమినల్ కేసులు పెట్టాలని కలెక్టర్ ఆదర్శ్ సురభిని ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల మంజూరు గురించి ఎవరికీ రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఇల్లు కట్టుకోలేని నిరుపేదలు ఉంటే మహిళా సంఘాల నుండి బ్యాంకు రుణం ఇప్పించి బిల్లు పాస్ అయ్యాక తిరిగి వాటిని చెల్లించే విధంగా చూస్తామని చెప్పారు. దావాజిపల్లి నుండి పుల్గర్ చర్ల వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి రూ. 37 కోట్లు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. భారీ వర్షాల వల్ల చెరువులు, కుంటలు, కాల్వలు తెగిపోవడం కానీ, పంటనష్టం జరిగినట్లైతే.. అధికారులతో సమీక్ష నిర్వహించి, క్షేత్రస్థాయిలో నివేదిక తెప్పించుకుని, సమగ్ర నివేదికను సమర్పించాలని కలెక్టర్ ను మంత్రి ఆదేశించారు. గత పదేండ్ల పాలనలో రూ. 8 లక్షల కోట్లు అప్పులు చేశారని, వాటికి నెలకు రూ. 6500 వడ్డీలు కడుతున్నామని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఇంత అప్పులు ఎన్నడూ చేయలేదని అన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఆరు గ్యారంటీలను చిత్తశుద్ధితో అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500కే సబ్సిడీ గ్యాస్ సిలిండర్, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, పేదలకు సన్న బియ్యం పంపిణీ ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, సన్నాలకు రూ. 500 బోనస్, మహిళలకు వడ్డీ లేని రుణాలు వంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ... పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ఏర్పడక ముందు 22 మంది ముఖ్యమంత్రులు 64 సంవత్సరాలు పరిపాలించి 65 వేల కోట్లు అప్పులు చేశారని, గత ప్రభుత్వం 10 సంవత్సరాలలో 8 లక్షల కోట్లు అప్పులు చేసిపోయారని తెలిపారు. వారు చేసిన అప్పులకు నెలకు వడ్డీ 6500 కోట్లు చెల్లించాల్సి వస్తుందన్నారు. ఇంత అప్పుల భారం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చుతుందన్నారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండరు, ఇందిరమ్మ ఇళ్లు తదితర సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపన,. వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం పెద్దదగడ గ్రామంలో రూ. 3 కోట్ల వ్యయంతో చేపట్టనున్న శ్రీ తిరుమలనాథ స్వామి ఆలయ మల్టి కల్చరల్ ఆడిటోరియం నిర్మాణానికి పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శంకుస్థాపన చేశారు. తకుముందు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, అధికారులు మంత్రి జూపల్లికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తాను పుట్టి పెరిగిన ఊరికి మంచి వైభవం తీసుకురావాలనే ఉద్దేశ్యంతో పెద్దదగడ గ్రామ పంచాయతీలోని శ్రీ తిరుమల నాథ స్వామి దేవాలయ నిర్మాణానికి రూ. ఒక కోటి, మల్టీ కల్చరల్ ఆడిటోరియం నిర్మాణానికి రూ. 3.00 కోట్లు మంజూరు చేసినట్లు చెప్పారు.గ్రామంలో వివాహాలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు కల్చరల్ ఆడిటోరియం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. నెలరోజుల్లో టెండర్లు పిలిచి పనులు ప్రారంభించి ఆరు నెలల్లో ప్రారంభోత్సవం చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో రోడ్ల బాగు చేయించడం, డబుల్ రోడ్లు వేయడానికి రూ.200 కోట్లు మంజూరు చేశామని, అందులో భాగంగా చిన్నంబావి మండలంలో సైతం అన్ని రోడ్ల నిర్మాణం, మరమ్మత్తులు చేయిస్తామని వివరించారు. పాఠశాల భవన నిర్మాణ పనులు వెంటనే పూర్తి చేయాలి,. చిన్నంబావి మండలం చిన్నదగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న పనులను వెంటనే పూర్తి చేయాలని పర్యాటక, సాంస్కృతిక, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. శుక్రవారం వనపర్తి జిల్లా పానగల్, చిన్నంబావి మండలాల పర్యటన సందర్భంగా మధ్యాహ్నం చిన్నదగడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంత్రి ఆకస్మికంగా సందర్శించారు. వర్షం పడిన ప్రతిసారీ పాఠశాల భవనం కురుస్తుందని, భవనం శిథిలావస్థకు చేరిందని, కొత్తగా మంజూరు అయి నిర్మిస్తున్న పాఠశాల భవనాన్ని కాంట్రాక్టర్ అసంపూర్తిగా వదిలేసి వెళ్లిపోయారని ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన మంత్రి పాఠశాల నిర్మాణానికి రూ.96 లక్షలు మంజూరు చేస్తే గత నాలుగు సంవత్సరాల నుండి పూర్తి చేయకుండా మధ్యలోనే అసంపూర్తిగా వదిలేసిన కాంట్రాక్టును వెంటనే రద్దు చేసి కొత్తగా టెండర్ పిలవాలని పంచాయతీ రాజ్ ఎస్. ఈ ను ఫోన్ ద్వారా ఆదేశించారు. త్వరితగతిన కొత్తగా టెండరు పిలిచి అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవన నిర్మాణం పూర్తి అయ్యే విధంగా చూడాలన్నారు. ఇప్పటికే మంజూరు అయిన రూ.96 లక్షల నిధులను అదనంగా మరో రూ. 50 లక్షలు ఇప్పుడే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలకు అన్ని మౌలిక వసతులతో నిర్మాణం పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమాల్లో కలెక్టర్ ఆదర్శ్ సురభి, డి.సి.సి.బి చైర్మన్ విష్ణు వర్ధన్ రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, విద్యుత్ శాఖ ఎస్. ఈ. రాజశేఖరం, డి. ఈ శ్రీనివాసులు, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి అఫ్జల్, జిల్లా సంక్షేమ శాఖ అధికారిని సుధారాణి, తహసిల్దార్ లు సత్యనారాయణ రెడ్డి, ఎంపీడీఓ గోవింద రాజు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.నాగర్కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి మండలం కొండూర్ గ్రామంలో రూ. 2.70 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, ఇందిరమ్మ ఇండ్లు, ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికి, కొల్లాపూర్ మండలం మొలచింతలపల్లిలో 33/11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మంత్రి జూపల్లి శంకుస్థాపన చేశారు.అదేవిధంగా కోడేరు మండలం యేతం ఎక్స్ రోడ్డులో కల్వకోలె నుండి మైలారం వరకు %ూఔణ% రోడ్డుకు శంకుస్థాపన చేశారు.

## శ్రీనిధి పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు....




ఖమ్మం జిల్లా, మధిర లోకల్ గైడ్:-మధిర శ్రీనిధి పాఠశాలలో ప్రముఖ హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఈ రోజు పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు.ఈ సభలో సెక్రటరీ %a% కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బి.అంజన బాబు మేజర్ ధ్యాన్ చంద్ క్రీడా స్ఫూర్తి,భారతదేశానికి ఆయన చేసిన సేవలను గురించి విద్యార్థులకు వివరించారు.పాఠశాల పి.డి కె .ప్రవీణ్ కుమార్ మరియు పి.ఈ.టి షేక్.కరిష్మా క్రీడలు కలిగించే ఆరోగ్య ప్రాముఖ్యత,టీమ్ వర్క్,పట్టుదల వంటి విలువలను వివరంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సి హెచ్.చందు,ఇంచార్జ్ ప్రిన్సిపల్ డి.శ్రీనివాసరావు,ఉపాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు...ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు క్రీడా విలువలు,ఆరోగ్య పద్ధతులు మరియు మేజర్ ధ్యాన్ చంద్ స్ఫూర్తిని తెలియజేయడం జరిగింది...

## భారీ వర్షాల నేపథ్యంలో పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నాం.



నిర్మల్ ఆగష్టు 29 (ప్రజా లక్ష్యం ప్రతినిధి) జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం ఆమె ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి హరికిరణ్‌తో కలిసి భైంసా పట్టణంలోని రావుల్‌నగర్, ఆటోనగర్ ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భారీ వర్షాలు, వరదల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. గడ్డెన్న వాగు ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో అధికంగా రావడంతో గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని, ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా వారిని పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నామని తెలిపారు. ఎప్పటికప్పుడు అధికారులు అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు అందుబాటులో ఉంటారని, ఏవైనా ఇబ్బందులు తలెత్తితే 91005 77132 టోల్ ఫ్రీ నంబర్‌కు సమాచారం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన కలెక్టర్, వరదల కారణంగా ఎవరూ ప్రవాహం నీటిలోకి వెళ్లకూడదని హెచ్చరించారు. ఎన్డిఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. అనంతరం భైంసా మండలంలోని దేగామ వంతెనను కలెక్టర్, ప్రత్యేక అధికారి పరిశీలించారు. వంతెన పరిసర ప్రాంతాలలో వరద పరిస్థితులను గమనించారు. స్థానికులతో మాట్లాడుతూ వరద నీటిప్రమాదం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా కుంటాల మండలంలోని అందకూరు బ్రిడ్జి పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరదల వల్ల వంతెనలు, రహదారులు సర్వే చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దెబ్బతిన్న చోట త్వరలోనే శాశ్వత మరమ్మత్తులు చేయడం జరుగుతుందని తెలిపారు.



ఈ సందర్శనలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్‌కుమార్, ఆర్ అండ్ బి డిఈ సునీల్, మున్సిపల్ కమిషనర్ రాజేష్‌కుమార్, తహసీల్దార్ ప్రవీణ్‌తో పాటు అధికారులు పాల్గొన్నారు.

## డి- 40 కాల్వ ద్వారా చివరి ఆయకట్టు ప్రాంత రైతులకు నీరు అందించాలి

చిన్న పాలేరు పైన మామిడాల

ఆరెగూడెం మధ్యలో రెండు చెక్ డ్యాములు నిర్మించాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్).డి-40 కాలవ ద్వారా చివరి ఆయకట్టు ప్రాంత రైతులకు నీరు అందించాలని చిన్న పాలేరు పైన మామిడాల ఆరెగూడెం మధ్యలో రెండు చెక్ డ్యాములు నిర్మించాలని ముసి %ూ%33 కెనాల్ కు లైనింగ్ ఏర్పాటు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . శుక్రవారం సిపిఎం తిప్పర్తి మండల కమిటీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై అధ్యయన పాదయాత్ర రెండవ రోజు సందర్భంగా వివిధ గ్రామాల్లో పర్యటించారు ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలోకి వెళ్లే లింకు రోడ్లు అద్వానంగా ఉన్నాయని ప్రజలు ప్రయాణించే స్థితిలో లేవని వెంటనే లింక్ రోడ్లను తారు రోడ్లుగా మార్చాలని పెండింగ్లో ఉన్న మామిడాల నుండి గోదారుగూడెం మీదుగా చిరుమర్తి పోయే రోడ్డుని వెంటనే పూర్తి చేయాలని పెండింగ్లో ఉండడం వల్ల ఇక్కడి గ్రామ ప్రజలు అనేక ప్రమాదాల గురి అయ్యారని ఒకరు మృతి చెందడం జరిగిందని అన్నారు వెంటనే రోడ్ల నిర్మాణం కల్వర్టులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు గ్రామాలలో గ్రామ పాలన అధ్వానంగా ఉందని గ్రామాలలో పారిశుద్ధ్యం కరువైందని దానివల్ల



ప్రజలు అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందని అన్నారు వెంటనే గ్రామాలలో శుభ్రత పాటించే విధంగా ప్రభుత్వ అధికారులు చరోవ సిసుకోవలని తీసుకోవాలని డిమాండ్ చేశారు మామిడాల నుండి సర్వారం వరకు మరియు మామిడాల నుంచి అరెగూడెం. యాపలగూడెం నుంచి కొయ్యలపాడు వరకు లింక్ రోడ్లను వేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో అధ్యయన పాదయాత్ర బృందం సభ్యులు సిపిఎం తిప్పర్తి మండల కార్యదర్శి మన్నెం బిక్షం నాయకులు గండమళ్ళ రాములు దోంగరి వెంకన్న భీమగాని గణేష్ జంజీరాల సైదులు పోకల శశిధర్ జంజరాల ఉమా పేరం లింగయ్య ఆవుల సైదులు శ్రీనివాస్ రెడ్డి బీనబోయిన స్వాములు నాగయ్య లింగయ్య సంజీవ రెడ్డి నరేష్ సైదులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ.

- దోమల బెడదను తగ్గించేందుకు ముందస్తు చర్యలు.
- ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బందితో పిచికారి.
- పంచాయతీ కార్యదర్శి దూర దృష్టిపై హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు.



లోకల్ గైడ్/ తాండూర్: గ్రామ ప్రజల ఆరోగ్యం కాపాడటమే ప్రధాన కర్తవ్యమని భావించి,స్థానిక పంచాయతీ కార్యదర్శ లాలప్ప అందుకోసం ప్రత్యేక శ్రద్ధ వాయించారు. శుక్రవారం పెద్దేముల్ గ్రామంలోని ప్రతి వార్డులో ఆశ వర్కర్లు, పంచాయతీ సిబ్బందితో సంయుక్తంగా దోమల పెరుగుదలపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామంలోని వీధి వీధినా తిరిగి దోమల నివారణకు,కాలువలలో నీరు నిలువ ఉండకుండా తొలగించే పనులు చేపట్టారు.మోరీలు, నీటి నిల్వ ప్రదేశాలలో బ్లీచింగ్ పౌడి, సైపర్ మెథ్రిన్ స్ప్రేలు పిచికారీ చేయించి దోమల ఉత్పత్తిని అడ్డుకున్నారు. అంతేకాకుండా, దోమల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గృహాల వద్ద గుంతలు, బకెట్లు, ట్యాంకులు శుభ్రంగా ఉంచాలని పలు సూచనలు చేశారు.ఈ చర్యలతో గ్రామ ప్రజలు సానుకూలంగా స్పందించి, పరిశుభ్రతలో భాగస్వాములు అయినా పంచాయతీ కార్యదర్శి లాలప్ప చేపట్టిన దోమల నివారణ కార్యక్రమానికి హర్షం వ్యక్తం చేశారు. ఫలితంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల భయం తగ్గి ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడంలో ప్రధాన పాత్ర పోషించారని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కారోబార్ నర్సిరెడ్డి, ఆశ వర్కర్లు అనూష, పుష్పమ్మ, మహేశ్వరి, పంచాయతీ సిబ్బంది అంబరప్ప, సంగప్ప, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాల కోసం నిర్మల్ కలెక్టరేట్ ముందు జర్నలిస్టుల నిరసన:

కలెక్టరేట్ ముట్టడి చేసిన టియుడబ్ల్యూజే (ఐ జేయు) సభ్యులు.



నిర్మల్ : లోకల్ గైడ్ :నిర్మల్ జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులు తమ ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టరేట్ ఎదుట భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (%ఖఔజీ-×జీఖ%) ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో, అర్హులైన జర్నలిస్టులందరికీ వెంటనే ఇళ్ల స్థలాలు, రైల్వే పాసులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొండూరు రవీందర్, ప్రధాన కార్యదర్శి వెంక గారి భూమయ్య మాట్లాడుతూజర్నలిస్టుల కుటుంబాల ఆవేదననిరసనకారులు, సమాజంలో ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని గుర్తు చేశారు. పల్లెల నుంచి పట్టణాల వరకు 24 గంటలూ శ్రమిస్తున్నప్పటికీ, తమకు సొంత ఇల్లు లేకపోవడంతో కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఇతర జిల్లాల్లో జర్నలిస్టులకు ఇప్పటికే ఇళ్ల స్థలాలు కేటాయించారని, అదే తరహాలో నిర్మల్ జిల్లాలో కూడా అన్ని మండల కేంద్రాలతో పాటు నిర్మల్ పట్టణంలో ఇళ్ల స్థలాలను మంజూరు చేయాలని కోరారు.సమస్యల పరిష్కారంలో ప్రభుత్వ నిర్లక్ష్యంజర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇళ్ల స్థలాలకు మాత్రమే పరిమితం కాలేదు. వారికి సరైన గుర్తింపు కార్డులు, రైల్వే పాసులు, ఆరోగ్య భీమా వంటి సౌకర్యాలు లేకపోవడం వల్ల నిత్యం ఆర్థికంగా, సామాజికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. చాలామంది జర్నలిస్టులు తక్కువ జీతాలతో పనిచేస్తున్నందువల్ల, తమ కుటుంబాల కనీస అవసరాలను తీర్చడానికే కష్టపడుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో, ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించడానికి చొరవ చూపకపోవడం వారిని మరింత నిరాశకు గురిచేసింది. ప్రభుత్వం స్పందించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు అన్ని సౌకర్యాలను కల్పించాలని, వారి శ్రమను గుర్తించి గౌరవించాలని ఈ నిరసనకారులు డిమాండ్ చేశారు.కలెక్టర్ స్పందనపై ఆశలుతమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని పరిపాలనా అధికారికి అందజేసిన అనంతరం, వారు ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే, ఈ నెల 29న జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమం జర్నలిస్టుల నివాస సమస్య ఎంత తీవ్రంగా ఉందో మరోసారి స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో జాతీయ కమిటీ సభ్యులు గాండ్ల రాజశేఖర్, సోషల్ మీడియా కన్వీనర్ యోగేష్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు టి. రవీందర్, జిల్లా సంయుక్త కార్యదర్శి సట్ల హనుమాన్లు, జల్దా మనోజ్, చావణ్ ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు డిఎస్ మధు , రాహుల్, జై కుమార్, సవీణ్, చంద్ర మోహన్ గౌడ్, లక్ష్మీనారాయణ. వరప్రసాద్, రమణ, లింగేశ్వర్, నవీన్, నరేష్ గౌడ్, సట్ల శంకర్, జి అశోక్, కే రమేష్, కే రాజు, ఈ సంకేత్ వర్ధన్, కైసర్ సాజిద్, కౌసర్ జానీ, సిహెచ్ రవి, ఆడెపు శ్రీనివాస్, వడ్లకొండ నరేష్,జిల్లాలోని పలు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని తమ సంఘీభావాన్ని తెలియజేశారు

# మిగిలిన సీట్ల కోసం స్పాట్ అడ్మిషన్లు.

- అభ్యర్థుల నుండి దరఖాస్తుల ఆహ్వానం.
- మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ గాయత్రి వెల్లడి.




లోకల్ గైడ్/తాండూర్: పెద్దేముల్ మండల పరిధిలోని గొట్లపల్లి ఆదర్శ పాఠశాల, కళాశాలలో మిగిలిన సీట్ల కోసం అభ్యర్థుల నుంచి దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ గాయత్రి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఖాళీలకు సంబంధించి ఆమె మాట్లాడుతూ... 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు, ఇంటర్ మొదటి సంవత్సరములో కాలి సీట్లు మిగిలి ఉన్నట్లు స్పష్టం చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, సిఇసి, ఎంఈసి, లో కాలి సీట్లు ఉన్నాయని, పదో తరగతి పూర్తయిన విద్యార్థులు పని సమయంలో నేరుగా కళాశాలకు వచ్చి అడ్మిషన్లు పొందాలని వెల్లడించారు. అదేవిధంగా మా పాఠశాల, కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులచేత విద్యను అందిస్తున్నామని అన్నారు. విశాలమైన క్రీడా మైదానం తో పాటు, విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు వ్యాయామ ఉపాధ్యాయులతో అన్ని వసతులు కల్పిస్తామని ఆమె తెలిపారు.

# తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలి.

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్.



నిర్మల్ : లోకల్ గైడ్ :గ్రామ పంచాయతీల సాధారణ ఎన్నికల నేపథ్యంలో తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను ఇప్పటికే ప్రదర్శించామని తెలిపారు. ఈ జాబితాలపై అభ్యంతరాలను ఈ నెల 30వ తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. ఆ తరువాత సెప్టెంబర్ 2న గ్రామ పంచాయతీ, వార్డు వారీగా ఫోటోలతో కూడిన తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలు లేకుండా రాజకీయ పక్షాలు సహకరించాలని, ఓటరు జాబితాలు, పోలింగ్ కేంద్రాలపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా గడువులోగా సమర్పించాలని సూచించారు. అభ్యంతరాలను పరిశీలించి తుది జాబితాలో సవరణలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రవణ్ రెడ్డి, ఎంఐఎం నాయకుడు మజార్, బీఆర్ఎస్ నేత కోరిపెల్లి రాంకిషన్ రెడ్డి, రమేష్, టీడీపీ రమేష్, వైఎస్ఆర్సీపీ నరేష్, ఆమ్ ఆద్మీ పార్టీ హైదర్, తదితరులు పాల్గొన్నారు

# లక్ష్మిదేవిపల్లి వద్ద ప్రాజెక్టు నిర్మాణంతో షాద్ నగర్, పరిగి ప్రాంతాలకు నీరందిస్తాం.

ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, రామ్మోహన్ రెడ్డి.

పరిగి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశం.

రూ. 20వేల కోట్ల నిధులు కేటాయించేలా సీఎం రేవంత్ రెడ్డి చర్యలు





తెలంగాణ(లోకల్ గైడ్) జిల్లేడు చౌదరిగూడెం.షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో గల జిల్లేడు చౌదరిగూడెం మండలం పద్మారం గ్రామ పరిధిలోని లక్ష్మి దేవిపల్లి ప్రాజెక్టు నిర్మాణంతో షాద్ నగర్ ,పరిగి ప్రాంత ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్, పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డిలు స్పష్టం చేశారు. గురువారం రంగారెడ్డి జిల్లా పరిగి నియోజకవర్గ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎన్నో ఏళ్లుగా రైతులు ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్టును గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ఆందోళనలపై అక్రమ కేసులు పెట్టిందని విమర్శించారు. ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఈ ప్రాజెక్టుకు ఆమోదం లభించిందని తెలిపారు. షాద్ నగర్ తో పాటు చేవెళ్ల, పరిగి, వికారాబాద్ నియోజక వర్గాల ఆయా ప్రాంతాలకు కూడా లాభం చేకూరుతుందని చెప్పారు. గతంలో తాను, పాలమూరు ఐక్యవేదిక కన్వీనర్ రాఘవులు చేసిన పోరాటం ఫలితమే ఇదని, రైతుల సాగునీటి సమస్య తీరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉమ్మడి పాలమూరు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాల రైతులు పొట్టగొట్టి పేర్లు ఊర్లు మార్చి ఈ ప్రాంతానికి రావలసిన నీటిని తమ ప్రాంతానికి తరలించాలని ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై బిఆర్ఎస్ పార్టీని నిలదీస్తాం అని హెచ్చరించారు. కొందుర్గు మండలం లక్ష్మీదేవి పల్లి వద్ద సాగునీటి ప్రాజెక్టు నిర్మిస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందని అన్నారు, పట్టుపడితే విడువం ఈ ప్రాంతానికి నీళ్లు వచ్చేదాకా పోరాడుతూనే ఉంటాం అని ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్ రామ్మోహన్ రెడ్డిలు ధీమా మా వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాకు సాగునీరు రాకుండా చేసిన నాయకులు ఎవరో జనాలకు తెలుసు అన్నారు. ఆనాడు నిస్వార్థంతో సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని గుర్తు చేశారు. తెలంగాణ తెచ్చుకున్నది నీళ్ల నిధులు నియామకాల కోసమని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును గత పాలకులు పేరు మార్చి పాలమూరు రంగారెడ్డి తీసుకువచ్చారని అన్నారు. వాళ్లకు అధికారం ముఖ్యం మాకు ప్రజా శ్రేయస్సు ముఖ్యం అని స్పష్టం చేశారు. ప్రాణహిత చేవెళ్ల ద్వారా గోదావరి జలాలను అనుసంధానం చేసేలా కృషి చేస్తాం అన్నారు. అధికారులు నిష్ణాతులైన ఇంజనీర్ల సూచనలతో మంచి రిజర్వాయర్ నిర్మించేలా ఈ ప్రాంతానికి మేలు చేస్తామని స్పష్టం చేశారు. సొంత డిజైన్లతో కాళేశ్వరం కట్టి కూలేశ్వరంల మార్చారనీ అధికారం అడ్డుపెట్టుకొని వాళ్ల ప్రాంతానికి సాగునీరు తరలించకపోయారని ఆరోపించారు. ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల కోసం 20వేల కోట్ల నిధులు కేటాయించాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎమ్మెల్యేల వెంట షాద్ నగర్ నాయకులు మహమ్మద్ అలీఖాన్ బాబర్ మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సీనియర్ నేత కృష్ణారెడ్డి, రాజు, చంద్రపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, కేకే కృష్ణ, కొందుర్గ్ , జిల్లేడు చౌదరి గూడెం మండల పార్టీ అధ్యక్షులు చలి వేంద్రం పల్లి రాజు, కృష్ణా రెడ్డి, మాజీ ఎంపిపి తనయుడు ఎస్.ఆంజనేయులు, కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు..

# వరద ప్రభావిత ప్రాంతాల్లో ముమ్మరంగా సహాయక చర్యలు

కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి వెల్లడి

జల దిగ్బంధంలో చిక్కుకున్న గ్రామాల సందర్శన



నిజామాబాద్,లోకల్ గైడ్ : ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వరద తాకిడికి గురైన ప్రాంతాలలో సహాయక చర్యలను ముమ్మరం చేశామని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. శ్రీరాంసాగర్ బ్యాక్ వాటర్ కారణంగా జల దిగ్బంధంలో చిక్కుకున్న కొప్పర్గ - హంగర్గ, సాలూర ఖాజాపూర్ గ్రామాలను కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. వరద తీవ్రతను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముంపునకు గురైన గ్రామాల ప్రజలను బోట్ లు, ట్రాక్టర్లు, జేసీబీల సహాయంతో పునరావాస శిబిరాలకు, సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న తీరును పరిశీలించిన కలెక్టర్,ఎక్కడ కూడా ప్రాణనష్టం వంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పునరావాస శిబిరాలలో ఆశ్రయం ఉంటున్న వారికి భోజనం, మంచినీరు వంటి సదుపాయాలు కల్పించాలని, ముంపు గ్రామాలలో ఎవరు కూడా చిక్కుబడిపోకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని సూచించారు. ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో అధికారులు, సిబ్బంది అందరూ వరద బాధితులకు సహాయంగా నిలుస్తూ, వారిలో ఆత్మస్థైర్యం పెంపొందించాలని, ప్రభుత్వ యంత్రాంగం యావత్తూ వారి వెంటే ఉందన్న భరోసాను కల్పించాలని హితవు పలికారు. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ కారణంగా ముంపునకు గురైన వరి, సోయా, పత్తి, కంది తదితర పంటలను కలెక్టర్ పరిశీలించారు. వరద నీటి ఉధృతి తగ్గిన వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే జరిపించి పంట నష్టం అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి పంపుతామని బాధిత రైతులకు తెలిపారు. ప్రస్తుతం ప్రాణ నష్టం, ఆస్తి నష్టం వాటిల్లకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటూ, వరద బాధితులకు సహాయక చర్యలు కొనసాగించడంపై దృష్టిని కేంద్రీకరించామని అన్నారు. శ్రీరాంసాగర్ కు వరద పోటెత్తడం వల్ల బ్యాక్ వాటర్ కారణంగా ఆయా గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుపోయాయని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ద్వారా 5 లక్షల క్యూసెక్కుల పైచిలుకు వరద జలాలను ఫ్లడ్ గేట్ల ద్వారా దిగువ గోదావరిలోకి వదులుతున్నామని తెలిపారు. దీనివల్ల ముంపు గ్రామాల్లో బ్యాక్ వాటర్ తగ్గి, శుక్రవారం సాయంత్రం నాటికి జలదిగ్బంధం నుండి బయటకు వస్తాయని కలెక్టర్ తెలిపారు. ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు, 7వ బెటాలియన్ పోలీసు బృందాలు సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నాయని, వరద తగ్గిన వెంటనే దెబ్బతిన్న రోడ్లు, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు తదితర వాటికి యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టి సదుపాయాలు పునరుద్ధరిస్తామని అన్నారు. భారీ వర్షాలతో వరద ఉధృతి కొనసాగుతున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ఏసీపీ రామారావు తదితరులు ఉన్నారు.

# స్థానిక ఎన్నికలకు వార్డులా జాబితా సిద్ధం

## స్థానిక ఎన్నికలకు అభ్యంతరాలు ఈనెల 30 వరకు స్వీకరిస్తాం




వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్ రాబోతున్న స్థానిక ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ ప్రతినిధులు తమ వంతు సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.శుక్రవారం జిల్లా స్థాయిలో స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల జాబితాలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30వత తేదీ వరకు స్వీకరిస్తామన్నారు. జిల్లాలో 2025, జూలై 1న అందుబాటులోకి వచ్చిన అసెంబ్లీ నియోజకవర్గాల వారి ఓటరు జాబితాననుసరించి గ్రామ పంచాయితీ, వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగిందని, వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఈ నెల 30 వరకు సరిచేసుకోవచ్చని అన్నారు. అలాగే పోలింగ్ బూత్ ల జాబితా, పోలింగ్ కేంద్రాల విషయం ఏవేని అభ్యంతరాలు ఉన్నట్లు అయితే తెలియజేయవచ్చని ఆయన తెలిపారు. ఈ నెల 30న ఆయా మండలాల్లో ఎంపీడీఓలు నిర్వహించే రాజకీయ పార్టీల సమావేశంలో కూడా అభ్యంతరాలు తెలుపవచ్చని అన్నారు. దీని ఆధారంగా ఈ నెల 31న ఆయా అభ్యంతరాలను జిల్లాలోని జిల్లా పంచాయితీ అధికారులు పరిష్కరిస్తారని అన్నారు. ఈ నెల 2న గ్రామ పంచాయితీలలో వార్డుల వారిగా ఫోటోలతో కూడిన తుది జాబితా విడుదల చేయడం జరుగుతుందని ఆయన అన్నారు.జిల్లాలోని 594 గ్రామ పంచాయతీలలో 5058 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు . జిల్లాలో 6,98,478 ఓటర్లు నమోదు అయ్యారని, ఇందులో 343672 మంది పురుషులు, 354790 మంది మహిళలు, 16 మంది ఇతర ఓటర్లు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డీపీఓ జయసుధ, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



# తుది ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి




నిజామాబాద్,లోకల్ గైడ్ : జిల్లాలోని మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే, ఈ నెల 30వ తేదీ వరకు తెలియజేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 2 వ తేదీన వార్డు, గ్రామ పంచాయతీల వారీగా ఫోటోతో కూడిన తుది ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను ఈ నెల 28 న ప్రదర్శించడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా, ఈ నెల 30 వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, 31న అభ్యంతరాలను పరిష్కరిస్తామని, అనంతరం సెప్టెంబర్ 2న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. ఈ నెల 30న( శనివారం ) మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ సూచించారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి): పాల్వంచ మండలం, కేశవాపురం జగన్నాథపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి) నందు శుక్రవారం అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించరు. మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి



అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాట్కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీ శివాలయంలోని శ్రీ సరస్వతి, శ్రీ అన్నపూర్ణాదేవి అమ్మవార్లకు పంచామృతములతో అభిషేకము నిర్వహించరు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చెవుగాని పాపారావు , సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# క్రీడల వలన విద్యార్థులలో శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు పెంపొందిస్తాయి.

## ఎస్ఎస్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ స్కూల్లో స్పోర్ట్స్ డే.

## పాఠశాల కరస్పాండెంట్ సత్య శ్రీ.




నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. (లోకల్ గైడ్)నల్గొండ పట్టణంలోని ఎస్ ఎస్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ లో ఘనంగా స్పోర్ట్స్ డే కార్యక్రమాలు నిర్వహించబడినవి. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ క్రీడా పోటీలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. అథ్లెటిక్స్, రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్, కోకో, కబడ్డీ వంటి ఆటలలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ సత్య శ్రీ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులలో ఆరోగ్యం, శారీరక దారుఢ్యం మాత్రమే కాకుండా, క్రమశిక్షణ, జట్టు భావన, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మా విద్యార్థులు రాణించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల పి.ఈ.టి. అక్బర్ , పవిత్ర లను అభినందిస్తూ,విద్యార్థులను నేషనల్ ప్లేయర్ గా క్రీడాస్ఫూర్తిని తీర్చిదిద్దాలవలసిందిగా తెలియజేశారు.

# ఎరువుల దుకాణాలను ఆకస్మికంగా తనకి చేపట్టిన విజిలెన్స్ అధికారులు



మిడ్జిల్ ఆగస్టు 29 (లోకల్ గైడ్): మిడ్జిల్ మండల కేంద్రం లోని ఎరువుల దుకాణాలను రాష్ట్ర విజిలెన్స్ అధికారులు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా శ్రీ రాఘవేంద్ర ఫర్టిలైజర్స్ సీడ్స్ పెస్టిసైడ్స్ మరియు ఆగ్రో రైతు సేవ కేంద్రం మిడ్జిల్,తో పాటు మండల కేంద్రంలోని ఎరువుల దుకాణాలను రాష్ట్ర విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు దుకాణాలలో యూరియా ఎన్ని బ్యాగులు వచ్చయని ఎంత మంది రైతులకి విక్రయించారు అనే రిపోర్టు తీసుకొని అదే విధంగా స్టాక్ ఆన్లైన్ రిపోర్టు కూడా తీసుకొని, గోదాములనుతనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సిద్ధార్థ తో పాటు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# పీ.హెచ్.సీ, ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేసిన కలెక్టర్






నిజామాబాద్, లోకల్ గైడ్ : నిజామాబాదు జిల్లా బోధన్ మండలం పెగడాపల్లి గ్రామంలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి, ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వరద ముంపు నేపథ్యంలో వ్యాధులు ప్రబలకుండా ముందస్తుగానే అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. అనంతరం కలెక్టర్ పెగడాపల్లి గ్రామంలోని సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను తనిఖీ చేశారు. గిడ్డంగిలో నిలువ ఉన్న ఎరువులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుత ఖరీఫ్ తరహాలోనే వచ్చే యాసంగి సీజన్ కు సంబంధించి కూడా ఎరువుల కొరత తలెత్తకుండా రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు పంపిణీ జరిగేలా ఇప్పటినుండే ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా యూరియా, ఇతర ఎరువుల కొరత లేదని, రైతుల అవసరాలకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచామని కలెక్టర్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# హాకీ కీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన వేడుకలు

## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్




వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ క్రీడ దినోత్సవంలో భాగంగా కలెక్టరేట్ లో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రారంభించారు.ముందుగా ధ్యాన్ చంద్ చిత్ర పటానికి పూలమాలలతో నివాళులు అర్పించి జెండా ఊపి క్రీడలను ఆరంభించారు. . కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులతో కలిసి తాడుతో టగ్గాఫర్ క్రీడల్లో స్వయంగా జిల్లా కలెక్టర్ పాల్గొని ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపారు. తదనంతరం 100 మీటర్ల రన్నింగ్, క్యారమ్స్ చెస్, లెమన్ స్పూన్, మ్యూజికల్ చైర్ ఆటల పోటీల్లో ఉద్యోగులు చురుగ్గా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదన కలెక్టర్లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ హర్ష్ చౌదరి, డివైఎస్ఓ సత్తార్, డిఆర్డిఓ శ్రీనివాస్, డిటిడబ్ల్యూఓ కమలాకర్ రెడ్డి, డి డబ్ల్యూఓ కృష్ణవేణి, వ్యవసాయ అధికారి రాజారత్నం, ఆకార అధికారి నాగార్జున, ఆడిట్ అధికారి శ్రీనివాస్ బాబు, డి బిసిడబ్ల్యూఓ మాధవ రెడ్డి, హౌసింగ్ ఇంచార్జ్ పీడి మొక్రం బాబా, హెచ్ సెక్షన్ సూపరింటెండెంట్ నైమత్ అలీ తో పాటు టీజీవో, టీఎన్జీవో, నాలుగో తరగతి ఉద్యోగ సంఘాల నాయకులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# బంటు క్రైమ్ డైరీస్ న్యూస్ ఛానల్ ప్రారంభంలో

## -పాల్గొన్న..ఛైర్మన్ బేరి రామచందర్ యాదవ్




హైదరాబాద్, (లోకల్ గైడ్ ప్రతినిధి): చిక్కడపల్లి సుందరయ్య కళా విజ్ఞాన భవనంలో బంటు క్రైమ్ డైరీస్ న్యూస్ ఛానల్ ఘనంగా ప్రారంభమైంది. సీఐడీ డీఎస్పీ బంటు రాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్, జైభీమ్ ఛానల్ అధినేత డాక్టర్ శివ, అడ్వకేట్ ఆనందం సహా పలువురు రాజకీయ, సామాజిక నాయకులు, పోలీస్ అధికారులు, మేధావులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ..ఈ ఛానల్ పేదల సమస్యలకు న్యాయం జరిగేలా పనిచేయాలని కోరగా, బంటు రాములు ప్రజల మద్దతుతో బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడతానని హామీ ఇచ్చారు. చివరగా అతిథులను సన్మానిస్తూ కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే సాయన్న, నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కులాంతర ప్రేమ వివాహం చేసుకున్న స్వాతి హత్య పట్ల ఎంక్వైరీ కమిటీని ఏర్పాటు చేయాలి

## ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు ) రాష్ట్ర అధ్యక్షురాలు జి అనసూయ, కార్యదర్శి వై గీత డిమాండ్



వికారాబాద్ జిల్లా లోకల్ గైడ్: వికారాబాద్ జిల్లా మండల పరిధిలోని కామారెడ్డిగూడలో స్వాతి స్వగ్రామమైనటువంటి తన తల్లిదండ్రులను పిఓడబ్ల్యు బృందం కలిసి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా పిఓడబ్ల్యు రాష్ట్ర బృందం స్పందిస్తూ హతురాలు స్వాతి హంతకుడు ఆమె భర్త మహేందర్ రెడ్డి ఇండ్లు పక్కపక్కనే ఉండటం మహేందర్ రెడ్డి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు కింది కులం అమ్మాయిని పెళ్లి చేసుకున్నందుకు అవమానంగా భావించి వారిని ఊర్లో లేకుండా కుట్రపూరితంగా హైదరాబాద్ పంపించి ఆ అమ్మాయిని అనేక హింసలకు గురిచేసి రెండుసార్లు గర్భవతి అయిన అమ్మాయిని అబార్షన్ చేయించి చివరకు పక్క ప్రణాళికతో ఆ అమ్మాయిని చంపి బాడీ పార్ట్స్ దొరకకుండా మాయం చేసిన సంఘటనలో ప్రధానంగా మేము గమనించిన విషయాలు.దీని వెనకాల ఒక మహేందర్ రెడ్డి కాదు ఇతరులు కూడా ఉండే అవకాశం ఉంది. కుటుంబ సభ్యుల హింస కుట్ర కూడా ఈ హత్య వెనకాల ఉంది. స్వాతి కుటుంబ సభ్యులు తల్లిదండ్రి ఎటువంటి రాజకీయ అండదండలు ఆర్థిక బలం లేని వారు కావడం వలన వారు ఏమీ చేయలేరన్న ధీమాతో స్వాతి చెల్లెల్ని తమ్ముడిని కూడా చంపేస్తామని బెదిరిస్తున్నారు. ఇది కులాంతర వివాహానికి ప్రతీకారంగా చేసిన పరువు హత్యగా మేం భావిస్తున్నాము. ఒక ప్రత్యేక ఎంక్వయిరీ కమిటీని వేసి నిజాలను బయటకు తీసి నిందితులను కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డబ్ల్యూ నాయకులు భారతి, ప్రేమలత, ప్రభావతి, అంజమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు

# వర్షానికి చెదిరిపోయిన రహదారి రాకపోకలకు అడ్డంకి

**గుంతల మయంగా మారిన ... చేన్నారెడ్డి గూడ చెగిరెడ్డి ఘనపూర్ రహదారి**

**తక్షణమే మరమ్మతులు చేపట్టాలి. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ డిమాండ్**



( లోకల్ గైడ్ చౌదరి గుడా )షాద్ నగర్ నియోజకవర్గం చౌదర్ గూడా మండలం చేన్నారెడ్డి గూడ నుంచి చెగిరెడ్డి ఘనపూర్ వెళ్లే ప్రధాన రహదారి, మరొకచోట జాకారం నుంచి గుంజలపాడు, ఎల్కగూడెం, నుంచి పద్మారం, లల్పాడు నుంచి తుమ్మలపల్లి, కొందుర్గ్ మండల వేనికిర్యాల రహదారి కూడా వర్ష ప్రభావానికి తీవ్రంగా దెబ్బతింది. గడిచిన పది రోజులుగా ఈ రహదారి గుండా రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. బస్సులు ఆగిపోవడంతో విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులు, రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యపై అఖిల భారత విద్యార్థి సమైక్య రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ మాట్లాడుతూ... విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లడంలో ఇబ్బందులు పడుతున్నారు. క్షేత్రస్థాయి అధికారుల ఆదేశాల మేరకు గుంతల కారణంగా బస్సులు నిలిపి వేయబడ్డాయని స్పష్టం చేస్తున్నారు . వెంటనే రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని కోరారు.ఇక బస్ డ్రైవర్లు, కండక్టర్లు మాట్లాడుతూ... రోడ్డుపై తీవ్రస్థాయిలో గుంతలు ఏర్పడటంతో వాహనాలు నడపడం ప్రమాదకరంగా మారింది. అందుకే అధికారులు రాకపోకలు నిలిపివేయమని ఆదేశించారు. రోడ్డు సరిగా మరమ్మతులు చేస్తే మళ్లీ బస్సు సర్వీసులు ప్రారంభిస్తామని తెలిపారు.



# గొల్లపల్లిలో 35 లక్షల సిసి రోడ్ పనులకు శంకుస్థాపన

## గ్రామీణ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



జడ్చర్ల/ మిడ్జిల్ ఆగస్టు 29(లోకల్ గైడ్):జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి గ్రామంలో 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించబోయే సిసి రోడ్ల పనులకు శుక్రవారం జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ. ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం రోడ్లు, డ్రైనేజ్, తాగునీటి వంటి ప్రాథమిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని అన్నారు. గతంలో గొల్లపల్లి గ్రామానికి ఎప్పుడు నిధులు రాలేదని, ఇప్పుడే 35 లక్షల నిధులు తీసుకురావడం జరిగిందని గుర్తు చేశారు.



స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి జడ్చర్ల నియోజవర్గానికి 35 సబ్ స్టేషన్ లు మంజూరు అయితే, నేను ఎమ్మెల్యే అయినాక నియోజకవర్గానికి 22 సబ్ స్టేషన్ లు తీసుకురావడం జరిగిందని చెప్పారు. అంతేకాకుండా 150 కోట్లకు పైగా రోడ్ల కోసం నిధులు తీసుకొచ్చానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. విద్యావ్యవస్థ అభివృద్ధి చేయుట కోసం ట్రిబుల్ ఐటీ కళాశాల, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, నవోదయ విద్యాలయం ను మంజూరు చేయించడం జరిగిందని అన్నారుఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, , స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# బల్లేపల్లిలోని నూతనంగా నిర్మించిన శ్రీ వైవిధ్య మెడికల్ అకాడమీను ప్రారంభించిన

ఖమ్మం నియోజవర్గం : లోకల్ గైడ్: ఖమ్మం నియోజవర్గ డాక్టర్ శ్రీ తుమ్మల యుగంధర్, కాలేజీ యాజమాన్యం, ప్రముఖ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

# పొన్నం సత్తయ్య గౌడ్ కుఘన నివాళి



హుస్నాబాద్, ఆగస్ట్ 29, ( లోకల్ గైడ్): తన తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ 15 వ వర్ధంతి సందర్భంగా శనివారం కరీంనగర్ లోని పొన్నం సత్తయ్య గౌడ్ ఘాట్ వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ తన సోదరులు పొన్నం అశోక్ గౌడ్,పొన్నం రవిచంద్ర గౌడ్, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,ఇతర ముఖ్య నాయకులు, అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్ అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధుల నివారణకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలి-

## రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి

రంగారెడ్డి జిల్లా బ్యూరో, ( లోకల్ గైడ్):ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధుల నివారణకు అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి ఆదేశించారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామాలలో కీటక జనిత డెంగీ, మలేరియా, చికున్ గున్యా వంటి వ్యాధుల నియంత్రణకై పారిశుద్ధ్య చర్యలు విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీఓలకు, వైద్యాధికారులను ఆదేశించారు.జిల్లాలో డెంగీ కేసులు ప్రబలే హాట్స్పాట్లను గుర్తించి డెంగీ, మలేరియా, చికున్ గున్యా నివారణకు వైద్య ఆరోగ్య శాఖ, మున్సిపల్, పంచాయితీ అధికారులు సమన్వయంతో విస్తృతంగా పారిశుద్ధ్య చర్యలు, ఫాగింగ్, రెసిడ్యుయల్ స్ప్రే చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఖాళీ స్థలాల యజమానులకు చెత్త తొలగించాలని, ఒక వేళ శుభ్రం చేయకుంటే నోటీసులు జారీ చేసి జరిమానాలు విధించాలని మున్సిపల్ కమిషనర్లు, పంచాయితీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఆశా వర్కర్లు ప్రతి రోజు 50 ఇండ్లను సందర్శించి జ్వర సర్వే, యాంటీ లార్వా ఆపరేషన్ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సెప్టెంబరు వరకు ప్రతి ఇంటిని నాలుగుసార్లు సందర్శించాలన్నారు. మున్సిపాలిటీల్లో స్వచ్ఛ ఆటోల ద్వారా, గ్రామాలలో పంచాయితీల కార్యదర్శులు ట్రాక్టర్ల ద్వారా ఆడియో క్లిప్ ప్లే చేసి కిటక జనిత వ్యాధుల నివారణ, పారిశుద్ధ్యంపై ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు.ప్రతి శుక్రవారం డ్రైడే రోజున ఉదయం 10 గంటలకు ప్రతి ఇంటిని పరిశుభ్రం చేసుకోవాలని, దోమలు వృద్ధి చెందకుండా చెత్త, నీరు నిల్వకుండా చూసుకోవడంతో పాటు కూలర్లు, కొబ్బరి చిప్పలు, కుండీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారుడబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా బీఆర్ఎస్ నేతలు అనర్హులకు అమ్ముకున్నారు అనర్హులను రెచ్చగొట్టాలని చూస్తున్నారుఅసమర్థుడనే బిరుదు లక్ష్మారెడ్డికే సరిపోతుందిలక్ష్మారెడ్డి మా అమ్మ, అన్నను విమర్శించినా నేను పట్టించుకోలేదుఏ నాడూ లక్ష్మారెడ్డి ని వ్యక్తిగతంగా విమర్శించలేదువయసులో నా కంటే పెద్దవాడని ఇప్పటికీ గౌరవిస్తున్నా ముడా నిధుల మళ్లింపు ముమ్మాటికీ నిజమే ఎవరితోనైనా ముందుండి పోరాడుతా..కార్యకర్తలను అడ్డంపెట్టుకొని రాజకీయం చేయడం నాకు రాదు. ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ

# డెంగ్యూ, మలేరియా వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

## మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్.



లోకల్ గైడ్,గండిపేట్ : సీజనల్ వ్యాధులు (డెంగ్యూ, మలేరియా ) ప్రబలించకుండా ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బీజేఎంపీ మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రై డే బండ్లగూడ జాకీర్ నగర పాలక సంస్థ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ డి చంద్రశేఖర్ రెడ్డి, ఆర్వో కే శివకుమార్లతో కలిసి అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... సీజనల్ వ్యాధులు మీ ఇంటి పరిసర ప్రాంతాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. కుండలో నీటి నిలువ ఉంచరాదని , పువ్వుల కుండీలలోని నీటిని తొలగించాలని అన్నారు. వీటిలో నీటి నిల్వ ఉంటే దోమల డెంగ్యూ మలేరియా, వంటి వ్యాధులు సంభవించే అవకాశాలు ఉన్నాయని ఆ తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంటే ప్రజలందరూ ఆరోగ్యంగా ఉంటారని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ టి శంకరయ్య, బిల్ కలెక్టర్ ఇమ్రాన్, ఆర్ పి లావణ్య కాలనీవాసులు షో రెడ్డి, రాజేష్, సాయి, తదితరులు పాల్గొన్నారు

# యువత రక్తదానంలో ముందుండాలి జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్



లోకల్ గైడ్ నాగర్ కర్నూల్ జిల్లాదేశిటీక్యాల వార్డు యువత ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సొసైటి సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బడావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్మాట్లాడుతూరక్తదానం అనేది మనిషి చేయగలిగే అత్యున్నతమైన సేవ. ఒక్క రక్తపు బిందువు మరొకరి ప్రాణాన్ని రక్షిస్తుంది. ముఖ్యంగా యువత రక్తదానంలో ముందుండడం సమాజానికి ఒక మంచి సందేశం. ఇలాంటి కార్యక్రమాలు తరచూ జరుగుతూ ఉంటే రక్తం అవసరమయ్యే రోగులకు తక్షణం అందుబాటులోకి వస్తుంది. ప్రతి ఆరోగ్యవంతుడైన వ్యక్తి కనీసం సంవత్సరంలో రెండు సార్లు రక్తదానం చేయడం సమాజానికి మేలుకలిగించే పని," అని అన్నారు.అలాగే, యువత సేవా భావంతో ఇలాంటి శిబిరాలు నిర్వహించడం ప్రశంసనీయమని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సెక్రటరీ రమేష్ రెడ్డి, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్, సభ్యులు కృష్ణ రావు,శ్రీనివాసులు, స్థానిక యువత కల్యాణ్ రెడ్డి, సురేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్య వర్గసభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



(లోకల్ గైడ్ షాద్ నగర్ ) ఈరోజు షాద్నగర్ పట్టణంలోని ఏబి కాంప్లెక్స్ లో డెంటల్ హాస్పిటల్ సద్గుణ, శివకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి .విష్ణువర్ధన్ రెడ్డి సద్గుణ శివకృష్ణ దంపతులను అభినందించడం జరిగింది. షాద్నగర్ నియోజకవర్గ ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించాలని విష్ణువర్ధన్ రెడ్డి సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో పరమేష్, రాజు నాయక్ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు..

## విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటే అన్ని విఘ్నాలు తొలగిపోతాయి:బండారి



కొత్తగూడెం(లోకల్ గైడ్ ప్రతినిధి):ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలో ఏర్పాటు చేసిన గణపతి మండపాని శుక్రవారం తాజా మాజీ కౌన్సిలర్ రుక్మాంగధర్ బండారి దర్శించుకున్నారు.తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని విగ్నేశ్వర స్వామిని వేడుకున్నారు.సనాతన సంప్రదాయాలు పండుగ విశిష్టతను పరీక్షించాలని కోరారు.తెలంగాణ ప్రజలను వరద బీభత్సం నుండి కాపాడాలని వేడుకున్నారు.పూజలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ పూజా కార్యక్రమంలో విగ్నేశ్వర భక్త మండలి సభ్యులు రాస కట్ల శ్రీను , రామకృష్ణ, సాయి, సన్నీ,శ్రీనివాసు,బబులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## క్రీడలతోనే మానసిక ఉల్లాసం సాధ్యం
## షాద్ నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. కమల

ప్రముఖ చదరంగం క్రీడాకారుడు వానరసి జగన్ హాజరు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్ జన్మదినోత్సవం సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం శుక్రవారం అత్యంత ఉత్సాహంగా నిర్వహించబడింది. కళాశాల ప్రిన్సిపల్ యల్. కమలా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థులకు క్రీడా స్ఫూర్తిని అందించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ చదరంగం క్రీడాకారుడు వానరసి జగన్ హాజరయ్యారు. క్రీడా అధ్యాపకురాలు నదిరా నేతృత్వంలో విద్యార్థుల కోసం చెస్, క్యారమ్స్, వాలీబాల్, కో,కో, కబడ్డీ, క్రికెట్, అథ్లెటిక్స్ వంటి వివిధ క్రీడల్లో పోటీలు అద్భుతంగా తమ ప్రతిభ చాటారు. అనంతరం విజేతలకు విద్యార్థులకు ప్రోత్సాహం అందించేందుకు ప్రిన్సిపల్ కమలా, వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్, క్రీడాకారుడు జగన్ సంయుక్తంగా బహుమతులు అందజేశారు. చదరంగం కోచ్ జగన్ మాట్లాడుతూ...చదరంగం కేవలం ఆట కాదు, అది మానసిక సామర్థ్యాన్ని పెంపొందించే 'మేధో వ్యాయామం'. ప్రతి కదలికలో ముందుచూపు, సహనం, వ్యూహాత్మక ఆలోచన అవసరం. ఈ క్రీడ జీవితంలో సవాళ్లను ఎదుర్కొనేందుకు అవసరమైన క్రమశిక్షణ, ఏకాగ్రత, నిర్ణయాత్మక సామర్థ్యాన్ని అందిస్తుంది" అని పేర్కొన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి, కళాశాలకు కీర్తిని తీసుకురావాలని జగన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని, ఉత్సాహాన్ని రగిలించింది.ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు డాక్టర్ శాంతి, జ్యోతి, దేవయ్య, యాదయ్య, జయ, అరుణ, సుష్మ, చామంతి, కృష్ణవేణి, కళాశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు

## బీబీపేట్ పెద్ద చెరువుకు బుంగా



కామారెడ్డి ,లోకల్ గైడ్ : కామారెడ్డి జిల్లాలో బుధ , గురువారం రెండు రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు జిల్లా అంతా అతలాకుతలం అయింది . అందులో భాగంగా డ బిబిపేట మండల కేంద్రంలోని పెద్ద చెరువుకు బుంగ పడింది . అట్టి ప్రమాద తీవ్రతను తెలుసుకొని గురువారం రాత్రి జిల్లా కలెక్టర్ ఆశీష్ సాంగ్వాన్ బుంగ పడ్డ పెద్ద చెరువును పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాలతో సత్వరమే రంగంలోనికి దిగిన ఎస్డిఆర్ఎఫ్, రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖల అధికారులు ఈ బుంగ మూత పనులను చేపట్టారు . బుంగమూత పనులను త్వరగా పూర్తిచెయ్యాలని మరియు చెరువులో లోతట్టు ప్రాంతాలలోని గ్రామాల ప్రజలకు ఎలాంటి ప్రమాదం జరగకుండా ఆయా గ్రామాల ప్రజలను అప్రమత్తం చేసి తీసుకుంటున్న రక్షణ చర్యలను పకడ్బందీగా పర్యవేక్షించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట కామారెడ్డి ఆర్డీవో వీణ తదితరులు పర్యటించారు .



## యూరియా సరఫరాకు గట్టి బందోబస్తు



గట్టు, లోకల్ గైడ్ :గట్టు మండల కేంద్రంలోని యూరియా ఎరువుల పంపిణి కేంద్రం వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్ ఐ. కే టీ మల్లేష్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన కేంద్రానికి చేరుకొని పంపిణిని పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడారు. రైతులు సంవయనం పాటించాలని, వరుసగా వస్తు ఎరువులను కొనుగోలు చేసుకోవాలని సూచించారు. సంఘం సిబ్బంది సైతం అవకతవకల కు తావివ్వకుండా రైతులకు సరిపడా యూరియాను పంపిణి చేయాలని తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## చిల్లం చర్ల రామారావును పరామర్శించిన డా"అనిల్ గుప్తా -సమ్మిగౌడ్ చిలువేరు..



లోకల్ గైడ్ ( కేసముద్రం మున్సిపాలిటీ) : కేసముద్రం మున్సిపాలిటీకి చెందిన వ్యాపారవేత్త చిల్లం చర్ల రామారావు సతీమణి సమత ఇటీవల అనారోగ్యంతో మరణించగా హైదరాబాద్ ఎల్బీనగర్ లోని గ్రీన్ హిల్స్ కాలనీలో వారి నివాసానికి వెళ్లి రామారావు, వారి పిల్లలు శ్వేత, శ్రావ్య లను పరామర్శించి,వారి కుటుంబం తో ఉన్నటువంటి బంధాన్ని గుర్తుచేసుకొని వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి సమత పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతున్ని కోరుకున్నారు గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, డాక్టర్ బోనగిరి అనిల్ గుప్తా.

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా బీఆర్ఎస్ నేతలు అనర్హులకు అమ్ముకున్నారు అనర్హులనులని

డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా
బీఆర్ఎస్ నేతలు అనర్హులకు
అమ్ముకున్నారు అనర్హులను
రెచ్చగొట్టాలని చూస్తున్నారు

అసమర్థుడనే బిరుదు

లక్ష్మారెడ్డికే సరిపోతుంది

లక్ష్మారెడ్డి మా అమ్మ, అన్నను
విమర్శించినా నేను పట్టించుకోలేదు

ఏ నాడూ లక్ష్మారెడ్డి ని వ్యక్తిగతంగా
విమర్శించలేదు

వయసులో

నా కంటే పెద్దవాడని ఇప్పటికీ
గౌరవిస్తున్నా

ముడా నిధుల మళ్లింపు ముమ్మాటికీ
నిజమే

ఎవరితోనైనా ముందుండి
పోరాడుతా..కార్యకర్తలను
అడ్డంపెట్టుకొని రాజకీయం చేయడం
నాకు రాదు.

ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి స్పష్టీకరణ

జడ్చర్లలో కల్యాణలక్ష్మి షాదీ ముబారక్
చెక్కులు, కొత్త రేషన్ కార్డుల పంపిణీ



జడ్చర్ల/మిడ్జిల్ ఆగష్టు 29: (లోకల్ గైడ్):జడ్చర్ల నియోజకవర్గంలో నిర్మించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో అనర్హులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండనివ్వమని, అదే సమయంలో అర్హులైన వారెవరికీ అన్యాయం జరగనివ్వమని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి స్పష్టం చేసారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్రూం ఇళ్లను కూడా అమ్ముకున్నారని, అయితే తాము మాత్రం ప్రతి ఇల్లు కూడా అర్హులకే దక్కేలా చూస్తామని పేర్కొన్నారు.శుక్రవారం జడ్చర్ల కేంద్రంలోని అంబేద్కర్ కళాభవన్‌లో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు, నూతన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మూడ నిధులను మహబూబ్ నగర్ కి మళ్లించ లేదని, దానికి కోసం తాను సంతకం పెట్టలేదని పదేపదే చెప్తున్నారని, అయితే ముడా నిధుల మళ్లింపు ముమ్మాటికీ నిజమని చెప్పారు. లక్ష్మారెడ్డి పెట్టిన సంతకాన్ని ఆధారాలతో చూపిస్తున్నానని తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీలోని డబల్ బెడ్ రూమ్ ఇళ్లలో జడ్చర్లకు సంబంధం లేని ఇతర ప్రాంతాల వ్యక్తులకు కేటాయించి, ఇప్పుడు వారిని తాను వారిని బయటికి వెళ్ళమని చెప్తే పెట్రోల్ పోసుకోమంటూ లక్ష్మారెడ్డి అనర్హులను రెచ్చగొడుతున్నారని ఆరోపించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అవినీతి జరగకుండా నిజమైన లబ్ధిదారులకే కేటాయిస్తామని తెలిపారు. లక్ష్మారెడ్డి తన కుటుంబంలో తన తల్లి, అన్న గురించి విమర్శలు చేశారని, అయితే తాను మాత్రం ఏరోజు



లక్ష్మారెడ్డిని వ్యక్తిగతంగా విమర్శించలేదని చెప్పారు. ఇప్పుడు కూడా వయసులో తన కన్నాపెద్దవారిని తాను లక్ష్మారెడ్డిని గౌరవిస్తున్నానని అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. "ఇన్ని సంవత్సరాలు సుదీర్ఘ రాజకీయంలో పనిచేశావు, జడ్చర్ల నియోజకవర్గంలో వంద పడక ఆసుపత్రిని నాలాలో కట్టించావు, పైగా నీవు అందులో వైద్య సిబ్బంది లేదని అంటున్నావు, మరి ఆసుపత్రిని ప్రారంభించే ముందు అందులో వైద్య సిబ్బంది కొరత ఉందని నీకు గుర్తు లేదా' అని లక్ష్మారెడ్డిని సూటిగా ప్రశ్నించారు. అందుకే లక్ష్మారెడ్డి కి తాను అసమర్ధ మాజీ ఎమ్మెల్యేగా బిరుదు ఇచ్చానని చెప్పారు. అంతేకాదు విద్యుత్ శాఖ మంత్రిగా, వైద్య శాఖ మంత్రిగా పనిచేసి జడ్చర్ల నియోజకవర్గాన్ని ఏం అభివృద్ధి చేశారని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. "కనీసం జడ్చర్ల నియోజకవర్గానికి ఒక్క సబ్ స్టేషన్ అయినా మంజూరు చేయించావా, వైద్య మంత్రిగా ఉండి వంద పడకల ఆసుపత్రిలో సరైన సౌకర్యాలను కల్పించలేకపోయిన నీవు నా గురించి మాట్లాడుతున్నావని" విమర్శించారు. తాను చెప్పానంటే అది పూర్తి చేసే వరకు నిద్రపోనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. "తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమానికే ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి పేద కూతురి వివాహం ఆర్థిక ఇబ్బందుల వలన ఆగిపోకూడదనే దృష్టితో సీఎం రేవంత్ రెడ్డి గారు కల్యాణ లక్ష్మి %-% షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఈ పథకాల ద్వారా ఇప్పటికే వేలాది మంది లబ్ధి పొందుతున్నారని చెప్పారు. ఇక్కడ లబ్ధిదారులకు పంపిణీ చేసిన చెక్కులు వారి కుటుంబాలకు ఒక మద్దతుగా నిలుస్తాయని పేర్కొన్నారు. అలాగే, రేషన్ కార్డులు పేద కుటుంబాలకు జీవనాధారంగా మారుతున్నాయని తెలిపారు. ఎవరూ ఆకలితో ఉండకూడదన్న సంకల్పంతో ప్రభుత్వం అర్హులందరికీ న్యాయం చేస్తూ కొత్త రేషన్ కార్డులను జారీ చేస్తోందనీ ఎమ్మెల్యే వివరించారు. అర్హులెవరికీ అన్యాయం జరగకుండా ప్రతి ఒక్కరికీ కార్డులు ఇస్తామని హామీ ఇచ్చారు. ప్రతి గడపకు సంక్షేమ పథకాలను చేరవేయడం, ప్రతి పేద కుటుంబానికి అండగా నిలవడం %-% అదే మా లక్ష్యంమని ప్రస్తావించారు. మీ అందరి ఆశీస్సులు, సహకారం ఉంటే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలను



ముందుకు తీసుకెళ్తాను" అని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబం సుఖంగా జీవించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరమార్శలో వీరి వెంట శ్రీరాం శెట్టి రఘు, భవిరిశెట్టి శ్రీనివాస్, మాలే శ్రీనివాస్, భవిరిశెట్టి రాజేశ్వరరావు,శ్రీరంగం ఉపేందర్, మాలే కలినాథ్ తదితరులు ఉన్నారు

:ప్రొఫెసర్ల వయోపరిమితిని 65 ఏళ్ల వరకు పొడిగించొద్దు




రాజేంద్రనగర్, (లోకల్ గైడ్):ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ల వయోపరిమితిని 60 నుంచి 65 ఏళ్ల వరకు పొడిగించొద్దని విద్యార్థులు కోరారు. ఈమెకు శుక్రవారం ప్రొఫెసర్ల వయో పరిమితి పొడిగింపు ఆలోచనకు వ్యతిరేకంగా రాజేంద్రనగర్ లోని అగ్రికల్చరల్ యూనివర్సిటీలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. కళశాల నుంచి పరిపాలనా భవనం వరకు వరకు ర్యాలీగా వచ్చి రిజిస్ట్రార్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం జయశంకర్ విగ్రహం ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ....అగ్రికల్చరల్ పీజీ, పిహెచ్ డీ పూర్తిచేసి ఏళ్ళు గడుస్తున్నా...గత ఎనిమిదేళ్ల నుంచి నోటిఫికేషన్ లేకపోవడం బాధాకరమన్నారు. వేలాది మంది విద్యార్థులు కోర్సులు పూర్తిచేసి , ఉద్యోగ అవకాశాలు లేక ఖాళీగా ఉంటే....ప్రొఫెసర్లు మాత్రం ఐదేళ్ల వయో పరిమితిని పెంచాలని కోరడం హాస్యాస్పదం అన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ...ప్రొఫెసర్ల వయోపరిమితిని పెంచొద్దంటూ డిమాండ్ చేశారు. ఒకవేళ అలాంటి ఆలోచన వస్తే , పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్.



గద్వాల, లోకల్ గైడ్ :ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో ఎంపీడీవోలతో మండలాల వారిగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను ఎలాంటి సమస్యలైనా అధిగమిస్తూ పనులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో పనులను వేగవంతం చేసే విధంగా గ్రామ కార్యదర్శులు చురుకుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. గృహ నిర్మాణ పనులను ప్రారంభించుకొనేందుకు ఆర్థిక స్తోమత లేని లబ్ధిదారులకు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ద్వారా రుణాలు అందించాలని అధికారులను సూచించారు. గృహ నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రాని లబ్ధిదారుల పేర్లను వెంటనే లాగిన్ నుండి తొలగించా లన్నారు. ప్రతివారం నిర్వహించే సమీక్షలో పురోగతి సాధించాలని, పనులలో నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ శ్రీనివాసరావు, డి ఈ కాశీనాథ్, డిపిఓ నాగేంద్ర, ఎల్ డి ఎం శ్రీనివాసరావు, అన్ని మండలాల ఎంపీడీవోలు, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.

## తుది ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు.



గద్వాల, లోకల్ గైడ్ :మండల కేంద్రాలు, గ్రామ పంచాయతీలు, వార్డుల వారీగా విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా, పోలింగ్ కేంద్రాల జాబితాపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే, ఈ నెల 30వ తేదీ వరకు తెలియజేయాలని జిల్లా అదనపు కలెక్టర్ నర్సింగరావు సూచించారు. వచ్చిన అభ్యంతరాలను పరిశీలించి, అవసరమైన మార్పులు చేర్పులు జరిపిన మీదట సెప్టెంబర్ 2వ తేదీన వార్డు, గ్రామ పంచాయతీల వారీగా ఫోటోతో కూడిన తుది ఓటరు జాబితాను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని పంచాయతీ కార్యాలయాల్లో వార్డుల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను ఈ నెల 28 న ప్రదర్శించడం జరిగిందన్నారు. ముసాయిదా జాబితా, పోలింగ్ కేంద్రాల విషయంలో ఎలాంటి అభ్యంతరాలు ఉన్నా, ఈ నెల 30 వరకు అభ్యంతరాలు స్వీకరించడం జరుగుతుందని, 31న అభ్యంతరాలను పరిష్కరిస్తామని, అనంతరం సెప్టెంబర్ 2న తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. ఈ నెల 30న మండల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆ సమావేశంలో పోలింగ్ కేంద్రాలు, ఓటరు జాబితా పై అభ్యంతరాలు తెలపవచ్చని కలెక్టర్ సూచించారు. తుది ఓటరు జాబితా రూపకల్పనకు రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి నాగేంద్రం, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా తాటిపల్లి శంకరబాబు ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవములు



భద్రాద్రి కొత్తగూడెం(లోకల్ గైడ్ జిల్లా ప్రతినిధి):పట్టణ పరిధిలోని గణేష్ బస్తీలో గల తాటిపట్టి శంకర్ బాబు ఆధ్వర్యంలో ఇంటి వద్ద వారి మిత్రబృందంతో కలిసి గణేష్ ఉత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు.



ఇందులో భాగంగా తాటిపల్లి శంకర్ బాబుతో అయితా ప్రకాష్, సంకా శ్రీనివాన్, పసుమర్తి శ్రీనివాన్, బోగా శ్రీనివాన్ దంపతులు శుక్రవారంను పురష్కరించుకొని పూజలు నిర్వహించారు. 3వ రోజు శ్రీ స్వామివారు లక్ష్మీగణపతి అలంకారంతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి ఉమామహేశ్వరరావు, గునిపాటి ఆనంద్, చారుగుండ్ల నాగేశ్వరరావు, బోగా నారాయణ, పల్లపోతు శ్రీనివాన్, సిహెచ్. రాము, అత్తులూరి రమేష్, మహేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోనేరు పూర్ణచందర్రావు, కోనేరు సత్యనారాయణలు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## ఎంపీవోగా బాధ్యతలు చేపట్టిన
# మొహమ్మద్ నసిర్ అహ్మద్

మిడ్జిల్ ఆగస్టు 29 (లోకల్ గైడ్): మిడ్జిల్ మండల కేంద్రం లో ని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పంచాయతీ అధికారిగా మొహమ్మద్ నసీర్ అహ్మద్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మహబూబ్నగర్ జిల్లా కోయిలకొండ మండలం లో మండల పంచాయతీ అధికారిగా పని చేసినట్లు ఆయన తెలిపారు. డిప్యూటేషన్ పై మిడ్జిల్ మండలానికి రావడం జరిగిందని ఎంపీ ఓ మహమ్మద్ నసిర్ అహ్మద్ తెలిపారు

## రిషిత డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు..




( లోకల్ గైడ్ షాద్ నగర్ )షాద్ నగర్ పట్టణంలోని ఏబి కాంప్లెక్స్‌లో సద్గుణ%-%శివకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన డెంటల్ హాస్పిటల్ ఈరోజు ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో షాద్ నగర్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు బిఆర్కె న్యూస్ మచ్చేందర్ గౌడ్, ప్రైమ్9 ఆంజనేయులు, వి6 రాజేష్,దృశ్యం టీవీ నరేందర్,జీ తెలుగు ఖాజా పాషా (లడ్డు) తదితరులు పాల్గొన్నారు. మరియు అందే రాఘవేందర్ లింగారెడ్డిగూడ పరమేష్ ముదిరాజ్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ"ప్రజలకు ఆధునిక దంత వైద్య సేవలు అందించేందుకు సద్గుణ%-శివకృష్ణ దంపతులు ఏర్పాటు చేసిన ఈ రిషిత డెంటల్ హాస్పిటల్ పట్టణానికి ఎంతో ఉపయోగకరం. గ్రామీణ ప్రాంత ప్రజలు హైదరాబాద్ లేదా ఇతర పట్టణాలకు వెళ్లకుండా, స్థానికంగా నాణ్యమైన చికిత్స పొందే వీలుంటుంది. ఈ హాస్పిటల్ ప్రజలకు ఆశీర్వాదంగా నిలుస్తుంది" అని అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా, డెంటల్ వైద్య రంగంలో మరింత విస్తృత సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ నిర్వాహకులను అభినందించారు

## :ప్రశాంత్ కాలనీలో ఘనంగా వినాయకుడి పూజలు



రాజేంద్రనగర్, (లోకల్ గైడ్): రాజేంద్రనగర్ సర్కిల్లోని ప్రశాంత్ కాలనీలో పొదుపు సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడి పూజ కార్యక్రమాలు శుక్రవారం సాయంత్రం ఎంతో ఘనంగా జరిగాయి. వేద పండితుడు మంత్రోచ్చరణలను మధ్య జరిగిన నాయకుడు పూజలో పొదుపు సంఘం సభ్యులు ఆర్.కమలేష్ కుమార్, ఎన్.శేఖర్, డి, ఆంజనేయులు, గణేష్, సిద్ధం శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, పి.వెంకటేష్, రమాకాంత్, రవీందర్ రెడ్డి, మల్లేష్, నరసింహ, కారుకొండ శ్రీనివాస్, నరసింహ కాలనీ సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం తీర్థ ప్రసాదలను స్వీకరించారు.

## అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తించాలి..!!

సుధీర్ రామ్నాథ్ కేక కేకన్..

పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ.



లోకల్ గైడ్ (మహబూబాబాద్ ప్రతినిధి): పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ కోరారు. వార్షిక తనిఖీల్లో భాగంగా నెల్లికుదురు పోలీస్ స్టేషన్ ను శుక్రవారం జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. తొలుత నెల్లికుదురు పోలీసు స్టేషన్ కు చేరుకున్న ఎస్పీకి పోలీస్ అధికారులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం అక్కడ విధులు నిర్వర్తించే అధికారులు, సిబ్బంది యొక్క ప్రభుత్వ కిట్ ఆర్టికల్స్‌ను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పర్యావరణ పరిరక్షణలో భాగంలో ఎస్పీ స్వయంగా మొక్కను నాటారు. పోలీస్ స్టేషన్ చుట్టూ పరిసర ప్రాంతాలను,



మరియు సీజ్ చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డ్, రైటర్ రూమ్ పరిశీలించారు. పనిచేసే పరిసర ప్రాంతాలు పోలీస్ స్టేషన్ ఆవరణ శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. నెల్లికుదురు పిఎస్ లో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీటీవీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని, శాంతిభద్రతల విషయంలో ఎటువంటి సమస్యలు లేకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని ఎస్పీ సిబ్బందిని ఆదేశించారు. అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించా లన్నారు. గ్రామాలకు సంబంధించిన విపిఓలు రెండు మూడు రోజులకు ఒకసారి గ్రామాలను సందర్శించి అక్కడ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. గణేష్ మండపాల నిర్వాహకులు, స్థానిక ప్రజలు, కమిటీల సహకారంతో నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా చూడాలని గ్రామాలలో ప్రజలతో స్నేహపూర్వకమైన సంబంధాలు కొనసాగించాలన్నారు, పోలీస్ స్టేషన్ వివిధ కేసులలో ఉన్న వాహనాల యొక్క అడ్రస్ తెలుసుకుని సంబంధిత యజమానులకు త్వరగా అప్పగించాలని సంబంధిత ఎస్ఐ లను ఆదేశించారు. బ్లూ కోల్ట్స్, పెట్రో కార్ విధులు నిర్వహించే సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, సీసీటీఎన్ఎస్ ఆన్లైన్ డాటా ఏరోజుకారోజు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి సాధ్యమైనంత త్వరగా వారి సమస్యలు పరిష్కరించాలని, జూదం, పిడిఎస్ రైస్, అక్రమ రవాణా జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేయాలన్నారు. విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని ఉదయం సాయంత్రం విసేబుల్ పోలీసింగ్ విధులు నిర్వహించుకుని పాత నేరస్తులైన కేడీలు డీసీలు సస్పెక్ట్ లను తరచుగా తనిఖీలు చేయాలని సూచించారు. పాత నేరస్తులపై నిఘా ఉంచాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డీఎస్పీ క్రిష్ణ కిషోర్ , డిసిఆర్బి సీఐ సత్యనారాయణ , సీఐ టీ గణేష్ , ఎస్ఐ సిహెచ్ రమేష్ బాబు పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పొన్నం సత్తయ్య గౌడ్ కు ఘన నివాళి

హుస్నాబాద్, ఆగస్ట్ 29, ( లోకల్ గైడ్): తన తండ్రి పొన్నం సత్తయ్య గౌడ్ 15 వ వర్ధంతి సందర్భంగా శనివారం కరీంనగర్ లోని పొన్నం సత్తయ్య గౌడ్ ఘాట్ వద్ద మంత్రి పొన్నం ప్రభాకర్ తన సోదరులు పొన్నం అశోక్ గౌడ్,పొన్నం రవిచంద్ర గౌడ్, ఇతర కుటుంబ సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి,ఇతర ముఖ్య నాయకులు, అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్ అభిమానులు, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థులు చదువుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించిన జానకిరామ్ రెడ్డి

ప్రగతి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మోటివేషన్ తరగతులు



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ప్రగతి వెల్ఫేర్ సొసైటీ స్వచ్ఛంద సంస్థ, ఆధ్వర్యంలో మధురాపూర్ గ్రామం ఫరూక్నగర్ మండలం రంగారెడ్డి జిల్లా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఎం. జానకిరామ్ రెడ్డి తో కలిసి తరగతులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... విద్యార్థులు చదువు పట్ల తీసుకోవలసిన మెలుకువలు కష్టపడే తీరు అలాగే విద్యార్థులు



ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తల్లిదండ్రుల పట్ల గౌరవం వహించాలని అదేవిధంగా పదో తరగతి ఉత్తీర్ణత కనబరచాలని నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆటల పైన కూడా శ్రద్ధ పెట్టాలని ఇలాంటి స్వచ్ఛంద సంస్థల సహకారం పూర్తిగా మీకు ఉంటుందని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరడం జరిగింది. అలాగే మోటివేషన్ ద్వారా దేశ రక్షణ కోసం పని చేసిన వారి చరిత్రను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతి స్వచ్ఛంద సంస్థ సభ్యులు ఎడ్యుకేషన్ మేనేజర్ జగదీష్, సీనియర్ ప్రోగ్రామ్ మేనేజర్ మురళి కృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సునీత, ఉపాధ్యాయులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## వరద అనంతరం పునరుద్ధరణ పనులు




కామారెడ్డి ,లోకల్ గైడ్ : జిల్లాలో అధిక వర్షాల వల్ల సంభవించిన వరద అనంతరం ఆయా పునరుద్ధరణ పనులను:జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ శుక్రవారం పరిశీలించారు. అధిక వర్షాలతో ముంపుకు గురైన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిఆర్ కాలనీలో పర్యటించి ప్రజల సాధారణ జీవనానికి ఇబ్బంది కలుగకుండా చేపట్టిన విద్యుత్, డ్రైనేజ్, త్రాగునీరు సరఫరా, రహదారుల పునరుద్ధరణ తదితర పనులను వేగవంతం చెయ్యాలని సంభందిత అధికారులను ఆదేశించారు. కామారెడ్డి పట్టణ పరిధిలోని పెద్ద చెరువును సందర్శించి వాటర్ ఫిల్టర్ ను పరిశీలించి , కామారెడ్డి పట్టణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా శుద్ధి చేసిన త్రాగునీటిని నిరంతరాయంగా సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న కామారెడ్డి జిల్లా బిక్కనూరు మండలంలోని బిక్కనూర్ వాగుపై గల చెక్ డ్యాంను పరిశీలించి వెంటనే మారమ్మత్తు పనులు పూర్తి నీరు నిలువ ఉండేలా చూడాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. బిక్నూరు మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ లో ఏర్పాటు చేసిన వరద బాధితుల పునరావాస కేంద్రమును పరిశీలించి ప్రజలకు కల్పించిన సౌకర్యాలపై అరా తీసి పునరావాస కేంద్రాలలో ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని తెలిపారు. అధిక వర్షాలతో దెబ్బతిన్న కామారెడ్డి మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామం వద్ద కామారెడ్డి ఎల్లారెడ్డి రహదారిలో ఆర్ బి రోడ్డును క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రజా రవాణాకు ఇబ్బంది కలగకుండా వెంటనే రోడ్డు



పునరుద్ధరణ పనులను పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మూడు రోజుల నుండి నిరంతరాయంగా కురుస్తున్న వర్షాలతో ప్రజలను అప్రమత్తం చేసి ఎలాంటి సమస్య వచ్చిన ప్రజలకు ఇబ్బంది కలగకుండా సహాయక చర్యల కోసం జిల్లాలో నాలుగు ఎస్.డి.ఆర్.ఎఫ్ మరియు రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు . జిల్లా కేంద్రంలోని ముంపుకు గురైన జిఆర్ కాలనీలో ప్రజలతో పాటు జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేసిన పునరావాస కేంద్రాలలో అన్ని సౌకర్యాలు కల్పించి వేడి వేడి ఆహారాన్ని, శుద్ధమైన త్రాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు . భారీ వర్షాలు , వరదల వల్ల దెబ్బ తిన్న రహదారులు, విద్యుత్ సరఫరా యుద్ధ ప్రాతిపదికన పునరుద్ధరించబడుతున్నాయని తెలిపారు . ఇట్టి పునరుద్ధరణ పనులు పూర్తి చేయడానికి మరికొన్ని రోజులు సమయం పట్టవచ్చని అన్నారు . వర్షాలు పూర్తిగా తగ్గు ముఖం పట్టగానే , పంటల నష్టం వివరాలు , వరదలతో వాగులు , చెరువుల నీటి ప్రవాహంతో దెబ్బతిన్న వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి అంచనాలు రూపొందించాలని ఆయా శాఖల అధికారులను ,సిబ్బందిని ఆదేశించినట్లు తెలిపారు . జిల్లాలో అధిక వర్షాల వల్ల అపార నష్టం సంభవించిన ప్రాంతాలను క్షేత్ర స్థాయిలో పర్యటించిన , వరద నష్టం వివరాలతో కూడిన డాక్యుమెంటరీ రూపొందించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించినట్లు తెలిపారు . వరద బాధితులను అన్ని విధాల ఆదుకొనుటకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు . పునరుద్ధరణ పనులను కూడా వేగవంతం చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు .

## త్రాగు నీటి పైప్ లైన్ పనులు ప్రారంభించిన చర్ల వెంకట్ రాంరెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 30 (కల్వకుర్తి) తలకొండపల్లి మండలం లోని వెల్జల్ గ్రామంలో త్రాగు నీటి సమస్య తీవ్రంగా ఉంది అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి దృష్టికి తీసుకుపోవడం తో వెంటనే స్పందించి తన పైపు లైన్ కోసం 500000 మంజూరు చేయడంతో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాట్లాడుతూ మా యొక్క సమస్యను విని వెంబడి నిధులు మంజూరు చేసిన స్థానిక శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణరెడ్డి కి గ్రామ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్ మూర్తి , ఎం అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ అజీజ్ నాయకులు యూసఫ్, రాజు, అబ్బాస్ , చింతకాయల లక్ష్మణ్, నయ్యా%శీ%, పులిజాల విష్ణు, మిడత రమేష్, ఎరుకలి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు

## సుమదుర ఫౌండేషన్ ద్వారా పదవ తరగతి విద్యార్థులకు వంద శాతం ఉత్తీర్ణత




లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 30 (కల్వకుర్తి) కల్వకుర్తి మండలంలోని మార్చాల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో నేడు వందేమాతర ఫౌండేషన్, మరియు సుమధుర ఫౌండేషన్, సంయుక్తంగా పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి 100% ఫలితాల సాధనే లక్ష్యంగా ఈ సంవత్సరం కష్టపడి బాగా చదవాలని విద్యార్థులకు సూచించారు. అలాగే సుమధుర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు మదన్ మోహన్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు పెన్నులను కానుకగా అందించారు. మరియు ఈ సంవత్సరం 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల కోసం ఉదయం సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి వారాంతపు పరీక్షలను పెట్టి విద్యార్థుల ప్రతిభకు పదును పెట్టేందుకు సెప్టెంబర్ ఫస్ట్ నుండి ప్రత్యేకంగా వాలంటర్ ను పెట్టి తరగతులు నిర్వహిస్తామని నూరు శాతం ఫలితాలే మా లక్ష్యం అని పౌండేషన్ మేనేజర్ శ్రీ శశాంక్ ఈ సందర్భంగా తెలియజేశారు... ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్ వెంకటరమణ మాట్లాడుతూ కష్టపడి చదివితే చేయూతనిచ్చే దాతలు చాలామంది ఉన్నారని, ఈ అవకాశాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకున్నప్పుడే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత నరసింహ గోపాల్ నారాయణ గౌడ్ పాండు మన్సూర్ ప్రభావతి మహేష్ ప్రసన్న రాజశ్రీ పాల్గొన్నారు.

## నియోజక వర్గంలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్త

నిర్మాణంలో ఉన్న తుల్జా భవానీ ఆలయానికి 100000 రూపాయలు చెక్కు అందజేత

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 30 (కల్వకుర్తి) కడ్తాల్ మండలం కానుగు బావి తండాలో పర్యటనలో బాగంగా నిర్మాణంలో ఉన్న తుల్జా భవాని దేవాలయాన్ని సందర్శించిన టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కానుగుబావి తండా తుల్జా భవానీ మాత దేవాలయ అభివృద్ధికి తండా ప్రజల కోరిక మేరకు ఇచ్చిన హామీ మేరకు తన వంతు సహకారంగా. ఆలయ మొదటి దశ నిర్మాణానికి లక్ష 1,00,000 రూపాయలు విరాళం అందజేయడం జరిగిందని,అలాగే ఆలయ చివరి దశ నిర్మాణంలో బాగంగా ఆలయ పెయింటింగ్ పనులను పూర్తి చేసి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని తెలియజేశారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ తుల్జా భవానీ మాత ఆలయాభివృద్ధికి అడిగిన వెంటనే లక్ష రూపాయల విరాళం అందజేశారని, మళ్ళీ దేవాలయానికి ఎంతో ఖర్చుతో కూడుకున్న మొత్తం పెయింటింగ్ పనుల పూర్తి చేయుటకు హామీ ఇచ్చారని ఈ సందర్భంగా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తు, వారు తన ప్రయాణంలో గొప్ప స్థానాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బీక్య నాయక్, ఉప సర్పంచ్ పాండు నాయక్, ఆలయ కమిటీ సభ్యులు బీచ్య నాయక్,నరేష్,రాజు శ్రీను,రతన్,శివ,మహేష్,ప్రవీణ్,రాంచందర్, సేవ్యా, శంకర్,యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు రాజేష్, తాలూకా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ బాబా,మండల అధ్యక్షులు బోసు రవి,పట్టణ అధ్యక్షులు కిరణ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## తుల్జా భవాని దేవాలయ అభివృద్ధికి 2,00,000 లక్షల రూపాయలు విరాళం

ఆలయ నిర్వాహకులకు చెక్కు అందజేసిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



లోకల్ గైడ్ న్యూస్ ఆగస్టు 30 (కల్వకుర్తి)ఆమనగల్ మండలం రాంనుంతల గ్రామ పంచాయతీ,చిన్న తండాలో పర్యటించిన. ఐక్యతఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి నిర్మాణంలో ఉన్న తుల్జా భవానీ మాత దేవాలయాన్ని సందర్శించిన అనంతరం. గ్రామస్తుల కోరిక మేరకు ఆలయ అభివృద్ది తన వంతు సహకారంలో బాగంగా2,00,000 రెండు లక్షలు ల విరాళం గా ప్రకటించి, మొదటగా 60,000 అరవై వేలు చెక్ ను గ్రామస్తుల సమక్షంలో ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. దేవాలయాల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, దేవాలయాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబాలని, వాటిని సంరక్షించుకోవడం మన బాధ్యత అని తెలియజేయడం జరిగింది. గ్రామస్తులు,ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ. తమ దేవాలయానికి చెప్పిన హామీకంటే కూడా పెద్ద ఎత్తున సహాయం చేస్తున్నందుకు, టీధన్య వాదాలు తెలుపుతూ, వారు అమ్మవారి ఆశీస్సులతో గొప్ప శిఖరాలను చేరుకోవాలని కోరుతూ, ఎల్లప్పుడూ వారికి రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సరిత పంతు నాయక్,మాజీ సర్పంచ్ రచ్చ శ్రీరాములు, జింత నాయక్, పీక్ల నాయక్, పరమేష్, బన్సిలాల్, శాంతి లాల్,నర్రా యాదయ్య, భాస్కర్ లతో పాటు ఐక్యత పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు టీజేఎంయూ జిల్లా కమిటీ సమావేశం ఏర్పాటు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టీజేఎంయూ కమిటీ సభ్యులకు ఏ సమస్య వచ్చినా నేను అండగా ఉంటామూడు జిల్లాల ఇంచార్జ్ ప్రవీణ్ సామల



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం : లోకల్ గైడ్ : టీజేఎంయూ రాష్ట్ర అధ్యక్షులు ఐ ప్రభాకర్ ఆదేశాల మేరకు శుక్రవారం కొత్తగూడెం టౌన్ లో ఉన్న బీ సీ భవన్ లో జిల్లా సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ చల్లగుండ్ల సతీష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మళ్ళీ జిల్లా సమావేశం వరకు జిల్లా అధ్యక్షులుగా కురిమెల్ల శంకర్ కొనసాగిస్తున్నట్లు నిర్ణయించారు. అనంతరం కమిటీ సభ్యులు టీజేఎంయూ యూనియన్ పలు సమస్యలపై మాట్లాడారు. ఈ సందర్భంగా 3 జిల్లాలు (కొత్తగూడెం, ములుగు, హనుమకొండ) ఇంచార్జ్ సామల ప్రవీణ్ మాట్లాడుతూ ఇప్పుడు జరుగుతున్న జర్నలిస్ట్ లపై దాడుల గురించి, పలు సమస్యలపై ఏ విధంగా సమన్మయంగా మెలగాలో, వార్త లు ఏవిధంగా రాయాలో కమిటీ సభ్యులకు వివరించారు. 24 గంటల్లో ఎటువంటి సమస్యలు మన యూనియన్ సభ్యులకు వస్తే అందుబాటులో ఉన్న మన కమిటీ సభ్యులకు తెలపాలని, ఎవరూ స్పందించకపోతే వెంటనే జిల్లా గా ఉన్న సామల ప్రవీణ్ కి (9533111279) ఫోన్ చేస్తే 24/7 అందబాటులో ఉంటానని హామి ఇచ్చారు. అనంతరం జిల్లా కమిటీ భాద్యతలు చేపట్టిన కురిమెల్ల శంకర్ మాట్లాడుతూ గతంలో నాతో పనిచేసిన జిల్లా కమిటీ సభ్యులు సహకారం అందించకపోవడం వలన యూనియన్ భాలోపేతం చేయడంలో కొంత నిర్లక్ష్యం వహించిన మాట వాస్తవమేనని ఇప్పుడు పూర్తిగా కమిటీ మార్చడం జరుగుతుంది కొత్త కమిటీతో నా శక్తి వంచన లేకుండా పనిచేసి యూనియన్ ని భాలోపేతం చేస్తానని తెలిపారు. అనంతరం జిల్లా కమిటీ, మండల కమిటీ, సభ్యులు అందరూ వారి అభిప్రాయాలు పంచుకున్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతీఒక్కరూ యూనియన్ భాలోపేతం చేయడం కోసం కృషి చేస్తామని తెలిపారు.

# నానో యూరియా వినియోగంతో అధిక దిగుబడి
## వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



వికారాబాద్ జిల్లా, లోకల్ గైడ్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రకటనలో తెలిపారు. నానో యూరియాను నేరుగా మొక్కలు, ఆకులపై పిచికారి చేయవచ్చు అనే విషయాన్ని రైతులకు తెలియజేస్తూ వారిని ప్రోత్సహించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఇప్పటికీ జిల్లాలో నానో యూరియా జిల్లాలో 5431 అందుబాటులో లీటర్లు అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. ఎకరాకు అర లీటర్ (లీటర్ నీటికి నాలుగు మిల్లీలీటర్ల నానో యూరియా) చొప్పున మిశ్రమం చేసి పంటల్లో పిచికారి చేయాలని కలెక్టర్ తెలిపారు. నానో యూరియాను ఉపయోగించడం ద్వారా రైతులు సాంప్రదాయ యూరియా ఏరువులపై ఆధారపడటాన్ని తగ్గించవచ్చని ఆయన ఈ సందర్భంగా చెప్పారు. నానో యూరియా మొక్కలకు నత్రజని పోషకాలను నేరుగా అందిస్తుందని, ఆరోగ్యకరమైన పెరుగుదల, అభివృద్ధిని ప్రోత్సహిస్తుందని ఇది అధిక పంట దిగుబడికి దారితీస్తుందని ఆయన అన్నారు. నానో యూరియాలోని నానో- పరిమాణ కణాలు మొక్కలు పోషకాలను సమర్థవంతంగా గ్రహించేలా చేస్తాయని అలాగే వ్యర్థాలను తగ్గిస్తూ ప్రయోజనాలు పెంచుతాయని ఆయన తెలిపారు. నానో యూరియా వల్ల విలువైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహిస్తుందని అదేవిధంగా పర్యావరణ కాలుష్యాన్ని తగ్గిస్తుందని కలెక్టర్ తెలిపారు. గుళికల ఎరువులు వినియోగాన్ని తగ్గించడం ద్వారా రైతులకు ఖర్చు కూడా ఆదా అవుతుందని ఆయన అన్నారు. నానో యూరియా అనేది మొక్కలకు నత్రజని పోషకాలు అందించే ద్రవ పదార్థ ఎరువులని, ఇది ఇండియన్ అగ్రికల్చరల్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ అభివృద్ధి చేసిన విప్లవాత్మక ఉత్పత్తి అని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

# జర్నలిస్టులు సమాజహితం కోసం పనిచేయాలి.
## సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాస్, బోరెడ్డి అయోధ్యరెడ్డి.



హనుమకొండ జిల్లా ప్రతినిధి(లోకల్ గైడ్):జర్నలిస్టులుగా సమాజహితం కోసం పనిచేయాలని రాష్ట్ర సమాచార కమిషనర్లు పీవీ శ్రీనివాస్, బోరెడ్డి అయోధ్యరెడ్డిలు అన్నారు. అధికారిక పర్యటన నిమిత్తం వరంగల్ కు విచ్చేసిన పీవీ శ్రీనివాస్, బోరెడ్డి అయోధ్యరెడ్డిలను గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆత్మీయ సన్మానం జరిగింది. క్లబ్ కు వచ్చిన సీనియర్ జర్నలిస్టులైన సమాచార కమీషనర్లు క్లబ్ సభ్యులతో ముచ్చటించారు. కార్యక్రమంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, గొకారపు శ్యాం, యంసాని శ్రీనివాస్, పొడిచెట్టి విష్ణువర్ధన్, ఎండీ నయీంపాషా, బలవారి విజయ్ రాజ్, యూనియన్ల నేతలు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, వల్లాల వెంకటరమణ, గడ్డం కేశవమూర్తి, పెండెం వేణుమాధవ్, ఎం అరుణ్, బూరం ప్రశాంత్, నల్లాల బుచ్చిరెడ్డి, విద్యాసాగర్, రమేష్ వర్మ, తో పాటు పలువురు సీనియర్ జర్నలిస్టులు హాజరయ్యారు

# పురపాలక సంఘ కార్యాలయంలో సమయపాలన పాటించని అధికారులు



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, హుస్నాబాద్ ,(లోకల్ గైడ్) : హుస్నాబాద్ పురపాలక సంఘ కార్యాలయంలో అధికారులుసమయపాలన పాటించడం లేదని విమర్శలు వినవస్తున్నాయి. ఏ అధికారి ఎప్పుడొస్తాడో..? ఎప్పుడు




పోతాడో... ? ఎవరికి అర్థం కావడం లేదు. పనిమీద వొచ్చే వారికి, ఉదయం 10 గంటలకు వచ్చే అధికారులు 12 కావస్తున్న విధులకురాకపోవడంతో ఖాళీ కుర్చీలు కనిపిస్తున్నాయి. వివిధ పనులు మీద కార్యాలయానికి వచ్చే ప్రజలు అటెండర్ ను అడగగా, అధికారులు పని మీద బయటకు వెళ్లారని సమాధానం చెప్పడంతో వారు ఖంగుతిన్నారు.. నెల నెల జీతం తీసుకునే టైం లో మాత్రం అధికారులు టంచన్ గా తమ సీట్లలో కనిపిస్తారు గాని తర్వాత ఎందుకు కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నించారు. సంబంధించిన టౌన్ ప్లానింగ్ అధికారులకు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. మన జీతం మనకు వస్తుంది అని అధికారుల నిర్లక్ష్యంగా ఉంటున్నారని, ఇకనైనా కమిషనర్ , జిల్లా కలెక్టర్ అధికారుల పని తీరుపై ఓ కన్ను వేసి ఆకస్మిక తనిఖీ చేసి విధులకు రాని అధికారులపై చర్యలు తీసుకోవాలని హుస్నాబాద్ ప్రజలు కోరుతున్నారు.

# బాధితుడు,వార్త రిపోర్టర్ శరత్ ను పరామర్శించిన హుస్నాబాద్ జర్నలిస్టులు



హుస్నాబాద్, ఆగస్ట్ 29, (లోకల్ గైడ్): హుస్నాబాద్ వార్త దినపత్రిక రిపోర్టర్ శరత్ ప్రమాదవశాత్తు ఇంటి వద్ద కాలు జారి పడ్డారు. గాయమై చికిత్స పొంది కోహెడ మండలం సముద్రాల గ్రామంలో వారి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను తోటి జర్నలిస్టులు, సదా నంద్, మహమ్మద్ ఖుజరాత్ హోలి, శ్రీకాంత్, శంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని, ఈ ప్రమాదం ఎలా జరిగిందని వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుడుగాయాల బారి నుండి త్వరగా కోలుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి తన విధులు నిర్వహించాలని వారు ఆకాంక్షించారు.

# యువకుల క్రీడా స్ఫూర్తితో దేశం ముందడుగు వేస్తుంది
## -ఎన్సిసి చీఫ్ ఆఫీసర్ గీతా జోసఫ్




శేరిలింగంపల్లి, (లోకల్ గైడ్ ప్రతినిధి): మదీనాగూడ జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా ఎన్సిసి క్యాడేట్స్ 7టి బాలికల శాఖ ఆధ్వర్యంలో జెనెసిస్ ఇంటర్నేషనల్ స్కూల్ మదీనాగూడలో కోకో, వాలీబాల్, బాస్కెట్‌బాల్, త్రోబాల్ వంటి ఆటల పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ ఆఫీసర్ గీతా జోసఫ్ మాట్లాడుతూ.. యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడా స్ఫూర్తితో శారీరక దారుఢ్యానికి శ్రమించాలి. నిరంతర క్రీడా ప్రతిభతో భారత జాతీయ పతాక కీర్తిని ప్రపంచానికి చాటాలి అని తెలిపారు.

# గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా.

- పోలింగ్ స్టేషన్ల ప్రచురణపై రాజకీయ పార్టీల సమావేశం.
- సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయండి.
- మండల ఇన్చార్జి ఎంపీడీవో రతన్ సింగ్ వెల్లడి.




లోకల్ గైడ్/ తాండూర్: తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలమేరకు,మండల పరిషత్ కార్యాలయంలో, గ్రామ పంచాయతీ వారీగా, డ్రాఫ్ట్ ఓటరు లిస్ట్ జాబితాకు సంబంధించి సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు ఇన్చార్జి ఎంపీడీవో రతన్ సింగ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పెద్దేముల్ మండల రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు హాజరు కావాలని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో గ్రామపంచాయతీ ఓటర్ల జాబితా వార్డు వారీగా ప్రచురణతో పాటు పోలింగ్ స్టేషన్ల పబ్లికేషన్‌పై చర్చించనున్నట్లు స్పష్టం చేశారు.కావునరాజకీయ పార్టీ ప్రతినిధులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో రతన్ పిలుపునిచ్చారు. తెలిపారు.

# బాధితుల న్యాయ సేవాధికార సంస్థ సహాయం




కామారెడ్డి ,లోకల్ గైడ్ :గౌరవ ప్రధాన జిల్లా న్యాయమూర్తి మరియు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ, కామారెడ్డి చైర్మన్ గారి ఆదేశాల ప్రకారం కామారెడ్డి జిల్లాలో కురిసిన అకాల వర్షాలు, వరదల కారణంగా అనేక గ్రామాలు నీట మునిగిన విషయం విదితమే . ఈ నేపథ్యంలో బాధితులకు తక్షణ సహాయం అందించేందుకు ముందుకు రావాలని జిల్లా న్యాయమూర్తి ,లీగల్ సెల్ అథారిటీ చైర్మన్ ఆదేశించారు . ఈ మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ముందుకు వచ్చింది. సీనియర్ సివిల్ జడ్జి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి డాక్టర్ సూర సుమలత మాట్లాడుతూ "ముంపు ప్రభావిత ప్రాంతాల్లో పారా లీగల్ వాలంటీర్ల సహకారంతో తాత్కాలిక భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు . బాధిత కుటుంబాలకు అవసరమైన అన్ని విధాల సహాయం అందించేందుకు మా అథారిటీ కృషి చేస్తోంది," అని పేర్కొన్నారు. అత్యవసర అవసరాలను తీర్చేందుకు ప్రాధాన్యత ఇచ్చి సంబంధిత అధికారులతో మాట్లాడినట్లు తెలిపారు. "సమయానికి సహాయం అందితే బాధితులకు కొంత ఊరట కలుగుతుందని అన్నారు . ప్రభుత్వం మరియు సంబంధిత శాఖల సహకారంతో మరిన్ని సేవలు అందించేందుకు మేము సిద్ధంగా ఉన్నాము," అని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ మాయ సురేష్ గారు, డిఎల్ఎస్ఏ సూపరింటెండెంట్ చంద్రసేన్ రెడ్డి, పారా లీగల్ వాలంటీర్స్ ఎర్రోళ్ల నరేష్, బెండగారి విజయ్, కమ్యూనిటీ మీడియేషన్ వాలంటీర్స్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ క్రీడాకారిణి అవార్డు గ్రహీత గద్దల సిరి



ఖమ్మం : లోకల్ గైడ్ :జాతీయ క్రీడ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్రీడా సంబరాల్లో భాగంగా సర్దార్ పటేల్ స్టేడియంనందు జరిగిన ధ్యాన్ చంద్ స్మారక పూర్వకంగా నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో టేబుల్ టెన్నిస్ క్రీడల నందు రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నమెంట్ లలో పాల్గొంటూ, అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ ఉన్నత స్థితి కి చేరిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి గద్దల సిరి కి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉత్తమ క్రీడాకారిణి అవార్డు అందజేశారు. ఖమ్మం సాహితీ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యనభిసిస్తూ క్రీడలలో రాణిస్తున్న సిరి నీ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా క్రీడల అధికారి సునీల్ కుమార్ రెడ్డి,జిల్లా విద్యాశాఖాధికారి రవిబాబు సిరికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ ముందు ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు. ఒలంపిక్ అసోసియేషన్ సెక్రెటరీ కటికల క్రిస్టోఫర్ బాబు, జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు బాలసాని విజయ్, జిల్లా సెక్రెటరీ మరియు కోచ్ సాంబమూర్తి, యస్ బి ఐ రీజనల్ మేనేజర్ రాజశేఖర్,యస్ బి ఐ మేనేజర్ ఇబ్రాహీం క్రీడాకారిణి సిరిని అభినందించారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



లోకల్ గైడ్:లక్సట్టిపేట్లక్షెట్టిపేట, ఆగష్టు 29 :పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ అశ్విని మాట్లాడుతూ.. మన దేశంలో ప్రతి సంవత్సరం ఆగష్టు 29న ప్రముఖ హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ క్రీడా దినోత్సవాన్ని జరుపుకుంటారన్నారు. ధ్యాన్ చంద్ కి హాకీ మాంత్రికుడు, దిగ్గజ ఆటగాడు అనే పేర్లున్నాయని గుర్తు చేశారు. ఆయన సాధించిన అద్భుత విజయాలు దేశవ్యాప్తంగా ఉన్న అథ్లెటిక్స్, క్రీడా ప్రోత్సహితులకు స్ఫూర్తినిస్తాయని కొనియాడారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతో పాటు క్రీడా రంగంలో కూడా ఉత్సాహంగా పాల్గొనాలని, ఒక ధ్యాన్ చంద్ లా ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. క్రీడలు శరీర దృఢత్వాన్ని, మనోధైర్యాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమం లో మంచిర్యాల



జోనల్ ఎ జి ఎం అరవింద రెడ్డి, కోఆర్డినేటర్ నాగరాజు, అకాడమిక్ డీన్ సుధీర్, ప్రైమరీ ఇంచార్జి శైలజ, పి పి టి ఇంచార్జి అశ్విని, పి ఈ టి రమేష్, ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమకేసులు కాదు అభివృద్ధిపై దృష్టి పెట్టండి
## బీఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు




ఖమ్మం, లోకల్ గైడ్ ఆగస్టు 29 : బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమకేసులు పెట్టడం కాదు అభివృద్ధికి ఆమడ దూరంలోకి పడిపోయి నగర ప్రజలు అవస్థలు పడుతున్నారని ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా నాయకులు ఆర్జెసి కృష్ణ, మక్బూల్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవనంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో 48 వ డివిజన్ లోకి నీళ్ళు వస్తె జేసీబీ లతో కార్పొరేటర్ పనులు చేపిస్తే కాంగ్రెస్ నాయకులు వాళ్ళు చేసినట్లు ఫోటోలు దిగుతున్నారని విమర్శించారు. అంతేకాకుండా మేయర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సమావేశం ఏర్పాటుచేసి మా కార్పొరేటర్ మీద అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి సహాయ సహకారాలు అందించారని గుర్తుచేశారు. అభివృద్ధికి ఒకటి కాదు 10 జేసీబీ లు పంపించి పని చేయండన్నారు. మీరు భయపడితే భయపడటానికి మేము మామూలు కార్యకర్తలం కాదు బీఆర్ఎస్ కార్యకర్తలం నిత్యం పోరాటాలు చేసే పార్టీ కార్యకర్తలం అన్నారు. నగర జనాభా డెంగ్యూతో ఆసుపత్రి పాలు అవుతుంటే అర్థమవుతుంది కాంగ్రెస్ చేసే అభివృద్ధి ఎలా ఉందో అని ఎద్దేవ చేశారు. బీఆర్ఎస్ పార్టీ సమయంలో ప్రథమ స్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్ ను 64 వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. మాజీ మంత్రి హరీష్ రావు కాలుపైన దాడి జరిగితే ఇంతవరకు కేసు నమోదు చేయలేని స్థితిలో పోలీసు వ్యవస్థ ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్లు 50 వేలు, లక్షకు అమ్ముకుంటున్నారని, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దొంగ పట్టాలు తయారు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా తోట రామారావు మాట్లాడుతూ... అభివృద్ధి చేస్తుంటే అక్రమ కేసులు పెట్టడం సరికాదు. బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. వర్షపు నీళ్లతో మహిళలు ఇబ్బంది పడుతున్నారని జేసీబీతో పని చేపిస్తుంటే కొంతమంది, వాళ్ళెవరో కూడా నాకు తెలియదు అల్లే సాయికిరణ్ అనే వ్యక్తి వచ్చి మాతో వాగ్వాదానికి దిగారన్నారు. వారిద్దరిని ఆపేందుకు నేను వెళ్తే నన్ను పట్టుకొని తోట రామారావు ఖబడ్దార్ అని, అదేవిదంగా నన్ను రౌడీ షీటర్ అంటున్నారు, దానికి ముందున్న గతం గురించి తెలుసుకోండన్నారు. భగత్ సింగ్ వారసులు అంటున్నారు, మీరు కాదయ్య మేము, మా కుటుంబం భగత్ సింగ్ వారసులం అని అన్నారు. మీరు మమ్మల్ని ఏదైనా చేస్తా అంటే ఆ లోపే పని ముగిస్తాం అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే సమయంలో, ముగ్గు పోసే సమయంలో కానీ స్థానిక కార్పొరేటర్ గా ప్రోటోకాల్ ప్రకారం ఎందుకు పిలవలేదని నిలదీశారు. అభివృద్ధి చేస్తున్న మా పైన అక్రమ కేసులు పెట్టడం కాదు, మమ్మల్ని ఇబ్బంది కి గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు పసుమర్తి రామ్మోహన్, మాటేటి నాగేశ్వరరావు, తోట వీరభద్రం, రుద్రగాని ఉపేందర్, పొన్నం వెంకటేశ్వర్లు, ఎర్ర అప్పారావు, పాలడుగు పాపారావు, వంగల వెంకట్, చేతి కృష్ణ, మాటేటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ నిర్వాసితుల హక్కుల కోసం ఎప్పటికీ పోరాటం చేస్తాను

**ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు విజయవంతం కావడానికి మీరు చేసిన త్యాగమే ప్రధాన కారణం రిజర్వాయర్ పూర్తయితే 8 లక్షల ఎకరాల పంటలకు నీరందుతుంది**

**ఎమ్మెల్యే భూమి విలువను డబ్బుతో కొలవలేం భరోసా ఇచ్చిన ఎమ్మెల్యే**

**భూ నిర్వాసితుల త్యాగానికి సరైన గౌరవం కల్పిస్తాం ఎమ్మెల్యే**

**4 తండాలలోని 237 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ**

ఉదండాపూర్ వల్లూరు పరిధి తండాలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి




జడ్చర్ల/మిడ్జిల్ ఆగస్ట్ 29(లోకల్ గైడ్):జడ్చర్ల నియోజకవర్గంలోని ఉదండాపూర్ %-% వల్లూరు గ్రామాల పరిధిలోని పలు తండాలకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమం నేడు ఘనంగా జరిగింది. వల్లూరు గ్రామ పరిధిలోని తుమ్మలకుంట తండా, రేగడి పెట్టి తండా,



చిన్నగుట్ట తాండా మరియు ఊదండపూర్ పరిధిలోని ఒంటి గుడిసె తండాలకు సంబంధించిన ఇళ్ల స్థలాల పట్టాలను జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి గారు మరియు జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి గారు భూ నిర్వాసితులకు అందజేశారు.ఉదండాపూర్ రిజర్వాయర్ భూ నిర్వాసితుల హక్కుల కోసం నేను ఎప్పటికీ పోరాటం చేస్తూనే ఉంటానని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి అనిరుధ్ రెడ్డి గారు స్పష్టం చేశారు. శుక్రవారం జడ్చర్ల మండలంలోని చిన్నగుట్ట తాండ నిర్వహించిన ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు.ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి గారు మాట్లాడుతూ...ఈరోజు ఉదండాపూర్ వల్లూరు పరిధిలోని పలు తండాల వారికి ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేయడం నాకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు. మన సొంత ఊరు, మన పుట్టినిల్లు, మన మట్టిని వదిలి వెళ్లడం ఎంత బాధగా ఉంటుందో నేను బాగా అర్థం చేసుకోగలని ఆవేదన వ్యక్తం చేశారు.కానీ, మీరు చూపిన పెద్ద మనసు, చేసిన త్యాగం వల్లే ఈరోజు ఉదండాపూర్ రిజర్వాయర్ పనులు విజయవంతంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈరోజు ఉదండాపూర్- వల్లూరు గ్రామాల పరిధిలోని 4 తండాలలోని 237 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ రిజర్వాయర్ పూర్తయి నీళ్లు వదులుతే 8 లక్షల ఎకరాల రైతులకు పంటలలో బంగారు విత్తనాలు నాటే అవకాశం కలుగుతుందని,ఆ మహత్తర క్షణానికి నిజమైన మూలం మీరు చేసిన త్యాగమేనని,అందుకే మీ అందరిని నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని ఎమ్మెల్యే చెప్పారు.మీరు ఇచ్చిన భూముల విలువను డబ్బుతో కొలవలేము, కానీ ఆ త్యాగానికి సరైన గౌరవం లభించేలా నేను నిరంతరం కృషి చేస్తాననీ వ్యాఖ్యానించారు. ఈ రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన ఒక్కరికి కూడా అన్యాయం జరగనీయను, చివరి వరకు మీతో నిలబడి, మీ హక్కులు, మీ న్యాయం సాధించే వరకు పోరాడుతానని భరోసా కల్పించారు.ఇప్పటికే ఉదండాపూర్‌కు సంబంధించిన అవార్డును త్వరగా పాస్ చేయాలని ఆర్డీవో గారికి నేను సూచించానని,మీ అందరికీ ఆర్థిక భరోసా కలగాలనే దిశగా త్వరితగతిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వివరించారు.ఇందులో ఎవరైనా ఈ పార్టీ, ఆ పార్టీ అని తేడా లేదనీ,మీరు చూపిన త్యాగం మన సమాజానికే గౌరవం తెచ్చే విషయమని,అందుకే ప్రతీ ఒక్కరికి న్యాయం జరిగేలా ప్రభుత్వం కట్టుబడి ఉందని గుర్తు చేశారు.ఈ ప్రాజెక్టు పూర్తయి రైతుల పొలాలు పచ్చదనంతో కళకళలాడినప్పుడు, మీ త్యాగం ఫలితాన్ని ప్రతి ఒక్కరూ గుర్తిస్తారనీ,మీరు చేసిన త్యాగాన్ని చరిత్ర స్మరించుకుంటుందని ఎమ్మెల్యే వెల్లడించారు.మీ అందరి మద్దతు, ఆశీస్సులు నాకు ఎల్లప్పుడూ తోడుగా ఉండాలని,మీ కోసం, మీ హక్కుల కోసం నేను ఎప్పటికీ పోరాటం చేస్తూనే ఉంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ గారు, మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత గారు, చైర్ పర్సన్ తంగేళ్ల జ్యోతి అల్వాల్ రెడ్డి గారు, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీవోగా బాధ్యతలు చేపట్టిన మొహమ్మద్ నసిర్ అహ్మద్



మిడ్జిల్ ఆగస్టు 29(లోకల్ గైడ్): మిడ్జిల్ మండల కేంద్రం లో ని మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల పంచాయతీ అధికారిగా మొహమ్మద్ నసీర్ అహ్మద్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మహబూబ్నగర్ జిల్లా కోయిలకొండ మండలం లో మండల పంచాయతీ అధికారిగా పని చేసినట్లు ఆయన తెలిపారు. డిప్యూటేషన్ పై మిడ్జిల్ మండలానికి రావడం జరిగిందని ఎంపీ ఓ మహమ్మద్ నసిర్ అహ్మద్ తెలిపారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDY Published from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed at Gayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDY EMAIL: Localguide9999@gmail.com web:www.localguidenews.com,contact:8977761499